ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

23-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 111 పేజీలు: 16 వెల: 6.50


ఇడి అన్ని హద్దులు దాటేసింది: 'సుప్రీం'

కేరళలో మళ్లీ విజృంభిస్తున్న కరోనా

5లో



గురువారం విజయవాడలో జీవ వైవిధ్యంపై ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డి.సిఎం పవన్

## ప్రతి జిల్లాలో బయో డైవర్సిటీ పార్కు

### ప్రతి గ్రామంలో పల్లెవనం

### సనాతన ధర్మం మతోన్మాదం కాదు: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతిని పరిరక్షించుకుంటేనే మనం ఉంటాం. చెట్లు తొలగించడం కాదు. ప్రతిఒక్కరు మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణశాఖ మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రకృతి నుంచి తీసుకోవడం కాదు. ఇవ్వడానికి అలవాటు పడాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో ప్రకృతి నుంచి తీసుకోవడమే కానీ ఇవ్వడం >>2

# పంటలవారీగా సాగు ప్రణాళిక

### ● డిమాండ్ ఉన్న పంటలనే రైతులు వేయాలి ● హెచ్డీ బర్లే పొగాకుకు ఈ యేడాది క్రాప్ హాలిడే ● ఫ్యూర్ జ్యూస్‌లపై జిఎస్టీ తగ్గింపునకు కృషి: సిఎం చంద్రబాబు



**విజయవాడ, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పంటల సాగు అనేది జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ల డిమాండ్‌కు అనుగుణంగా జరగాలని, ఇందుకు సంబంధించి పంటల వారీ సాగు ప్రణాళికపై వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఏ పంటలు ఎంతమేర విస్తీర్ణంలో సాగు చేయాలో రైతులకు ముందే చెప్పడం వల్ల డిమాండ్‌సప్లయ్ మధ్య సమతూకం ఉంటుందన్నారు. అలాగే కేవలం డిమాండ్ ఉన్న పంటల్ని మాత్రమే సాగు చేస్తే రైతులు నష్టపోకుండా పోకుండా ఉంటారని అన్నారు. క్రాప్ ప్లానింగ్ అనేది చాలా శాస్త్రీయంగా జరగాలని, జాతీయ అంతర్జాతీయ పరిణామాలు, మార్కెట్లు, దిగుబడులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆర్టీజీఎస్, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం క్యాబినెట్ సబ్ కమిటీ దృష్టిపెట్టాలన్నారు. కమిటీలోకి కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, రామానాయుడును సభ్యులుగా తీసుకున్నారు. పొగాకు, కోకో, మామిడి, ధాన్యం రైతుల సమస్యలపై సిఎం క్యాంపు కార్యాలయంలో గురువారం అధికారులు, మంత్రులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు.

**అవసరాన్ని బట్టి ప్రభుత్వం ద్వారా కోకో కొనుగోళ్లు :** రైతుల దగ్గర ఉన్న కోకో పంట నిల్వలను కేజీ రూ. 500కు కంపెనీల ద్వారా కొనుగోళ్లు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.500 కన్నా తక్కువకు రైతులు పంట అమ్మాల్సిన అవసరం లేదని... అవసరమైతే ప్రభుత్వం ద్వారా నేరుగా కొనుగోళ్లు జరపాలని చెప్పారు. ప్రస్తుతం 1,200 మెట్రిక్ టన్నుల నుంచి 1500 మెట్రిక్ టన్నుల కోకో నిల్వలు ఉన్నాయని... వీటిలో 600 మెట్రిక్ టన్నులు మాత్రమే రైతుల దగ్గర ఉన్నాయని వాటిని మాత్రమే కొనుగోళ్లు చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**హెచ్డీ బర్లే పొగాకు నిల్వల వివరాల నమోదు :** సుమారు 20,000 మిలియన్ కేజీల మేర రాష్ట్రంలో రైతుల దగ్గరున్న హెచ్డీ బర్లే పొగాకు నిల్వలను కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. డిమాండ్ లేనందున రైతులు నష్టపోకుండా ఉండడానికి ఈ ఏడాది హెచ్డీ బర్లే పొగాకు రకానికి క్రాప్ హాలిడే ప్రకటిస్తున్నట్టు అధికారులు చెప్పారు. రైతుల దగ్గర హెచ్డీ బర్లే రకం పొగాకు నిల్వలు ఎంత ఉన్నాయనే దానిపై యాప్ ద్వారా కచ్చితమైన వివరాలు సేకరించాలని చెప్పారు. టొబాకో బోర్డులో ఇందుకు సంబంధించి సెల్ ఏర్పాటు చేసి రోజువారీ కొనుగోళ్ల వివరాలను నమోదు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు హెచ్డీ బర్లే, వైట్ బర్లే రకాలను టొబాకో బోర్డులో చేర్చాల్సిందిగా ముఖ్యమంత్రి ఇప్పటికే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రికి >>2

# రాష్ట్రంలో సంక్షేమం ఊసేలేదు..

### విజయసాయిరెడ్డి అమ్ముడుపోయారు: మాజీ సిఎం జగన్

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఖజానాను ప్రైవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టారని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరోపించారు. వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా అయన రాష్ట్రంలో జరుగుతున్న వివిధ అంశాల మీద ఆయన ఈ సమావేశం ఏర్పాటు చేసనట్లుతెలిపారు. ఆయనవివిధంశాలపై ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ,వాటికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటెషన్ చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక నాణేనికి రెండో వైపులా.. కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న సచివాలయం, అసెంబ్లీ భవనాలు సరిపడా ఉన్నప్పటికీ, 53 లక్షల చదరపు అడుగుల పైచిలుకు విస్తీర్ణంతో కొత్త నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఏముందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనవసరపు వ్యయంతో పాటు, కాంట్రాక్టులు కట్టబెట్టి ఆర్థిక ప్రయోజనాలు పొందడానికే ఈ భారీ నిర్మాణాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం తాత్కాలిక అసెంబ్లీ, సచివాలయం ఆరు బ్లాకుల్లో >>2



## 26కు 'సీమ'లోకి రుతు పవనాలు!

### భారీ వర్షసూచన

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు మే 23 లేదా 24 నాటికి కేరళలోకి ప్రవేశించడానికి అత్యంత అనుకూల పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. 26 నాటికి రాయలసీమ మీదుగా ఆంధ్రాలోకి ప్రవేశిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇకపోతే వచ్చే 2,3రోజుల్లో రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని తెలిసింది.తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా ఉత్తర కర్ణాటక-గోవా తీరాల నుండి కోస్తాంధ్రవరకు సముద్ర మట్టా >>2

# ఢిల్లీలో సిఎం చంద్రబాబు

### రెండు రోజులు పర్యటన, నేడు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు రెండ్రోజుల పర్యటన కోసం అమరావతి నుంచి ఢీల్లీకి గురువారం బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ఈ నెల 23వ తేదీన ఏడుగురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై మంత్రులతో చర్చించి సహకారం కోరనున్నారు. అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, ప్రహ్లాద్ జోషి, అశ్వినీ వైష్ణవ్, సిఆర్ పాటిల్, జితేంద్ర సింగ్‌లతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. ఢిఫెన్స్ పరిశ్రమలు, స్పేస్ మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ తయారీ పరిశ్రమలు, పోలవరం బనకచర్లకు కేంద్ర సాయం, ప్రతి ఇంటికీ తాగునీరు, రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు, తదితర అంశాలపై సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో ప్రధానంగా చర్చించనున్నారు. సిఎం ఢిలీ పర్యటన షెడ్యూల్ ఉదయం 10గంటలకు పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సిఎం భేటి కానున్నారు. ఉదయం 11 గంటలకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కానున్నారు.

మధ్యాహ్నం 12 గంటలకు జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో, మధ్యాహ్నం ఒంటిగంటకు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 3గంటలకు ఆర్థికశాఖ మంత్రి >>2




23-5pg2exHMNWJQE.qxd:23-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:40 AM Page 1





గురువారం రాజస్థాన్‌లోని బికనీర్‌లో కర్ణిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# పంటలవారీగా సాగు ప్రణాళిక

>> లేఖ రాశారు. అలాగే ఈ వారం తన ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో రైతాంగ సమస్యలపై చర్చిస్తానని సిఎం తెలిపారు.

**మ్యాంగో జ్యూస్ వినియోగం పెంచేలా చర్యలు**

మ్యాంగో పల్ప్‌కు సంబంధించి ఆర్డర్లు రాకపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందకుండా తక్షణమే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలు కొనుగోళ్లు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అయితే పాతనిల్వలు కంపెనీల దగ్గర మిగిలి పోవడంతో కొత్తగా కొనుగోళ్లు చేయడానికి ఆస్కారం లేకుండా పోయిందని అధికారులు వివరించారు. అలాగే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం కూడా ఇందుకు కారణమైందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇచ్చేలా అధికారులు చూడాలని సిఎం అన్నారు. ప్యూర్ జ్యూస్‌లపై సైతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం జీఎస్టీ విధించడంతో మామిడి కొనుగోళ్లు మందగించాయని... ప్యూర్ జ్యూసెస్‌కు జీఎస్టీ తగ్గించేలా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అలాగే మ్యాంగో పల్ప్ జ్యూస్ వినియోగం పెంచేందుకు మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందించడంతో పాటు... తిరుమలకు వచ్చే భక్తులకు టిటిడి మ్యాంగో జ్యూస్ అందించే అంశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**వరి, టొమాటా రైతుల సమస్యపైనా చర్చ**

టొమాటో పంట గురించి కూడా ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్రంలో టొమాటో ప్రాసెసింగ్ యూనిట్లు పెరిగేలా ప్రోత్సహించి... రైతులు ఆశించిన ధర వచ్చేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. మరోవైపు ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్య లేదని, ఏ ప్రాంతాల్లో అయితే తడిచిన ధాన్యం ఉందో వాటిని కూడా కొనుగోలు చేశామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, నాదండ్ల మనోహర్, గొట్టిపాటి రవి, రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఢిల్లీ బయలు దేరిన వెళ్ళిన సిఎం చంద్రబాబు**

గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో వివిధ సమీక్షలు,సమావేశాల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు సాయంత్రం ఢిల్లీ బయలు దేరి వెళ్లారు. ఢిల్లీలో ఆయనకు ఎపికి చెందిన కేంద్రమంత్రులు కూటమి ఎంపీలు ఘనస్వాగతం పలికారు.అక్కడ నుంచి ఆయన జనపథ్‌లోని తన నివాసగృహానికి చేరుకున్నారు.ఈ రాత్రి అక్కడే బస చేసారు.ఈ నెల 23న ఢిల్లీలో ఏడుగురు కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీకానున్నారు.,ఈ నెల 24న నీతి ఆయోగ్ పాలక మండలి భేటీకి హాజరవుతారు.తిరిగి 24న ఢిల్లీ నుంచి నేరుగా సీఎం కుప్పం వెళ్లనున్నారు.

# బయో డైవర్సిటీ పార్కు

>> అలవాటు లేకుండా పోయిందని అన్నారు. ప్రకృతిని రక్షించుకుంటే.. ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు. మన రాష్ట్రంలోనూ అటవీ భూములు ఆక్రమించుకునే వారు ఉన్నారు... కొత్తగా అడవులు సృష్టించాలన్న ఆలోచన ఉన్నవారు కరవయ్యారన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు మన ఇంటి నుంచే మొదటి అడుగు వేయాలని కోరారు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తరఫున ప్రతి జిల్లాలో ఒక బయో డైవర్సిటీ పార్కు, ప్రతి గ్రామంలో ఒక పల్లెవనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పర్యావరణం అంటే కేవలం మొక్కలకు సంబంధించిన విషయం కాదు. అది మన జీవన శైలి. ప్రకృతిని పరిరక్షించుకుంటేనే పర్యావరణ సమతౌల్యం సాధ్యపడుతుంది. ప్రకృతి పరిరక్షణకు మనం ఏమైనా చేయాలి అనుకుంటే ముందుగా ఉన్నదాన్ని చెడగొట్టకుండా ఉంటేచాలు. నా వరకూ నేను 8 ఎకరాల పొలంలో దున్నడం మానేసి అక్కడ సహజంగా మొక్కలు పెరిగే ఏర్పాటు చేశాను.మన సంస్కృతి చెప్పే వసుధైక కుటుంబం ప్రతి జీవికి బతికే హక్కు కల్పిస్తుంది. జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకోవడానికి మన వంతు మనం చిన్న చిన్న పనులు చేస్తే చాలు. ప్రకృతి విధ్వంసం ప్రమాదకరం. దాన్ని సరిదిద్దుకోకపోతే సమస్త మానవ జాతి నష్టపోతుంది. మొక్కలు నాటితే దాన్ని ఆధారంగా చేసుకుని ఎన్నో జీవులు వస్తాయి. మనతో పాటు సమస్త జీవరాశులు బతకాలన్నదే జీవ వైవిధ్యం తాలూకు సారాంశం. జీవ వైవిధ్యాన్ని పెంచడం మనందరం బాధ్యతగా స్వీకరించాలి.మన పూర్వీకులు చెట్లను పూజించే వారు. నదులను దేవతలుగా భావించేవారు. సనాతనధర్మం అంటే మతోన్మాదం కాదు.. ప్రకృతిలో మమేకమయ్యే జీవన విధానం. ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత. మనిషి చేసే విధ్వంసం ఊహించని స్థాయిలో ఉంది. తూర్పు కనుమలలో మనకున్న శేషాచలం, నల్లమల, పాపికొండలు జీవ వైవిధ్యానికి నిలయాలు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో ఒక బయో డైవర్సిటీ పార్కు, ప్రతి గ్రామంలో ఒక పల్లెవనం ఏర్పాటు చేస్తాం. ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయకుమార్, ఏపీటీఎస్ ఛైర్మన్ మోహన్ కృష్ణ, బోర్డు మెంబర్ సెక్రెటరీ రామకృష్ణ, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంతరాము, ఏపీ ఎఫ్.డి.సి. ఎండీ ఆర్.పి. ఖజురియా తదితరులు పాల్గొన్నారు.

# స్లీపర్ సెల్స్‌పై విచారణ చేయండి

## డిజిపికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో రాష్ట్రంలో 'స్లీపర్ సెల్స్'గా వ్యవహరిస్తున్న వ్యక్తులను గుర్తించేందుకు విచారణ జరపాలని డిజిపిని హైకోర్టు ఆదేశించింది. పిటీషనర్లు సమర్పించిన వివరాలను పరిగణనలోకి తీసుకొని స్లీపర్‌సెల్స్ పై విచారణ జరిపి,నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది.తదుపరి విచారణను వాయిదా వేసింది. లిటిగేషన్ పిటిషన్ లో ప్రతివాదిగా ఉన్న ఎన్ఐఎకు కూడ నోటీసులు జారీ చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఈ ఉత్తర్వులిచ్చారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం కేంద్ర నిఘా వర్గాల సమాచారం ప్రకారం... పాకిస్తాన్-ఐఎస్ఐకి చెందిన పలువురు స్లీపర్ సెల్స్ గా భారత్‌లో ఉన్నారని, అందులో కొందరు నంద్యాల, గుంటూరు, కడప తదితర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని పేర్కొంటూ న్యాయవాది ఎస్.గౌతమి ప్రొద్దుటూరుకు చెందిన ఎ.శివకుమార్ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేశారు.

## తల్లికి వందనం రూ.15వేలు

# వచ్చేనెల జమ

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. తల్లికి వందనం కింద కుటుంబం చదువుకుంటున్న పిల్లలందరికీ ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వాగ్దానంచేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓ విద్యా సంవత్సరం కూడ ముగిసింది. ఇంకా తల్లికి వందనం పథకం క్రింద డబ్బు జమ చేయక పోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. స్కూళ్లు తెరిచేలోగా తల్లుల అకౌంట్‌లోకి రూ.15వేలు జమ చేయను న్నట్లు ప్రభుత్వం తెలిపింది. సంక్షేమ పథ కాల వార్షిక క్యాలెండర్ విడుదల చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.అందులో ఏనెలలో ఏ పథకం అమలు చేస్తామనే వివరాలు ప్రజలకు తెలియచేయాలని అన్నారు. తల్లికి వందనం పథకం కింద స్కూళ్లు తెరిచేలోగా విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.15వేలు జమ చేస్తామని సిఎం చంద్రబాబు అన్నారు.

# సిఎం చంద్రబాబు

>> నిర్మలా సీతారామన్‌తో సిఎం భేటీ కానున్నారు. సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై సమీక్షకు హాజరుకానున్నారు. రాత్రి 9గంటలకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలవనున్నారు. 24న భారత్ మండపంలో జరిగే నీతిఆయోగ్ పాలక మండలి సమావేశానికి సీఎం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హాజరుకానున్నారు.



కల్నల్ మన్‌ప్రీత్‌సింగ్‌కు కీర్తిచక్ర పురస్కారం మరణానంతరం గురువారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులకు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అబద్ధపు హామీలతో పనిచేస్తున్న ప్రభుత్వం

## మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

**ఒంగోలు, మే 22, ప్రభాతవార్త:** మాయ మాటలు, అబద్ధపు హామీలతో చంద్రబాబునాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో పని చేస్తుందని మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజియన్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. ఒంగోలులో వైసీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వ్యవసాయం దండగా అని మాట్లాడిన చంద్రబాబునాయుడు మాటకి తగినట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిది అని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించి పొగాకు రైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురి కాక తప్పదని హెచ్చరించారు. పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు ఈనెల 28వ తేదీన వైసీపీ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పొదిలి పట్టణానికి రానున్నారని తెలియజేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పొగాకు రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్న తరుణంలో పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ పోరాటాన్ని చేస్తుందని అందులో భాగంగా ఈనెల 28వ తేదీ పొదిలి పట్టణానికి జగన్‌మోహన్‌రెడ్డి రానున్నట్లు ఆయన తెలిపారు. పొదిలి నందు పొగాకు వేలం కేంద్రాన్ని ఆయన పొగాకు రైతులతో కలిసి పరిశీలిస్తారని జిల్లాలోని పొగాకు రైతులతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు.

# జమ్ముకాశ్మీర్ మాజీ గవర్నర్‌పై సిబిఐ ఛార్జ్‌షీట్!

**శ్రీనగర్, మే 22:** కిరు జలవిద్యుత్ ప్రాజెక్టులో రూ.2,200 కోట్ల సివిల్ పనుల కేటాయింపులో అవినీతి ఆరోపణలపై జమ్మూ కశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌తో పాటు మరో ఐదుగురిపై గురువారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) చార్జిషీట్ దాఖలు చేసింది. మూడేళ్ల దర్యాప్తు తర్వాత సీబీఐ తన నివేదికను ప్రత్యేక కోర్టుకు సమర్పించింది. జమ్మూ కశ్మీర్ ప్రభుత్వ అభ్యర్థన మేరకు సీబీఐ ఏప్రిల్ 2022లో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. సత్యపాల్ మాలిక్ ఆగస్టు 2018 నుంచి అక్టోబర్ 2019 వరకు జమ్మూ కశ్మీర్ గవర్నర్‌గా కొనసాగారు. ఈ వైపు సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసిన తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. తాను ఎవరితోనూ మాట్లాడలేని స్థితిలో ఉన్నానని ఇన్‌స్టా పోస్ట్‌లో పేర్కొన్నారు. తనకు చాలామంది శ్రేయోభిలాషుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నాయని.. వాటికి తాను సమాధానం చెప్పలేకపోతున్నానన్నారు. మాలిక్ 2018 ఆగస్టు 23 నుంచి 2019 అక్టోబర్ 30 వరకు జమ్మూ కశ్మీర్ గవర్నర్‌గా ఉన్నారు. కిరు జల విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన రెండు ఫైల్స్‌ను అప్రూవ్ చేసేందుకు తనకు రూ.300కోట్ల లంచం ఆఫర్ చేశారని ఆయన వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. గతేడాది సిబిఐ సోదాల తర్వాత తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఆయన ఖండించారు. తానే ఫిర్యాదు చేస్తే తన ఇంట్లో సోదాలు నిర్వహించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. అవినీతికి పాల్పడిన వారిపై దర్యాప్తు చేయడానికి బదులుగా సీబీఐ తన నివాసంపై దాడులు చేసిందని మాలిక్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలకు ఎన్ఎంసి నోటీసులు

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సుమారు 15 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో బోధకుల కొరత,ఇతర లోపాలపై జాతీయ వైద్య కమీషన్(ఎన్ఎంసీ) సంజాయిషీ నోటీసులు జారీ చేసింది. ఇతర రాష్ట్రాల్లోని కళాశాలలకూ ఇదే విధంగా నోటీసులు పంపింది. రాష్ట్రంలోని కళాశాలలకు వచ్చిన నోటీసుల్లో డిపార్ట్‌మెంట్ల వారీగా ప్రొఫెసర్లు/ట్యూటర్ల కొరతను ప్రధానంగా ప్రశ్నించింది. క్లినికల్ అండ్ పారా క్లినికల్ విభాగాల్లో ఫాకల్టీ తక్కువగా ఉండటంపై ఆక్షేపణ తెలియచేసింది. నిర్ణీత సంఖ్యలో పడకలు లేవని, విద్యార్థులకు శరీర నిర్మాణాన్ని నేర్పించేందుకు మృతదేహాలు తగిన సంఖ్యలో లేవని, మైనర్,మేజర్ శస్త్రచికిత్సన గురించి వివరాలు సమర్పించలేదని, అనుభవంలేని భోధకులున్నారంటూ ఆయా ప్రిన్సిపాళ్లకు పంపిన నోటీసుల్లో ఎన్ఎంసి స్పష్టం చేసింది. ఈ నెల 5నుండి నోటీసులు వస్తున్నట్లు ఓ ప్రిన్సిపాల్ తెలిపారు.విజయవాడ లోని ప్రభుత్వ వైద్య కళాశాలలోని 19 డిపార్ట్‌మెంట్లలో ఫ్యాకల్టీ/రెసిడెంట్/ట్యూటర్లు తక్కువగా ఉండటంపై వివరణ కోరింది. భోధన సిబ్బంది ఆదాయ వివరాలు డిక్లరేషన్‌ద్వారా సమర్పించకపోవడంపై పలుకళాశాలలను తప్పుబట్టింది. ఎస్వీఎంసీ(తిరుపతి) వారు పంపిన కమ్యూనిటీ మెడిసిన్ వీడియో ఫైలు తక్కువ సైజులోపంపాలని పేర్కొనడం గమనార్హం. ప్రిన్సిపాళ్లు ఇచ్చే వివరణలకు అనుగుణంగా ఎన్ఎంసి తదుపరి చర్యలు తీసుకోనుంది. వివరణలు సంతృప్తికరంగా లేకుంటే, కిందటేడాది మాదిరిగానే జరిమానా విధించే అవకాశం ఉంది.

# 26కు 'సీమ'లోకి రుతు పవనాలు!

>> నికి 3.1 కి.మీ ఎత్తు వరకు ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో మరోరెండు రోజులు మేఘావృతమైన వాతావరణంతో పాటు చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 40-50కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు. పిడుగులతో కూడిన భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గురువారం రాష్ట్రంలో అక్కడక్కడ భారీవర్షాలు పడ్డాయి. విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో పలు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శుక్రవారం) అల్లూరి సీతారామరాజు జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్షాలు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం,కోనసీమ,తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి,కృష్ణా,ఎన్టీఆర్,పల్నాడు,నంద్యాల,కర్నూలు,అనంతపురం, వైఎస్సార్,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. బుధవారం రాత్రి 7 గంటల నాటికి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 52 మి.మీ.,అనంతపురం జిల్లా చిన్నమూష్టరులో 51.5మి.మీ,అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 50మి.మీ.,గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో 48 మి.మీ., కృష్ణాజిల్లా గిలకలదిండిలో 47మి.మీ.,43 ప్రాంతాల్లో 30మి.మీ.,కు పైగా వర్షపాతం రికార్డయిందన్నారు. నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే సమయం దగ్గరపడుతున్న కొద్దీ వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నాయి. పరిస్థితి అనుకూలంగా ఉండటంతో ఇవి దక్షిణ అరేబియా సముద్రం ఈశాన్య బంగాళాఖాతంలో విస్తరించినట్లు వెల్లడించింది.

# కొత్త రేషన్ కార్డులకు వివాహ ధృవీకరణ పత్రం తప్పనిసరి కాదు..

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త రేషన్ కార్డు పొందాలంటే వివాహ ధృవీకరణ పత్రం తప్పనిసరి అంటూ జరుగుతున్న ప్రచారంపై ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రేషన్ కార్డుల జారీకి ఎట్టి పరిస్థితుల్లోనూ పెళ్లి సర్టిఫికెట్ గానీ, పెళ్లి పత్రిక గానీ, వివాహానికి సంబంధించిన ఫొటోలు గానీ అవసరం లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ విషయంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని ఆదేశించారు. విజయవాడ సివిల్ సప్లై భవన్ నందు పౌర సరఫరా శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్నా తప్పనిసరిగా స్వీకరించాలన్నారు, ఏవైనా సందేహాలుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు.రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని మంత్రి నాదెండ్ల భరోసా ఇచ్చారు. దరఖాస్తు అందిన 21 రోజుల్లోగా సమస్యను పరిష్కరించి కార్డులు జారీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పలు కీలక విషయాలను వెల్లడించారు.రాష్ట్రంలో అర్హులైన 4.24 కోట్ల మందికి జూన్ నెలలో ఉచితంగా రేషన్ కార్డులు (స్మార్ట్‌రైస్‌కార్డులు) జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం తమ వద్ద సిద్ధంగా ఉందని, పంపిణీ ప్రక్రియలో ఎలాంటిలోపాలు లేకుండా చర్యలుతీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం సామాన్యులకు మరింతచేరువగా ఉంటూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతోందని చెప్పారు. ఇందులో భాగంగానే క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రైస్‌కార్డులను అందిస్తామని, దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు.కుటుంబ సభ్యుల్లో ఎవరినైనా వయసుతో నిమిత్తం లేకుండా రేషన్ కార్డులో చేర్చుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. అయితే, కార్డు నుంచి పేర్ల తొలగింపునకు మాత్రం ప్రస్తుతం మరణించిన వారి వివరాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా, రేషన్ కార్డులో కుటుంబ పెద్ద (హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ) పేరు మార్చుకునేందుకు కూడా అవకాశం కల్పిస్తున్నామన్నారు. కార్డులో నమోదైన తప్పుడు వివరాలను సరిచేసుకునేందుకు గతంలో ఉన్న జాయింట్ కలెక్టర్ స్థాయి వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇకపై తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించుకునేలా సులభతరం చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రేషన్ కార్డులు దాఖలు చేసే ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించుటకు గాను కొంత వెసులుబాటును కల్గించబడును.ప్రభుత్వం వారు తీసుకున్న నిర్ణయం అత్యంత సున్నితమైనందున, లబ్దిదారులకు ఎటువంటి అసౌకర్యము కల్గకుండా నిత్యావసరసరుకుల పంపిణీ నిర్వహించాన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబందించి ప్రస్తుతం అమల్లో ఉన్న మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని నిలిపివేస్తూ, గతంలో మాదిరిగానే చౌక ధర దుకాణాల ద్వారా నేరుగా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని పునరుద్ధరించేందుకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.రేషన్ కార్డుదారులు ఇచ్చిన ఫీడ్బ్యాక్ ప్రకారం 25 మంది నిత్యావసర సరుకులు అందకపోవడం, 26 మంది ఎండియు ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు చేశారు. అదనంగా, ప్రతి మూడు ఎండియు ప్రాంతాలను 15-17 రోజుల్లో మాత్రమే కవర్ చేయడం, వస్తువుల మళ్లింపు (288 కేసులు నమోదు), మరియు ఆపరేటర్ల కొరత వంటి సమస్యలు ఈ పథకం రద్దుకు కారణాలయ్యాయి. దీపం2 పథకం క్రింద మొదటి ఫేజ్‌లో దాదాపు 99,700 మంది లబ్దిపొందారు. ఉచిత గ్యాస్ సిలిండర్ సౌకర్యాన్ని వినియోగించుకోవడం జరిగింది. దీపం2 ఫేజ్ టూ అమల్లో బాగంగా ఇప్పటికే దాదాపు 70 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలిండర్ కోసమై బుక్ చేసుకోవడంజరిగింది.ఫేజ్3లో ముందుగానే గ్యాస్ రాయితీ సొమ్మును లబ్దిదారులఖాతాలో జమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమం ఊసేలేదు..

>> సుమారు 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయని జగన్ గుర్తుచేశారు. అన్ని హెచ్ఓడీ కార్యాలయాలు, సచివాలయంలోని సిబ్బంది మొత్తం కలిపినా 12 వేల మందికి మించి లేరని, వారంతా ఇప్పటికే ఉన్న 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలోనే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాంటప్పుడు, కొత్తగా 53 లక్షల 57 వేల 389 చదరపు అడుగుల విస్తీర్ణంలో సచివాలయం, హెచ్ఓడీ కార్యాలయాలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఏముందని ఆయన నిలదీశారు. సిబ్బంది సంఖ్య పెరగనప్పుడు, ఇంత భారీ విస్తీర్ణం ఎందుకు? ప్రస్తుతం ఉన్న భవనాలు సరిపోవా? అని జగన్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కట్టించిన నూతన సచివాలయం కూడా అన్ని హెచ్ఓడీ కార్యాలయాలతో కలిపి 8 లక్షల 58 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలోనే ఉందని జగన్ పోల్చి చెప్పారు. అంతకంటే చాలా రెట్లు అధిక విస్తీర్ణంలో ఎపిలో సచివాలయం నిర్మించాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ఆయన అన్నారు. కేవలం అమరావతిని ఇలాగే కొనసాగించాలని, తద్వారా నిరంతరాయంగా కాంట్రాక్టులు పొందుతూ, ఆర్థిక లబ్ధి పొందాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని వైఎస్ జగన్ విమర్శించారు. అలాగే మనం యుద్ధం చేస్తోంది చంద్రబాబుతోనే కాదు.. చెడిపోయిన కొన్ని సామాజిక మాధ్యమాలతో అంటూ వ్యాఖ్యానించారు.

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డిపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ మీడియా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. విజయసాయిరెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు పూర్తిగా లొంగిపోయారన్నారు., ఆయన కూటమికి మేలు చేసేందుకే కీలక నిర్ణయాలు తీసుకున్నారని జగన్ ధ్వజమెత్తారు. "విజయసాయిరెడ్డి లాంటి వ్యక్తులు చేసే ప్రకటనలకు ఏం విలువ ఉంటుంది? ఆయన చంద్రబాబుకు లొంగిపోయిన మరో వ్యక్తి" అని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాజ్యసభ సభ్యుడిగా విజయసాయి రెడ్డికి ఇంకా మూడున్నర సంవత్సరాల పదవీకాలం మిగిలి ఉందని, అయినప్పటికీ కేవలం చంద్రబాబు నేతృత్వంలోని కూటమికి ప్రయోజనం చేకూర్చేందుకే ఆయన తన పదవికి రాజీనామా చేశారని జగన్ ఆరోపించారు.ప్రస్తుత పరిస్థితుల్లో వైకాంగ్రెస్‌పార్టీకి తగినంత ఎమ్మెల్యేల బలం లేనందున, విజయసాయిరెడ్డిని మళ్లీ రాజ్యసభకు పంపించే అవకాశం లేదన్న విషయం ఆయనకు కూడా తెలుసని జగన్ అన్నారు. "తన రాజీనామా వల్ల చంద్రబాబు కూటమికి మేలు జరుగుతుందని తెలిసి, తన మూడున్నరేళ్ల పదవీకాలాన్ని ఆ కూటమికి, ప్రలోభాలకు లోనై అమ్ముకున్నారు. అలాంటి వ్యక్తి ఇచ్చే స్టేట్మెంట్లకు ఏం విలువ ఉంటుంది?" అని జగన్ ప్రశ్నించారు.

**స్కాములకు అడ్డాగా రాష్ట్రం**

రాష్ట్రంలో లిక్కర్, ఇసుక, క్వార్ట్జ్, మైనింగ్, సిలికా వంటి అన్ని రంగాల్లో మాఫియాలు రాజ్యమేలుతున్నాయని జగన్ ఆరోపించారు. మైనింగ్ నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా రావడం లేదు. చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారు. 4గంటల పీక్‌అవర్ కోసమంటూ 24 గంటలకు యూనిట్‌కు రూ.4.60 చొప్పున విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నారు. మా హయాంలో రూ.2.49కే విద్యుత్ కొన్నాం, రాష్ట్ర ఖర్చు తగ్గించాం. ఇప్పుడు విద్యుత్ కొనుగోలులోనూ పెద్ద స్కామ్ జరిగింది అని ఆయన వివరించారు. ఉర్సా అనేసంస్థకు బిడ్‌లేకుండా రూ.2 వేల కోట్ల విలువైన భూమిని అప్పనంగా కట్టబెట్టారని, అమరావతి పేరుతో దోపిడీ స్కాములకు పరాకాష్టగా నిలిచిందని జగన్ ఆరోపించారు. తాము కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామని, తమయుద్ధం చంద్రబాబుతోనే కాకుండా, చెడిపోయిన ఎల్లో మీడియాతో కూడా అని ఆయన వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

తేది : 23-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ఏకాదశి రా.10.26
ఉత్తరాభాద్ర మ.3.58
వర్జ్యం రా.2.51-4.19
దు.8.12-9.04, 2) మ.12.31-మ.1.23
శుభసమయం : ఉ.9.10-9.40
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** పాత మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వస్తుసేకరణ.

**వృషభం:** ఆర్థిక అభివృద్ధి సాధిస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. దైవదర్శనాలు.

**మిథునం:** కుటుంబంలో సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు.

**కర్కాటకం :** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి. ప్రయాణాలు.

**సింహం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. సభలు సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. బాకీలు వసూలవుతాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అనుకోని ఖర్చులు పెరుగుతాయి. వాహనయోగం.

**వృశ్చికం:** జీవితభాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది. అనుకోని అవకాశాలు లభిస్తాయి వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభాలు.

**కుంభం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మికచింతన.

**మీనం :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

23-5Pg3FV.qxd:23-5Pg3FV.qxd 1/1/02 6:23 AM Page 1



# ఆర్జీయుకెటిలకు 49,200 మంది దరఖాస్తు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలలో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు 49,200 మంది దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు ట్రిపుల్ఐటీలలో ఈడబ్ల్యూఎస్ కోటాతో కలిపితే 4,400 సీట్లున్నాయి. ఒక్కో ట్రిపుల్ఐటీలో 1,100 సీట్లు ఉండగా, అన్ని సీట్లకు 49,200 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు చెందిన 3,100 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఇక్కడ సీట్లు వచ్చినా ఎలాంటి రాయితీలు లేకుండా ఏటా రూ.1.50 లక్షల ఫీజుతో పాటు అదనంగా హాస్టల్ ఫీజు చెల్లించాల్సి ఉంది. ఎంపికైన విద్యార్థుల జాబితాను జూన్ 6న విడుదల చేయనున్నామని అధికారులు వెల్లడించారు.

# డి. సిఎం పవనన్నకు అభినందనలు : మంత్రి లోకేష్

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటక నుండి ఏపీకి కుంకీ ఏనుగులు రప్పించిన నేపథ్యంలో డిప్యూటీ సిఎం పవన్కళ్యాణ్కు మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో రైతు సోదరుల కష్టాలకు చెక్ పెట్టేందుకు కర్ణాటక నుంచి కుకీ ఏనుగులను రప్పించిన డిప్యూటీ సిఎం పవనన్నకు నా శుభాభినందనలు.యువగళం పాదయాత్ర సందర్భంగా ఏనుగుల విధ్వంసంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలమనేరు ప్రాంత రైతన్నలు నా దృష్టికి తెచ్చారు. అన్నదాతల ఇక్కట్లను తొలగించేందుకు పవనన్న ప్రత్యేకంగా చొరవ చూపి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించారు.ఏపీ అవసరాలకు మరిన్ని కుంకీ ఏనుగులు ఇస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని లోకేష్ పేర్కొన్నారు.

# డిజిటల్ విధానంలో స్త్రీనిధి రుణాల చెల్లింపు

## యాప్ను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,మే 22,ప్రభాతవార్త :** పేదరిక నిర్మూలనలో భాగంగా పేదల జీవనోపాధి అభివృద్ధికి అవసరమైన రుణాలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న స్త్రీనిధి ఆంధ్రప్రదేశ్, డిజిటల్ విధానం ద్వారా లబ్దిదారులు రుణాలను చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.ప్రభుత్వ, బ్యాంకుల,ఇతర ఆర్థిక సంస్థలతో సహకరించి పేద మహిళలకు అవసరమైన రుణాలను మొబైల్ టెక్నాలజీ మరియు బయోమెట్రిక్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా 48గంటల్లోపు అందించేందుకు స్త్రీనిధి చర్యలు చేపట్టింది.ఈ రుణాల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయడానికి,ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత కొరకు మరియు చెల్లింపుల భద్రతా కోణంలో లబ్దిదారులు పురోగతిని సాధించడం కోసం స్త్రీనిధి మరియు యూనియన్బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా స్త్రీనిధి పేరుతో ఒక డిజిటల్ యాప్ను రూపొందించినట్లు స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర సూక్ష్మ,చిన్న మధ్య తరహా పరిశ్రమలు మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ప్) మంత్రి,కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వీర్యం అయిన సెర్ప్ విభాగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి అధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. నిరక్షరాస్యత వలన గ్రామాల్లో మహిళలు తాము పొందిన రుణాలను తిరిగి సాంప్రదాయ పద్ధతిలో చెల్లింపులు జరపడం వలన చాలా



గురువారం స్త్రీనిధి యాప్ను ప్రారంభిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

రోజుల సమయం వృధా కావడంతో పాటు,ఆర్థిక లావాదేవీలపై అవగాహన లోపం మరియు తాము ఎంత రుణాలను తిరిగి చెల్లించామో వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం కారణంగా వారు మోసానికి గురికావొచ్చు తద్వారా వారిపై మరింత ఆర్థికభారం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఒక స్వయం సహాయక సభ్యురాలు మంత్రి ఆధ్వర్యంలో యాప్ ద్వారా ప్రత్యక్షంగా యాప్ డౌన్లోడ్, లాగిన్ ప్రక్రియ, చెల్లింపు లావాదేవి చేసి చూపించారు.డిజిటల్ విధానంలో రీపేమెంట్ యాప్ తీసుకురావడాన్ని స్వాగతిస్తూ స్త్రీనిధి సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ భాస్కరరావు మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్ యాప్ లో యూనియన్ బ్యాంకును భాగస్వామిగా చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. అనంతరం సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ ఐఏఎస్ మాట్లాడుతూ స్త్రీనిధి,సెర్ప్ సంస్థలో అంతర్భాగమని,గ్రామీణ, పట్టణాల్లో ఉన్న పేద మహిళల ఆర్థికాభివృద్ధికి స్త్రీనిధి దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్త్రీనిధి,సెర్ప్ విభాగాలకు చెందిన అధికారులు, బ్యాంకు అధికారులు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# జగన్ చెప్పేవన్నీ అసత్యాలే: మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** అసత్యాలకు అలవాటుపడ్డ జగన్ రెడ్డి నాలుక ఎటు తిప్పినా అబద్ధాలనే మాట్లాడుతోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. గత అయిదేళ్ళతో జనాన్ని నమ్మించి చివరికి శుష్క హస్తాలు చూపారన్నారు.గురువారం మీడియాతో అనగాని మాట్లాడుతూ జగన్ నిజం స్వరూపం తెలుసుకున్నాకే ఆయనను ప్రజలు అత్యంత ఘోరంగా ఓడించారన్నారు. ప్రజలు బుద్ది చెప్పినప్పటికీ ఇంకా ఫేక్ బతుకు నుండి మాత్రం జగన్ బయటపడలేకపోతున్నారు. అప్పులు నుండి విద్యుత్ కొనుగోలు వరకు అన్నింటిపైనా అబద్దాలనే చెప్పారు. ఇష్టానుసారంగా అప్పులు



చేసి స్కీమ్ ల పేరుతో స్కామ్ లు చేసిన చరిత్ర జగన్ రెడ్డిదిఅప్పు తెచ్చిన ప్రతి రూపాయిని సంక్షేమంతోపాటు అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నది చంద్రబాబు ప్రభుత్వం యాక్సిస్ ఎనర్జీతో యూనిట్ కు రూ. 5.12 చొప్పున ఒప్పందం చేసుకున్న జగన్ రెడ్డి రూ.2.10 కే ఒప్పందం చేసుకున్నట్లు నంగనాచిలా అబద్దాలు చెబుతున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంతో పోలిస్తే చంద్రబాబు ప్రభుత్వంలో రెవెన్యూ రాబడి 4.74 శాతం అధికం. కానీ జగన్ రెడ్డి మాత్రం అంకెల గారెడీ చేస్తున్నారు. అమరావతి రాజధానిపై ఇచ్చిన మాట తప్పి ప్రజలతో ఛీ కొట్టించకున్నా బుద్ధిరాని జగన్ రెడ్డి ఇంకా విష ప్రచారం చేస్తున్నారు. జగన్ ఎన్ని అబద్దాలు చెప్పినా ప్రజలు నమ్మరన్నారు.సీఎం చంద్రబాబు ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు వివరించిన తరువాత కార్యచరణ చేపడుతున్నారన్నారు. సీఎం ఏ పనిచేసినా అందులో పారదర్శకత ఉంటుందన్నారు.

# క్రీడాకారిణి మౌనికకు మంత్రి ఆర్థికసాయం



మోనికకు క్రీడా మంత్రి రాంప్రసాద్ ఇచ్చిన రూ.50వేల ఆర్థిక చేయూతను అందిస్తున్న మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూక్ షిబ్లీ ,అధికారులు

**విజయవాడ, మే 22,ప్రభాతవార్తప్రతినిధి:** వీరమాచినేని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ (వీవీఎస్), విజయవాడలో చదువుతున్న నాలుగో తరగతి విద్యార్థిని వి.మోనిక 2025 మే 29 నుండి జూన్ 1 వరకు దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లో జరగనున్న 3వ ఆసియన్ ఏరోబిక్స్ హిప్హాప్ ఛాంపియన్షిప్లో భారతదేశం తరఫున పాల్గొనబోతున్నది. ఆమెకు అంతర్జాతీయ క్రీడాపోటీ కోసం అవసరమైన వ్యయాన్ని తల్లిదండ్రులు భరించలేని పరిస్థితిని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫరూఖ్ షిబ్లీ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళారు. తన సొంత నిధుల నుండి రూ.50,000/ను మోనికకు సచివాలయంలోని మంత్రి చాంబర్లో ఓఎస్డీలు కె విశ్వనాథం, ఏ. కోటేశ్వరరావు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూక్ షిబ్లీ చేతుల మీదుగా ఆర్థిక సహాయంగా అందజేశారు.మంత్రి చేసిన ఈ సహాయం పట్ల మోనిక తల్లిదండ్రులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "దుబాయ్లో జరిగే ఛాంపియన్షిప్లో ఉత్తమ ప్రతిభ కనబరచి భారతదేశానికి గర్వకారణంగా నిలవాలనే సంకల్పంతో ఉన్నానని మోనిక తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసి, సియం చంద్రబాబు నాయుడు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, షిబ్లీకి ధన్యవాదాలు తెలిపారు.

# భోగాపురం ఎయిర్పోర్టు సిటీ సైడ్ డెవలప్మెంట్కు 500 ఎకరాలు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఏవియేషన్ హబ్ నిర్మాణంలో భాగంగా సిటీ సైడ్ డెవలప్మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీవీఐఎఎల్ సంస్థకు 500 ఎకరాల భూ కేటాయింపునకు రాష్ట్ర కేబినెట్ ఇటీవలే ఆమోదం తెలిపింది. మంత్రుల కమిటీ సిఫార్సుల మేరకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ భూ కేటాయింపునకు ఆమోదం తెలిపింది. మాస్టర్ ప్లాన్ ప్రకారం విమానాశ్రయ అభివృద్ధి కోసం 1,733 ఎకరాలు, జాతీయ రహదారి నుంచి విమానాశ్రయ అనుసంధానం కోసం 92 ఎకరాల మేర ప్రతిపాదన చేశారు. విమానాశ్రయంలో కార్గో ఏరియా కోసం 83.5 ఎకరాలు, నార్త్ టెర్మినల్ భవనం కోసం 98 ఎకరాలు, ఎయిర్ పోర్టు బౌండరీ కోసం 494 ఎకరాలు మేర ప్రతిపాదన చేశారు. నివాస ప్రాంతం, ఇతర అవసరాల కోసం 201 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏటా 36 మిలియన్ల మంది ప్రయాణికుల రాకపోకలకు వీలుగా మూడు దశల్లో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. మాస్టర్ప్లాన్ ప్రకారం 2,703 ఎకరాల్ని కేటాయించాల్సి ఉన్నా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2,203 ఎకరాలను మాత్రమే విమానాశ్రయానికి కేటాయించింది. ప్రస్తుతం ప్రాజెక్టు వయబిలిటితోపాటు భవిష్యత్ అవసరాలు, సిటీ సైడ్ డెవలప్మెంట్ కోసం 500 ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# హైదరాబాద్ వెంకన్న ఆలయంలో జూన్ 2నుండి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,మే 22 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ హైదరాబాద్ హిమాయత్నగర్లోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 20వ వార్షికోత్సవాలు జూన్ 2నుండి 7వరకు జరగనున్నాయి. ఈ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికలను టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, ఆలయ ఎఇఒ యు.రమేష్తో కలసి ఆవిష్కరించారు. హిమాయత్నగర్లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జూన్ 2వతేదీ సాయంత్రం అంకురార్పణ, 3వతేదీ నుండి 7వరకు వాహనసేవలు జరుగుతాయి. వేసవినేపధ్యంలో ఆలయంలో భక్తుల సౌకర్యార్థం చలువపందిళ్ళు, తాగునీరు. ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు తదితర ఏర్పాట్లను అధికారులు సమిష్టిగా సమన్వయంతో చేపట్టాలని ఛైర్మన్ సూచించారు. జూన్ 3వతేదీ ఉదయం 6.30గంటల నుండి 8.45గంటల వరకు మిధునలగ్నంలో



ధ్వజారోహణం, 3వతేదీ ఉదయం 10నుండి 11గంటలవరకు శేషవాహనం, రాత్రి 8గంటలకు హనుమంతవాహనం, 4న ఉదయం 8.30గంటలకు సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 5వతేదీ ఉదయం 8.30గంటలకు గజవాహనం, ఉదయం 10.30 గంటలకు శ్రీవారిశాంతి కల్యాణం, రాత్రి 8గంటలకు గరుడవాహనం, 6న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 7న ఉదయం 11.30 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 6గంటలకు పుష్పయాగం, రాత్రి 9గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

# పోలీసు కానిస్టేబుల్ నియామకానికి నోటిఫికేషన్

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ కానిస్టేబుల్ (సివిల్) (పురుషులు, మహిళలు), పోలీస్ కానిస్టేబుల్ (పురుషులు) పోస్టుల భర్తీకి సంబంధించి పోలీస్ విభాగంలో నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ ప్రకారం విడుదల చేసారు.

ఫిజికల్ మెజర్మెంట్స్ టెస్ట్,ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ డిసెంబరు 2024 నుండి ఫిబ్రవరి వరకు 13 జిల్లా ప్రధాన కార్యాలయాలలో నిర్వహించారు.

పై పోస్టులకు తుది లిఖిత పరీక్ష జూన్1 న నిర్వహించబడుతుంది. ఈ పరీక్ష ఒకే పేపర్ (ఆబ్జెక్టివ్ రకం) రూపంలో ఉంటుంది. అభ్యర్థులు అందరూ ఈ తుది పరీక్ష విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు మరియు తిరుపతి కేంద్రాలలో నిర్వహించబడుతుంది. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు 23-05-2025 సాయంత్రం గంటల నుండి 31 వరకు వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు. హాల్ టికెట్ డౌన్లోడ్ చేయడంలో ఏవైనా సమస్యలు వస్తే, అభ్యర్థులు హెల్ప్ లైన్ నెంబర్లు 9441450639/9100203323ను సంప్రదించవచ్చు, కార్యాలయ వేళల్లో ఇమెయిల్ పంపవచ్చు.

# ఆయాశాఖల పనితీరుపై పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ ఆడిట్ పేరాలు,పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులపై తీసుకున్న చర్యలపై గురువారం రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ప్రెసిడెంట్ పులపర్తి రామాంజనేయులు అధ్యక్షతన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ ఆడిట్ పేరాలు,పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులపై ఆయా శాఖలు తీసుకున్న యాక్షన్ టేకెన్ రిపోర్టులు(ఎటిఆర్)పై కమిటీ సమీక్షించింది.ఈసందర్భంగా పిఏసి కమిటీ చైర్మన్ పి.రామాంజనేయులు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లోని పెండింగ్ ఆడిట్ పేరాలపై సకాలంలో చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అంతే



గాక పిఏసి కమిటీ సిఫార్సులపై తీసుకున్న చర్యల నివేదికను కూడా సకాలంలో సమర్పించాలని సూచించారు. ఇంకా ఈసమావేశంలో వివిధ శాఖల వారీ పెండింగ్ ఆడిట్ పేరాలు, ఎటిఆర్లపై కమిటీ అధికారులతో సమీక్షించింది. ఈసమావేశంలో కమిటీ సభ్యులైన ఎంఎల్ఏలు, ఎమ్మెల్సీలు విష్ణుకుమార్ రాజు, ఆరిమిల్లి రాధాకృష్ణ, నక్కా ఆనంద బాబు, అశోక్ రెడ్డి, కోళ్ళ లలిత కుమారి,ఆర్ శ్రీరామ్,అరుణ కుమార్ మొండితోక పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శరత్ చతుర్వేది, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ సుష్మ రవిరాజ్,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, అసెంబ్లీ ఉప కార్యదర్శి వనితా రాణి,వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# 20సూత్రాల అమల్లో నిర్మాణాత్మక మార్పులు: చైర్మన్ లంకా దినకర్

**సచివాలయం,మే 22,ప్రభాతవార్త :** లక్ష్యాలకు అనుగుణంగా 20సూత్రాల కార్యక్రమం అమల్లో నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతో ఉందని ఆంధ్రప్రదేశ్ 20సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు.ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ కేంద్రానికి తాను రాసిన లేఖకు ప్రధానమంత్రి కార్యాలయం సానుకూలంగా స్పందిస్తూ ప్రత్యుత్తరం పంపడం జరిగిందన్నారు.గురువారం రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్లో పాత్రికేయులతో మాట్లాడుతూ 20సూత్రాల కార్యక్రమం అమల్లో నిర్మాణాత్మక మార్పులు చేర్పులు చేయాల్సిన అవశ్యకతను ఆయన వివరించారు. 20సూత్రాల కార్యక్రమాల అమల్లో 2006లో నాటి అవసరాలకు తగినవిధంగా మార్పులు చేర్పులు చేయడం జరిగిందని,అప్పటినుండి ఇప్పటి వరకూ అంటే గత 19సంవత్సరాల నుంచి 2006 నాటి విధానంలోనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం నుండి మాస,త్రైమాసిక,అర్ధ సంవత్సర,సంవత్సర నివేదికలు పంపడం జరుగుతుందన్నారు.అయితే 2047 నాటికి అభివృద్ధి చెందిన దిశగా భారతదేశాన్ని తీర్చిదిద్దే సంకల్పంతో వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని దేశప్రధాని నరేంద్రమోడీ అమలు చేయడం జరుగుతుంటే,2047నాటి 15శాత వృద్ధి రేటుతో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా



ఆంధ్రప్రదేశ్ను తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. 20సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్గా ఇప్పటివరకు 24జిల్లాల కలెక్టర్లు,అధికారులతో వివిధ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మరియు ప్రాజెక్టుల అమలు తీరుపై సమీక్ష చేయడం జరిగిందని,మిగిలిన రెండు జిల్లాల్లో కూడా ఈ నెలాఖరులోపు సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## తిరుమల సమాచారం

# రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు తిరుమలలో 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం రేపు (శనివారం) జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శనివారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్కు ఫోన్ చేసి నేరుగా టిటిడి ఇఒ శ్యామలరావుతో మాట్లాడే అవకాశం కలుగుతుంది. పరిపాలనపరమైన కారణాలతో గత కొంతకాలంగా ఈ కార్యక్రమం రద్దు చేసిన విషయం తెలిసిందే.





# 'జైశ్రీరామ్,శ్రీ ఆంజనేయం' నామంతో హోరెత్తిన తిరుమల

## హనుమజ్జయంతిన వేడుకగా అభిషేకాలు

**తిరుమల,మే 22 ప్రభాతవార్తప్రతినిధి:** గురువారం దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి నేత్రదర్శనం అద్భుతంగా కాంక్షించేరోజు ఏడుకొండలు 'జై శ్రీరామ్..శ్రీ ఆంజనేయం' నామంతో హోరెత్తింది. హనుమజ్జయంతి పర్వ దినాన ఆలయం పరిసరాలు గురువారం ఉదయం నుండి రాత్రివరకు "జైశ్రీరామ్"నినాదాలు ప్రతిధ్వనించాయి. ఉదయం తిరుమలలో మరో ప్రసిద్ధ క్షేత్రం అంజనాద్రిలోని "బాలాంజనేయ స్వామి ఆలయంలో బాలాంజనేయునికి, అంజనాదేవికి అర్చకులు విశేషఅభిషేకాలు నిర్వహించారు. బాలాంజనేయస్వామికి ఉపచారాలు, పంచామృతస్నపన తిరుమంజనం నిర్వహించారు. భక్తులు బాలాంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.సింధూరం ధరించిన వారికి ఆయురారోగ్యాలు, అష్టయిశ్వర్యాలు, కీర్తి గడిస్తారని తెలిపారు.

**జపాలి హనుమాన్కు పట్టువస్త్రాలు :** తిరుమలలో పాపవినాశనం మార్గంలో జపాలి తీర్థంలో కొలువైన ఆంజనేయస్వామికి హనుమజ్జయంతిన టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు,టిటిడి అదనపు ఇఒ చిరుమామాళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ సురేంద్రతో కలసి టిటిడి తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ మహంతు సింధూర వస్త్రంతో ఛైర్మన్ నాయుడుని సత్కరించారు. జపాలి మహర్షి త్రేతాయుగంలో ఆకాశగంగలో స్నానం చేయడంతో హనుమంతుడు ప్రత్యక్షమై వరాలిచ్చారని,అనంతరం ఇక్కడ జాపాలి తీర్థంలో హనుమంతుని విగ్రహాన్ని ప్రతిష్టించారని తెలిపారు. ఇక్కడి స్వామివారిని భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. శ్రీవారి ఆలయానికి ఎదురుగాఉన్న బేడి ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి వేదమంత్రోచ్చరణలతో ప్రత్యేక అభిషేకాలుచేశారు. స్వయంగా టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఇఒ సతీమణి పాల్గొని పూజలు నిర్వహించారు. అర్చకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



# భజన సంప్రదాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## యువతను భక్తిమార్గం వైపు నడిపించేలా కార్యక్రమాలు: టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,మే 22 ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మమూలాలను పిల్లలకు తెలిపేలా, భజన సంప్రదాయాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్ళేలా కార్యక్రమాలు రూపొందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఎస్వీబిసి కార్యక్రమాలు తెలుగు, తమిళం, కన్నడం, హిందీ నాలుగు భాషల్లో వినూత్నంగా, సృజనాత్మక కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేసేలా కార్యాచరణ సిద్దంచేయాలన్నారు.టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఎస్వీబిసి ఒఎస్డి కె.పద్మావతి, వివిధ విభాగాల అధికారులతో యువతను భక్తిమార్గం వైపు నడిపించేలా,సనాతన ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం కల్పించేలా ఎస్వీబిసిలో కార్యక్రమాలు రూపొందించాలన్నారు. తిరుమల ప్రాముఖ్యత, వైష్ణవ సాంప్రదాయాలు, పచ్చదనం, దాససాహిత్యం,టిటిడి భక్తులకు అందిస్తున్న సేవలు, సనాతన హిందూ ధర్మమూలాలను పిల్లలకు తెలిసేలా చూడాలని ఇఒ ఆదేశించారు. టిటిడి ప్రచురించిన ప్రముఖ పుస్తకాల సారాంశాన్ని, స్ఫూర్తిదాయక కథలను నవతరానికి తెలియజేసేలా చూడాలన్నారు. యువతను, మధ్యవయస్కుల వారిని, వృద్ధులను ఆకట్టుకునేలా సరికొత్త కార్యక్రమాలను రూపొందించాలన్నారు. కార్యక్రమాల కల్పనలో నిపుణుల సలహాలను తీసుకోవాలని ఇఒ శ్యామలరావు సూచించారు.



# జూన్ 12నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకం

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు జూన్ 12వతేదీ గురువారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు.ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 14వతేదీ శనివారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్లైన్లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

# భక్తులందరికీ హనుమంతుని అనుగ్రహం కలగాలి

## టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వ రస్వామి దర్శనానికితిరుమలకు వస్తున్న భక్తులకు అందరికీ హనుమంతుని అనుగ్రహం కలగాలని, తిరుమల ఘాట్రోడ్డులో,నడకదారిలో స్వామివారి అభయంతోనే భక్తులు సురక్షితంగా ఉన్నారని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటి ఘాట్లోని 7వ మైలువద్ద ప్రసన్నాంజనేయస్వామి విగ్రహానికి ఆలయ అర్చకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం. 4 నుండి 6/2025-26, తేది: 17.05.2025
అనకాపల్లి (ఆర్&బి) డివిజన్లో రూ.17.09 లక్షలు మొత్తానికి 03 పనులకు ఆన్లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఆన్లైన్ బిడ్స్ జారీ కొరకు తేది: 26.05.2025 మ.3.00గం. నుండి 09.06.2025 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (R&B) అనకాపల్లి.
DIPR.NO. 16469/CL/ADVT/1/1/2022-23 తేది: 22.05.2025

## మాజీ మంత్రి పెద్దిరెడ్డికి హైకోర్టులో లభించని ఊరట

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి హైకోర్టులో బుగ్గమఠం భూముల విషయంలో ఊరట లభించలేదు. దేవాదాయశాఖ ఇచ్చిన నోటీసులపై ఏమైన అభ్యంతరాలు ఉంటే ఆ శాఖకు చెందిన అపిలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లాలని హైకోర్టు సూచించింది.

కాగా, తిరుపతికి సమీపంలోని ఎంఆర్ పల్లిలో ఉన్న బుగ్గమఠంకు చెందిన 3.88 ఎకరాల ప్రభుత్వ భూమిని వైసీపీ కీలక నేత పెద్ది రెడ్డి కబ్జా చేసినట్లు అధికారులు గుర్తించారు. అయితే, ఆ భూములను ఖాళీ చేయాలని పెద్ది రెడ్డికి దేవాదాయశాఖ నోటీసులు ఇచ్చింది. అయితే, బుగ్గమఠం భూముల విషయంలో దేవా దాయ శాఖ జోక్యం చేసుకోకుండా స్టే ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పెద్ది రెడ్డి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై విచారణ నిర్వహించిన హైకోర్టు.. దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులపై అభ్యంతరాలు ఉంటే ఆ శాఖకు సంబంధించిన ట్రిబ్యునల్‌కు వెళ్లాలని సూచించింది.

## జగన్‌కు ఎక్కడో భయం పట్టుకుంది: మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, మే 22, ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎక్కడో భయం పట్టుకుందని, వైఎస్ జగన్ మాట్లాడితే రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు సలహాలు ఇస్తారు అనుకుంటే ప్రభుత్వంపై ఆరోపణలు చేసేందుకే సరిపోతుంది.రాష్ట్రంలో వైసిపి పాలనలో ఆర్థిక విధ్వంశానికి పాల్పడ్డారని వారి పాలన చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకే ఇప్పుడు అప్పులు చేస్తున్నామని, ఏడాది పాలనలో చంద్రబాబు ఎంతో అప్పులు చేశారని ఎలా చెబుతారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. అప్పులు కట్టలేక వైసీపీ పాలనలో కేంద్ర పథకాలను నిలుపుదల చేస్తే ఆ అప్పులన్నీ ఇప్పుడు చెల్లించి ఎన్నో కేంద్ర పథకాలను కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గురువారం అనంతపు రంలో జరిగిన మీడియా సమావేశంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై చేసిన పలు ఆరోపణలపై స్పందించారు.

ఐదేళ్ల పాలనలో 10 లక్షల కోట్లకు పైగా అప్పు చేశారు అని,రూ. 3.5 లక్షల కోట్లు బిల్లులు పెండింగ్‌లో పెట్టారు అని,94 కేంద్ర ప్రభుత్వ పథకాలు వైసిపి పాలనలో నిలుపుదల చేశారని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రైతు ఉద్యమ గేయ రచయిత బొప్పన విజయకుమార్‌ది అరుదైన వ్యక్తిత్వం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక అధ్యక్షుడు, అమరావతి రైతు ఉద్యమ గేయ రచయిత, రేపటి కోసం సామాజిక సేవాసంస్థం వ్యవస్థాపకులు, విశ్రాంత పోలీసు అధికారి బొప్పన విజయ కుమార్ సంస్మరణ సభ మంగళగిరి ఇప్పటంరోడ్లో గల వరుణ్ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై జరిగింది. ఈ సభకు అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక కార్యదర్శి పి.వి. రమణ అధ్యక్షత వహించారు. సభలో పలు సాహిత్య, సాంస్కృతిక, రైతు, కళా రంగాల నాయకులు, విశ్రాంత పోలీసు అధికారులు పాల్గొని విజయకుమార్‌కి నివాళులు అర్పించారు. సిపియం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యమాలను అణచివేసే పోలీసు వృత్తిలో వున్నప్పటికీ ప్రజా ఉద్యమాలను ప్రోత్సహించే మానవీయ కోణం విజయకుమార్‌లో చూశానన్నారు. రాజధాని ఐక్య కార్యాచరణ సమితి బాధ్యులు పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ అమరావతి రైతు ఉద్యమంలో విజయ కుమార్ పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ప్రజానాట్యమండలి పూర్వ కార్యదర్శి కాళిదాసు మాట్లాడుతూ కళాకారులకు విజయకుమార్ అందించిన సహకారాన్ని చాలా ఆర్ద్రంగా చెప్పారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ మాట్లాడుతూ పత్రిక నిర్వహణలో తనకు ఎంతో స్వేచ్ఛనిచ్చేవారన్నారు. విజయకుమార్ రాసిన సంపాదకీయాలు ఎంతో స్ఫూర్తివంతంగా వుండి, మేధావుల్ని సైతం కదిలించాయన్నారు. పజానాట్యమండలి కార్యదర్శి అన్ కుమార్, అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షుడు పి.వి.మల్లికార్జునరావు, మంగళగిరి బుద్ధవిహార వ్యవస్థాపకుడు రేకా కృష్ణార్జునరావు తదితరులు పాల్గొని విజయకుమార్‌తో వున్న అను బంధాన్ని గుర్తు చేసుకున్నారు.



విజయకుమార్ కుమార్తెలు సునీలా శ్రీనివాసిని, నీలిమా దుర్గ మాట్లాడుతూ ఇంతమంది మేధావుల అభిమా నాన్ని సంపాదిం చుకున్న నాన్నకు కూతుర్లుగా పుట్టడం ఎంతో గర్వకారణం గా వుందన్నారు. ఈ సభలో ప్రజాగాయకులు పి.వి.రమణ, లెనీనా, రంగం రాజేష్, కంచర్ల కాశయ్య పాడిన పాటలు అందరి మనసుల్ని కదిలించాయి.

## ఘనంగా హానుమ జయంతి వేడుకలు



**శ్రీకాళహస్తి,మే 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని స్వామి గర్భగుడికి వెళ్లు వాకిళ్ళ మెట్ల వద్ద వెలసిన ఆంజనేయ స్వామి విగ్రహానికి వడమాల, తమలపాకుల మాలలతో ముస్తాబు చేసారు. కాగా ఆలయంలోని16కాళ్ళ మండపంలో వెలసిన హనుమాన్ విగ్రహం వద్ద అర్చకులు తులసీ సారథ్యంలో భారీ ఎత్తున పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు.

**అక్కుర్తి ఆలయంలో రథోత్సవం:** శ్రీకాళహస్తికి సమీపంలోని అక్కుర్తి గ్రామంలో వెలసిన అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు,రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ జూలుగంటి మురళీగుప్తా దంపతుల సారథ్యంలో సువర్చల సమేత ఆంజనేయస్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. రాత్రి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ మురళీ గుప్తా పేదలకు సహాపంక్తి భోజనాలు ఏర్పాటు చేసారు. రథోత్సవంలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనందకుమార్ బిజెపికి చెందిన మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఊరేగింపు:** హనుమజ్జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి హనుమాన్ చిత్రపటాన్ని ఊరేగించారు. ఊరేగింపు పట్టణ ప్రధాన వీధుల్లో సాగింది. భక్తులు విశేష హారతులందించారు.

## అమరావతికి మొదటి విరాళం

**శ్రీకాళహస్తి,మే 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకాళహస్తి నుంచి విరాళాలను సేకరించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం ఎంఎల్‌ఏ పిలుపు మేరకు తెలుగుదేశం నాయకుడు పోలూరు శ్రీనివాసులురెడ్డి విరాళాన్ని అందించారు.అమరావతి నిర్మాణంలో ప్రతి కార్యకర్తల భాగస్వాములు కావాలని మినీమహానాడు సందర్భంగా సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.దాంతో శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో శ్రీనివాసులు రెడ్డి రూ.10వేలు విరాళాన్ని సుధీర్‌రెడ్డికి అప్పగించారు.వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త తనకు తోచిన విధంగా విరాళాన్ని అందించి సహకరించాలని కోరారు.శ్రీకాళహస్తి నుంచి ప్రారంభమైన విరాళాల సేకరణలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావాలని సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ప్రతి సహకరిస్తే రాజధాని నిర్మాణం కష్టసాధ్యం కాదని రాజధాని నిర్మాణంలో తన నియోజకవర్గం కీలకం కావాలని తన జన్మదిన సంబరాల సందర్భంగా కార్యకర్తలు, ద్వితీయశ్రేణి నాయకులకు పిలుపు నిచ్చారు.



సుధీర్‌రెడ్డికి విరాళం అందిస్తున్న పోలూరు శ్రీనివాసులురెడ్డి

## మహానాడు ఏర్పాట్లపై నేతల భేటీ

**నెల్లూరు రూరల్, మే 22, ప్రభాతవార్త:** ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించనున్న మహానాడు ఏర్పాట్లపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సమన్వయ కమిటీ కోకన్వీనర్ పల్లా శ్రీనివాస్, కమిటీ సభ్యులు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి , ఏపీ మార్‌టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎంఎల్‌ఏ అమర్నాథ్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కడపలోని శ్రీనివాస్ రెడ్డి నివాసంలో భేటీ అయిన నేతలు ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వసతులు కల్పనపై మాట్లాడారు. మరో నాలుగు రోజులే ఉన్నందున ఏర్పాట్లు వేగంగా చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కనివిని ఎరుగని రీతిలో మహానాడు జరగాలని, ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోవాలన్నారు. భేటీలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## 2047నాటికి 2 ట్రిలియన్‌లకు రాష్ట్ర ఎకానమీ

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్




**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సర్క్యులర్ ఎకానమి2047 నాటికి 2 ట్రిలియన్‌లకు చేరుకోవడం ఖాయమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు 2030 నాటికే రూ. 4వేల కోట్లకు పైగా ఆదాయం పొందేలా ప్రణాళికలు సిద్ధం చేసి ఇప్పటికే ఆచరణలో పెట్టామన్నారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జీరో వేస్ట్ పై సర్క్యులర్ ఎకానమి థీమ్ తో విజయవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో రెండు రోజుల వర్క్ షాప్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ దేశంలోనే సర్క్యులర్ ఎకానమిలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపటానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో దూసుకుపోతుందని అన్నారు. దేశంలోనే వేస్ట్ మేనేజ్ మెంట్‌లో భాగంగా సర్క్యులర్ ఎకానమి పై ఒక విధానం రూపొందించిన మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శాంగా నిలిచిందన్నారు. రాబోయే ఆరు నెలల్లో రోడ్ మ్యాప్ సిద్ధం చేసి సర్క్యులర్ ఎకానమిని అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని హామి ఇచ్చారు. రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ ఏర్పాటుతో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. అందుకనే మన ముఖ్యమంత్రి జీరో వేస్ట్ పై దృష్టి సారించి అద్భుత ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారని వివరించారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే చెత్త నుండి సంపద సృష్టిస్తున్నామని తెలిపారు. ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. అనంత రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ తో అభివృద్ధి సాధిస్తాం అని విజన్ తో గుర్తించి ఉమ్మడి ఏపీలో బీజం నాటిన విధంగానే జీరో వేస్ట్ పై సర్క్యులర్ ఎకానమి పై ముందుగానే విజన్ తో అడుగులు వేశారని, అది ఇప్పుడు మొక్కై ఎదుగుతుందని, త్వరలోనే ఫలితాలు అందుకుంటామన్నారు. ఏపీపీసీబీ ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వ్యర్థాలను పునర్ వినియోగంలోనికి తీసుకవచ్చి ఆర్థికరంగాన్ని పరిపుష్టం చేసేందుకు అందరి సూచనలు, సలహాలను, కార్యాచరణ రూపొందించి నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ శరవణన్, గౌతమ్ మెహ్రా, బీఎస్ఎస్ ప్రసాద్, ఏపీఈఎంసీ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, వరలక్ష్మీ, సంజయ్ మెహతా, మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, స్టాక్ హోల్డర్స్, పరిశోధన సంస్థల ప్రతినిధులు, వేస్ట్ రీసైక్లర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఏపీపీసీబీ ప్రధాన కార్యాలయ అధికారులు , జోనల్ మరియు రీజనల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెలరోజుల పాటు యోగాంధ్ర: కలెక్టర్ జి.లక్ష్మీశ

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో కనీసం రెండుకోట్ల మందికి యోగాలో ప్రవేశం లక్ష్యంతో మే 21 నుంచి జూన్ 21వరకు యోగాంధ్ర ప్రచార కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విజయవాడలోని బీఆర్‌టీఎస్ రోడ్డులో రోజూ ఉదయం 5.30 గంటల నుంచి 7.30 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా గురువారం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బీఆర్‌టీఎస్ రోడ్డు( సత్యనారాయణపురం పాత రైల్వేట్రాక్) వద్ద ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం జరిగింది. ఇందులో కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొని యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మనిషి జీవన నాణ్యతను పెంచేందుకు, శ్రేయస్సుకు యోగా గొప్ప మార్గమన్నారు.



విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డుపై యోగముద్రలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ తదితరులు

ట్రైనర్లు, పౌరుల రిజిస్ట్రేషన్‌కు ఏర్పాటు చేస్తున్నామని, ఈ నెల రోజుల పాటు యోగాసనాల అభ్యాసనతో పాటు ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కార్, ప్రాణాయామ ప్రదర్శన, గ్రూప్ యోగా, ఆర్టిస్టిక్ యోగా ఇలా వివిధ విభాగాల్లో పోటీలు కూడా నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో జరిగే కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జీవితాంతం యోగాను ఆచరిస్తూ, ఆచరింపజేస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలని, ప్రతిఒక్కరూ మరో ముగ్గురిని యోగాచరణ దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.

## దోపిడీ దొంగల ముఠా అరెస్ట్

### కోటి రూపాయలు విలువైన బంగారు, వెండి, నగదు స్వాధీనం



దోపిడి దొంగలు నుంచి స్వాధీనం చేసుకున్న బంగారునగలను చూపుతున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

**రాజంపేట అర్బన్, మే22 ప్రభాతవార్త:** తాళం వేసిన ఇల్లే టార్గెట్గా చేసుకొని దోపిడీలకు పాల్పడే దొంగలు ముఠాను అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో 153 పైగా దొంగతనాలు చేసిన ఈ ముఠాను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గురువారం అదుపులోకి తీసుకొని హాజరు పరిచినట్లు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా ఎర్రగడ్డ కాలనీ నివాసముంటున్న తోట శివ కుమార్, అలియాస్ శివ భవాని, చిత్తూరు జిల్లా మోరవారిపల్లెకు చెంది నజెట్టి సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు, రైల్వే కోడూరు మండలం మాధవరం పోడుకు చెందినసూరేపల్లి వెంకటేష్ అలియాస్ వెంకిలను రాజంపేట మండలం ఊట్కూరు సమీపంలోని సంజీవరాయ స్వామి ఆలయం వద్ద అరెస్ట్ చేసినట్టు తెలిపారు. స్నేహితుల నుంచి రికవరీ చేసిన చోరి సొత్తు మొత్తం విలువ సుమారు రూ.1 కోటి రూపాయలు. ఇంకా మిగతా బంగారాన్ని ఫైనాన్స్ కంపెనీ వద్ద, ఇతర వ్యక్తుల వద్ద రికవరీ చేయాల్సి ఉందని తెలిపారు.సుమారు కోటి రూపాయలు విలువ చేసే 961 గ్రాములు బంగారు ఆభరణాలు, 3 కేజీలు వెండి వస్తువులు, 1 లక్షా 40 వేల రూపాయల నగదు, 2 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సమావేశంలో రాజంపేట ఎస్పి రామ్నాథ్ హెగ్డే, రాయచోటి సిఐ చంద్రశేఖర్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ ఎంపి గోరంట్ల మాధవ్, సాకే చంద్ర

**అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ భోయ గిరిజమ్మ హక్కులను కాలరాసేలా వ్యవహరించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై చర్యలు తసీఉకోవాలని మాజీ ఎంపి గోరంట్ల మాధవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్‌తోకలిసి టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ కార్యాలయంలోని జడ్పి చైర్మన్ ఛాంబర్‌లోకి ఎమ్మెల్యేలు సురేంద్ర బాబు, ఎంఎస్.రాజు, దగ్గుపాటి ప్రసాద్‌లు వెళ్లి జడ్పి చైర్మన్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని విమర్శించారు.

అదే విధంగా జడ్పి సిఇఒను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరిస్తూ జిల్లా సర్వ సభ్య సమావేశాన్ని ఆటంక పరిచేలా గందరగోళం సృష్టించారని విమ ర్శించారు. జడ్పి చైర్మన్ తన ఛాంబర్‌లో తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఫోటో పెట్టుకోవడం హక్కు అని, ఆ హక్కును కాలరాసేలా ఎమ్మెల్యేలు వ్యవ హరించారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలు వురు యువజన విభాగం నేతలు పాల్గొన్నారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న గోరంట్ల మాధవ్, సాకే చంద్ర

## రూ25.లకే రైలులో దేశం మొత్తం చుట్టేయొచ్చు.. యువతకు మాత్రమే!

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రూ25. లకే రైలులో దేశం మొత్తం చుట్టెయొచ్చు ఇది ఆశ్చర్యంగా అన్పించినా అసాధ్యమైతే కాదు, భారతదేశం భిన్న సంస్కృతులకు ప్రకృతి అందాలకు చారిత్రక ప్రదేశాలకు.. ఆధ్యాత్మిక ప్రాంతాలకు నెలవు. అలాంటి దేశాన్ని చుట్టేయాలనే కోరిక ప్రతి ఒక్కరిలో ఉంటుంది.ఇది అర్థవంతమై ఆశ అయినా అర్థం(డబ్బు)తో ముడిపడటంతో కొందరు నిరాశపడతారు.అలాంటి వారి కోసం జాగృతి యాత్ర పేరుతో ప్రత్యేక రైలును కేంద్రం తీసుకువచ్చింది. 2008 నుంచి ఈ రైలు నడుస్తోంది. ఈ రైలు గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఈ రైలు ప్రధాన ఉద్దేశ్యం వ్యాపారం ద్వారా భారతదేశ నిర్మాణం. ఈ రైలులో ప్రయాణించడం ద్వారా యువత పారిశ్రామికవేత్తలుగా మారడానికి అవసరమైన నైపుణ్యాలు అలాగే స్ఫూర్తిని పొందవచ్చు. ఈ రైలు ప్రయాణంతో పాటు జ్ఞానాన్ని సైతం పెంచుకోవచ్చు. ఈ రైలు ఏడాదికి ఒక్కసారి మాత్రమే నడుస్తుంది. ఈ రైలు ప్రయాణానికి 500 మంది ప్రయాణికులను మాత్రమే అనుమతిస్తారు. ఇక ఈ రైలు ప్రయాణంలో యువతకు పారిశ్రామికవేత్తలకు సంబంధించిన మెళకువలు నేర్పిస్తారు.కేవలం 15 రోజుల్లో ఈ రైలు సుమారు 8000 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఈ రైలు ఢిల్లీ నుండి ప్రారంభమవుతుంది. మొదటి స్టాప్ అహ్మదాబాద్.. ఆ తర్వాత ముంబై, బెంగళూరు మీదుగా మధురై చేరుకుంటుంది. అక్కడి నుండి ఒడిశాలోకి ప్రవేశించి.. మధ్య భారతదేశం ద్వారా తిరిగి ఢిల్లీకి చేరుకుంటుంది. అయితే అందుకోసం ముందుగానే పేరు నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకోవాలి. ఈ రైలులో ప్రయాణిం చడానికి వయస్సు 21 నుండి 27సంవత్సరాల మధ్య మాత్రమే ఉండాలి. ఈ ఏడాది ఈ యాత్ర నవంబర్ 7వ తేదీన ప్రారంభమై నవంబర్ 22వతేదీతో ముగుస్తుంది. సీటును బుక్ చేసుకోవడానికి జాగృతి యాత్ర అనే వెబ్‌సైట్‌ను సందర్శించి పేరు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈ యాత్ర కోసం అక్టోబర్ 15వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చు. అర్హులు అయితే.. కేవలం రూ.25 మాత్రమే టికెట్ ధర చెల్లించాల్సి ఉంటుంది.

## ఎండియు ఆపరేటర్లకు కూటమి వెన్నుపోటు

### తిరుపతిలో వినూత్న రీతిలో ఆందోళనలు

### మే 20వ తేది చీకటి రోజు

### రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్ కుమార్

**తిరుపతి కలెక్టరేట్, మే 22 ప్రభాతవార్త:** ఏపీ సివిల్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ చేసిన ప్రకటన రాష్ట్ర వ్యాప్తంగా దుమారం లేపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9260 మంది ఎండీయూ ఆపరేటర్లకు 9260 మంది హెల్పర్లకు పేదలకు చరిత్రలో మే 20వ తేది చీకటి రోజు అని ఎండీయూ ఆపరేటర్ల రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా తిరుపతిలో వినూత్న రీతిలో అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ గతంలో రేషన్ షాపు డీలర్ల దందా చేస్తున్న నేపథ్యంలో నిత్యావసర సరుకులను ప్రజల ఇంటివద్దకే తీసుకునే వెళ్ళే ప్రయత్నం చేయడంతో పాటు ప్రజల వద్దకే పాలన అందించిన ఘనంగా ఆ ప్రభుత్వానికే చెందుతుందన్నారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు,డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, సివిల్ సప్లై మంత్రి మనోహార్ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ ప్రజలను నట్టేట ముంచుతున్నారని బాధపడ్డారు.18 వేల మంది కుటుంబాలు రోడ్డుపాలు చేశారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎండీయూ డీలర్లను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా ఈ వ్యవస్థను యథావిధిగా కొనసాగించాలని కూటమి ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీయూ జిల్లా, రాష్ట్ర నాయకులు, ఆపరేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హానుమజ్జయంతి వేళ తిరుమలలో నమాజ్ దుమారం!

### సంఘటనాస్థలిని పరిశీలించిన ఎస్పీ హార్షవర్ధన్‌రాజు

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో వరుస వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా గురువారం మద్యాహ్నం ఓ ట్యాక్సీడ్రైవర్ ముస్లిం కావడంతో ప్రార్థనను ( నమాజ్‌ను )కల్యాణవేదిక సమీపంలోని పార్కింగ్‌స్థలంలో చేయడంతో పెద్ద దుమారం రేపుతోంది. ఆ డ్రైవర్ నమాజ్‌ను కొందరు భక్తులు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేయడంతో సంచలనం కలిగించింది. గురువారం ఉదయం తమిళనాడుకు చెందిన కొందరు భక్తులు హనుమజ్జయంతిన శ్రీవారి దర్శనం కోసం ఓ కారును అద్దెకు తీసుకున్నారు. ఆ కారుడ్రైవర్ ముస్లిం కావడంతో మధ్యాహ్నం కల్యాణవేదిక పార్కింగ్‌లోనే నమాజ్ చేశారు. ఇదీ టిటిడి నిబంధనలకు విరుద్ధం. దీన్ని కొందరు భక్తులు చిత్రీకరించడంతో వివాదాస్పదంగా మారింది. పవిత్రమైన తిరుమలలో హనుమజ్జయంతిన నమాజ్ చేయడం, చివరకు ఆ వ్యక్తి తిరుమలను వదలి తిరుపతికి దిగేశాడు. దర్శనం ముగించుకుని వచ్చిన భక్తులకు కారు డ్రైవర్ అందుబాటులోకి లేకపోవడంతో జరిగిన ఘటన తెలిసింది. దీనిపై సాయంత్రం తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, సిఐ విజయకుమార్ ,విఎస్ఒ సురేంద్రతో కలసి విచారణ చేశారు. అయితే డ్రైవర్ పరారవడంతో సిసికెమెరాల పుటేజీ పరిశీలించి అతనిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు.



## వైభవంగా హానుమజ్జయంతి ప్రత్యేక పూజలు

**ఇంద్రకీలాద్రి, మే 22, ప్రభాతవార్త:** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో గురువారం హనుమజ్జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ క్షేత్రపాలకుడైన పవన సుతునికి తమలపాకు పూజ, వడమాల పూజ జరిపి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. దుర్గమ్మ వారి ఆలయ ప్రాంగణంలో వున్న హనుమంతునితో పాటు ఆలయ ఘాట్‌రోడ్డులో వేంచేసియున్న శ్రీరామబంటుకు ఈ పూజాదికాలు నిర్వహించారు.

**వేదోక్తంగా పూర్ణాహుతి:** దుర్గమ్మ ఆలయంలో గురువారం రుద్ర సహిత మన్యు సూక్త హోమం జరుగగా, ఇఒ వికె శీనానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణాహుతులు సమర్పించారు.

**అపురూపం హానుమజ్జయంతి:** గురువారం నాడు హనుమజ్జయంతి వేడుకలను పూర్ణానందం పేట శ్రీ కోదండ రామస్వామి మరియు దాసాంజనేయ స్వామివార్ల దేవస్థానంలో వేడుకగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గోపీ, రమణ, నారాయణలు వేదమంత్రాలను పఠిస్తూ తమలపాకు అర్చన, వడమాల సమర్పణ, వెన్నతో అలంకారం చేసి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

23-5Pg5f.qxd:23-5Pg5f.qxd 1/1/02 5:49 AM Page 1



# ఇడి అన్ని హద్దులు దాటేసింది!

## టాస్‌మాక్‌పై దాడి కేసులో 'సుప్రీం' చీవాట్లు



**న్యూఢిల్లీ, మే 22:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అన్ని హద్దులు దాటుతోందని సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అంతేకాకుండా తమిళనాడు టాస్మాక్ లిక్కర్ కేసు దర్యాప్తునకు సంబంధించి మొత్తం దర్యాప్తుపై స్టే విధిస్తూ ఆదేశాలిచ్చింది. చీఫ్‌జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్‌లోకూడిన బెంచ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థపై భారీ ఎత్తున దాడులకు దిగడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తంచేసింది. తమిళనాడు ప్రభుత్వం దాఖలుచేసిన పిటిషన్లపై ఇడికి సుప్రీం నోటీసులు జారీచేసింది. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ ఇడి దాడులను సవాల్‌చేస్తూ పిటిషన్లు దాఖలు చేసింది. దీనితో సుప్రీం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వేసవి సెలవుల అనంతరం ఈ పిటిషన్లు విచారిస్తామని, ఈలోపు ఇడి తన వివరణ ఇవ్వాలంటూ సీరియస్ అయింది.

లౌకిక నిర్మాణక్రమాన్ని ఇడి చర్యలు అధిగమించి ఉల్లంఘించాయని టాస్‌మాక్‌పై దర్యాప్తు ఇక్కడితో నిలిపివేయాలని ఆదేశించింది. మీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అన్ని హద్దులు దాటింది. ఒక కార్పొరేషన్‌పై ఈ దర్యాప్తు ఎలా చేస్తారు. దేశ లౌకిక క్రమాన్ని మీరు ఉద్దేశ్యపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారని బెంచ్‌పై న్యాయమూర్తులు అదనపు సొలిసిటర్‌జనరల్ ఎస్‌విరాజునుద్దేశించి వ్యాఖ్యలుచేసారు. ఎఎస్‌జి బెంచ్ ఆదేశాలను వ్యతిరేకించారు. సుమారు 1000 కోట్లరూపాయలమేర అవినీతి జరిగిందని, ఇడి తన హద్దులను ఎక్కడా అతిక్రమించలేదని, ఈకేసులో కూడా అతిక్రమించలేదన్నారు. సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబాల్, అమిత్ ఆనంద్ తివారిల వాదనలను కూడా బెంచ్ పరిగణనలోనికి తీసుకుంది. ఇడి సుమారు 40ఎఫ్ఐఆర్‌లు ఈకేసుల్లో దాఖలుచేసిందని, 2014నుంచి జారీ అయిన లిక్కర్‌షాప్ లైసెన్సులకు సంబంధించి ఇడి రంగప్రవేశంచేసిందన్నారు. టాస్‌మాక్ కేంద్ర కార్యాలయంపై దాడిచేయడం ఎండిని కస్టడీలోకి తీసుకోవడం వంటివి రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని సీనియర్ న్యాయవాదులు చెప్పారు. రాష్ట్ర అధీనంలోని టాస్‌మాక్‌పై మీరెలా దాడిచేస్తారని ప్రశ్నించారు.

మాజీ అటార్నిజనరల్ ముకుల్ రోహత్గి రాష్ట్రం తరపున వాదనలు వినిపించారు. టాస్‌మాక్ అధికారుల ఫోన్లకు సంబంధించి క్లోనింగ్‌చేసిన కాపీలను కూడా తీసుకున్నదని, వారి గోప్యతను ఉల్లంఘించి కోర్టు మార్గదర్శకాలు సైతం బేఖాతరుచేసిందని స్పష్టంచేసారు. అయితే మద్రాసు హైకోర్టు గత ఏప్రిల్‌నెలలో ఇచ్చిన ఉత్తర్వులప్రకారం ఇడి దాడులుచేసిందని వాదించారు.

హైకోర్టు బెంచ్ టాస్‌మాక్‌పై వచ్చిన ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయని, మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో ఈ కేసు దర్యాప్తు చేయాల్సి ఉందని వాదించారు. అంతకుముందు ఇడి భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, రూ.1000 కోట్లు అక్రమ లావాదేవీలు జరిగాయని, బ్రూవరీలు, బాట్లింగ్ యూనిట్లు సాయంతో లెక్కలు తేలని నగదును దారి మళ్లించారని, అలాగే కాంట్రాక్టులు దక్కించుకోడంకోసం కిక్‌బ్యాక్స్ పెద్దమొత్తంలో అందాయని టాస్‌మాక్‌నుంచి మరింతగా ఆర్డర్లు పొందేందుకు వీలుగా ముడుపులు ముట్టచెప్పారన్నారు.

# ఉత్తరాదిలో వడగండ్ల వాన



## ఢిల్లీలో భారీ వర్షాలకు ఇద్దరు మృతి, 11 మందికి గాయాలు

### విమానంలో కుదుపులతో ఇండిగో అత్యవసర ల్యాండింగ్

**న్యూఢిల్లీ, మే 22:** ఉత్తరాదిరాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారడంవల్ల ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో బలమైన గాలులతోకూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ఈ క్రమంలోనే ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న ఓ ఇండిగో విమానం గాల్లో ఉండగా తీవ్ర కుదుపులకు లోనైంది. ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురై కేకలు వేశారు. వెంటనే పైలట్ ఎమర్జెన్సీ ప్రకటించి, సురక్షితంగా ల్యాండ్ చేశారు. కానీ, వడగండ్ల ధాటికి విమానం ముందు భాగం దెబ్బతింది. ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు బయలుదేరిన ఇండిగో విమానంలో 220మందికిపైగా ప్రయాణికులు ఉన్నారు. మధ్యలో ప్రతికూల వాతావరణం కావడం వల్ల ఒక్కసారిగా విమానం తీవ్ర కుదుపులకు లోనయ్యింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళలతో అరుపులు, కేకలు వేస్తూ గట్టిగా సీట్లను పట్టుకున్నారు. వెంటనే ఎమర్జెన్సీ ప్రకటించిన పైలట్, శ్రీనగర్ ఎటిసికి సమాచారం ఇచ్చారు. దీంతో విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేందుకు చర్యలు చేపట్టారు. చివరకు విమానం సజావుగా దిగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కానీ, విమానం ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు శ్రీనగర్‌లో విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారి తెలిపారు. దీనిపై ఇండిగో ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. పైలట్, క్యాబిన్ సిబ్బంది ప్రోటోకాల్‌ను అనుసరించి విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు పేర్కొంది. మరోవైపు వర్ష బీభత్సానికి ఢిల్లీలో అనేక ప్రాంతాల్లో చెట్లు, హోర్డింగ్‌లు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగింది.

చెట్లు, విద్యుత్ స్తంభం మీద పడటంతో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మృతిచెందగా 11 మందికి గాయపడ్డారు. లోధిరోడ్ ఫైవంతెన సమీపంలో ట్రైసైకిల్‌పై వెళుతున్న దివ్యాంగుడిపై విద్యుత్ స్తంభం పడటంవల్ల అక్కడికక్కడే మృతిచెందాడు. గోకుల్‌పురి ప్రాంతంలో చెట్టు పడటం వల్ల ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ముఖర్జీనగర్ సమీపంలో పాదాచారుల వంతెనకు సంబంధించిన ఓ భాగం ఊడిపడటంతో ఆరుగురు గాయపడ్డారు.

మంగోల్‌పురి ప్రాంతంలో ఓభవంతిలోని బాల్కనీ పడటంతో నలుగురు గాయపడ్డారు. ఢిల్లీ-నోయిడా, ఢిల్లీ-గజియా బాద్, ఢిల్లీ-గురుగ్రామ్ రహదారులపై చెట్లు పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. బలమైన గాలులధాటికి ట్రాక్‌లపై పలు వస్తువులు పడటంతో మెట్రో రైళ్ల సేవలకు ఆటంకం కలిగింది. ఢిల్లీతో పాటు శివారు ప్రాంతాల్లో 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయని వాతావరణ శాఖ తెలిపింది.



## సల్మాన్‌నివాసంలోకి చొరబడేందుకు యత్నించిన ఇద్దరి అరెస్టు

**ముంబయి, మే 22:** బాలివుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌నివాసంలోప్రవేశించేందుకు ప్రయత్నించిన ఒకమహిళ మరో వ్యక్తిని ముంబయి పోలీసులు అరెస్టుచేసారు. బాంద్రా వెస్ట్‌లోని గెలాక్సీ అపార్టుమెంట్లలో ఉన్న సల్మాన్‌ఖాన్ నివాసంలోని వీరిద్దరు విడివిడిగా ప్రయత్నాలు చేసినట్లు తేలింది. నిందితులు 23 ఏళ్ల జితేంద్ర కుమార్, 32 ఏళ్ల ఇషాఛాబ్రాగా గుర్తించారు. సింగ్ ఛత్తీస్‌ఘర్‌కు చెందినవాడని ఖాన్ ఇంటిముందు ఉదయం 9.45 గంటలకు తచ్చాడుతూ కనిపించాడని పోలీసులు తెలిపారు. సల్మాన్ సెక్యూరిటీగా ఏర్పాటుచేసిన పోలీస్ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోవాలని హెచ్చరించాడు. అసహనంతో ఈ నిందితుడు తన మొబైల్‌ఫోన్‌ను నేలకేసి కొట్టినట్లు తెలుస్తోంది. తిరిగిసాయంత్రం గెలాక్సీ అపార్టుమెంట్‌లోకి అదే అపార్టుమెంట్‌లో నివసిస్తున్న ఒక వ్యక్తి కారులో వచ్చాడు. అయితే పోలీసులు మళ్లీ ఆతడిని నిలువరించారు. ఈసారి బాంద్రా పోలీ సులకు ఆతడిని అప్పగించారు. ఇంటరాగేషన్‌లో సింగ్ తాను సల్మాన్‌ను కలవాలని భావించానని, పోలీసులు అడ్డుకున్నారని, ఎలాగైనా కలిసేనెపంతోనే తాను భనంలోకి ప్రవేశించానని అన్నారు. ఆ తర్వాతరోజు ఇషా చాబ్రా అనే మహిళా ఇదేవిధంగా తెల్లవారుఝామున 3.30 గంటలకు ప్రయత్నించింది. అపార్టుమెంట్ లిఫ్ట్‌వరకూ రాగలిగిందని అక్కడ నిలిపివేసామన్నారు. అక్రమంగా ఇతరుల ఇళ్ల లోకి ప్రవేశించే ప్రయత్నం కింద వారిద్దరిని అరెస్టుచేసి కేసునమోదుచేసినట్లు తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ 14వ తేదీనుంచి కూడాసల్మాన్ ఖాన్ హైసెక్యూరిటీలో కొనసాగుతున్నారు. బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు సల్మాన్‌ఖాన్ గెలాక్సీ అపార్టుమెంట్లవద్ద కాల్పులుజరపడంతో సెక్యూరిటీ పెంచారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందినవారే ఈ పనిచేసారని అప్పట్లో పోలీసులు భావించారు. 2023లో ఎన్ఐఎ బిష్ణోయ్‌గ్యాంగ్ టార్గెట్‌చేసిన టాప్ పదిమందిలో ఖాన్ ఉన్నాడని వెల్లడించింది.

## జెవిష్ మ్యూజియంలో ఇద్దరు ఇజ్రాయెల్ ఎంబసీ సిబ్బందిపై కాల్పులు

**వాషింగ్టన్,మే 22:** వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయభార కార్యాలయంలో ఇద్దరు సిబ్బందిపై ఆగంతకులు కాల్పులు జరపడంతో వారు చనిపోయారు. జెవిష్ మ్యూజియంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్న సందర్భంగా ఈ కాల్పులు జరపడంతోపాటు ఆగంతకుడు పాలస్తీనాకు స్వేచ్ఛ నివ్వాలంటూ గట్టిగా అరిచినట్లు తేలింది. వెంటనే అప్రమత్తం అయిన సిబ్బంది ఆగంతకుడిని అరెస్టుచేసింది. ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి గిడియాన్ సార్ మృతులు యారోన్ లిసిన్‌స్కీ, సారా మిల్‌గ్రిమ్‌లుగా గుర్తించి టనట్లు తెలిపారు. లిషిన్‌స్కీ ఒక రీసెర్చి అసిస్టెంట్ అని మిల్‌గ్రిమ్ బృందాలను ఇజ్రాయల్‌కు పంపించడం, పర్యటనలకు ప్రణాళికలు వేస్తారని తెలిపారు. వాషింగ్టన్‌లోని జెవిష్ మ్యూజియంలో జరిగిన కార్యక్రమంనుంచి వెళ్లిపోతుండగా నలుగురు ఉన్న గ్రూప్‌వైపునకు దూసుకువచ్చి కాల్పులుజరిపాడని మెట్రోపాలిటన్ చీఫ్ పమేలా స్మిత్ చెప్పారు. చికాగోకు చెందిన ఎలియాస్



రోడ్రిగ్‌గా ఆగంతకుడిని గుర్తించారు. కాల్పులకు ముందు మ్యూజియం బయట తచ్చాడినట్లు పరిశీలనలో తేలింది. కాల్పులుజరిపిన వెంటనే ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెక్యూరిటీ ఆతడిని వెంటనే పట్టుకున్నదని పమేలాస్మిత్ చెప్పారు. పాలస్తీనాకు స్వేచ్ఛ ఇవ్వండి, స్వేచ్ఛను ఇవ్వండి అంటూ గట్టిగా అరిచాడన్నారు.

ప్రస్తుతం ఎలాంటి ముప్పు లేదని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం లేదన్నారు. ఈ దాడితో ఇజ్రాయెల్ దౌత్యకేంద్రానికి భద్రతను పెంచారు. విద్వేషం, విప్లవభావాలకు అమెరికాలో తావులేని ఈ దాడి సమాచారం తెలిసిన అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్‌మీడియాలోపేర్కొన్నారు. హోంల్యాండ్ సెక్యూరిటీకార్యదర్శి క్రిస్టి నియోమ్ వీరి మరణాలను ధృవీకరించారు. ఎఫ్‌బిఐ క్షేత్ర కార్యాలయానికి సమీపంలోనేజెవిష్ మ్యూజియం ఉందని, అక్కడ జరిగిన కార్యక్రమంలోనే ఈ కాల్పులు జరిపినట్లు తెలిపారు. అటార్నిజనరల్ పామ్ బోండి మాట్లాడుతూ తాను మాజీ జడ్జి జీయనైన్ పిర్రోతో కలిసి ఆకార్యక్రమంలోనే ఉన్నానని తెలిపారు. అమెరికాలో ఇజ్రాయెల్ రాయబారి డ్యానీ డానన్ మాట్లాడుతూ ఈ చర్యలు దుర్మార్గానికి పరాకాష్ట అని తెలిపారు. ఈ కాల్పులకు ప్రత్యేక కారణం అంటూ ఏదీ కనిపించలేదని పోలీసులు తెలిపారు. అయితే చనిపోయిన ఇద్దరిలో మహిళా ఇజ్రాయెల్ ఎంబసీలో పనిచేస్తున్న అమెరికా దేశస్తురాలని, పురుషుడు మాత్రం ఇజ్రాయెల్ దేశస్తుడని మాజీ రాయబారి మైక్ హెర్జోగ్ తెలిపారు.

## బ్రిక్స్‌బ్యాంకులో ఆఫ్రికాదేశం అల్జీరియాకు సభ్యత్వం!

**న్యూఢిల్లీ, మే 22:** ఆఫ్రికా ఖండంలో పెద్దదేశంగా ఉన్నఅల్జీరియా బ్రిక్స్‌బ్యాంకు న్యూడెవలెప్‌మెంట్ బ్యాంకులో సభ్యదేశంగాచేరింది. బ్రెజిల్, రష్యా, ఇండియా,చైనా, దక్షిణాఫ్రికాల కూటమితో ఏర్పాటయిన బ్రిక్స్‌బ్యాంకు చైనాలోని బీజింగ్ ప్రధాన కార్యాలయంగాపనిచేస్తోంది. 2015లో ఏర్పాటయిన ఈ బ్యాంకులో మరికొన్ని దేశాలకు సభ్యత్వం కల్పించాలని బ్రిక్స్ భావించింది. అంతర్జాతీయ ఆర్థిక వేదికగా మారుతున్న బ్రిక్స్ బ్యాంకు అంటే ఎన్డీబీకి అధ్యక్షురాలిగా దిల్మా రౌసెఫ్ కొనసాగుతున్నారు. అల్జీరియా సభ్యదేశంగా చేరేందుకు అవసరమైన డిపాజిట్లుచేసిందని ఆమెవివరించారు. ఉత్తర ఆఫ్రికా ఖండంలో ప్రధాన ఆర్థిక వ్యవస్థ కలిగిన అల్జీరియా ఇపుడు ఎన్డీబీలో భాగస్వామ్యదేశంగా మారిందన్నారు. అల్జీరియా ఆర్థిక మంత్రి అబ్దెల్‌కరీమ్ బౌజ్‌రెడ్ మాట్లాడుతూ ఎన్డీబీలో సభ్యత్వం పొందడం మంచి పరిణామం అన్నారు. అంతర్జాతీయ అభివృద్ధిలో ఇపుడుతాముసైతం కీలకంగా మారుతున్నట్లు ఆయన అన్నారు. వర్ధమాన మార్కెట్ ఆర్థికవ్యవస్థలు, అభివృద్ధిచెందుతున్న దేశాల్లో మౌలికవనరులు, ఆర్థికపరిష్కారాలను అందించేందుకు ఏర్పాటుచేసిన బ్యాంకులో తాము భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు.

## మోడీ 3.0 యేడాదిపూర్తి సందర్భంగా పాదయాత్రలు, మెగార్యాలీలు



**న్యూఢిల్లీ, మే 22:** ప్రధాని నరేంద్రమోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా బిజెపి పెద్దఎత్తున ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను రూపొందించింది. జూన్9వ తేదీతో ప్రధానిమోడీ బాధ్యతలుస్వీకరించి సంవత్సరం అవుతున్న సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో మెగార్యాలీలు, పాదయాత్రలు చేపట్టాలనినిర్ణయించింది. ఇందుకోసం అధికారపార్టీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులతో కమిటీలను ఏర్పాటుచేసి నిర్దిష్టమైన ప్రణాళికలు వేసింది. కేంద్ర మంత్రులు సుమారు 20నుంచి 25 కిలోమీటర్ల మేర ప్రతినిత్యం పాదయాత్రలుచేస్తారు. ప్రతి వారంలో రెండు రోజులు ఈ పాదయాత్రలుంటాయి. మంత్రులు తమతమపార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఈ పాదయాత్రలు నిర్వహిస్తారు. కొందరు సీనియర్ బిజెపి నాయకులు కూడా ఈ పాదయాత్రల్లో పాల్గొంటారు. అలాగేనరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి జూన్9వ తేదీనాటికి 11 ఏళ్లు పూర్తిచేసుకుంటారు.

దేశవ్యాప్తంగా ఈసందర్భాన్ని పురస్కరించుకుని ర్యాలీలు నిర్వహించాలని పార్టీ ఆదేశించింది. ప్రభుత్వ సంక్షేమపథకాలు, ఆపరేషన్ సింధూర్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రశిబిరాలను ధ్వంసంచేయడం ప్రధానిమోడీ తాజాగా ప్రకటించిన దేశవ్యాప్త కులగణన వంటివిప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. అలాగే జూన్9వ తేదీ ప్రధానిమోడీ జ్ఞాన భారతమ్ మిషన్‌ను ప్రారంభించనున్నారు. కోటికిపైగా ఉన్న పురాతన తాళపత్ర గ్రంధాలను డిజిటైజ్ చేయాలని నిర్ణయించారు.

## యూట్యూబర్ జ్యోతికి మరో 4రోజులు రిమాండ్

### భారత్‌లోని బ్లాకౌట్ వివరాలు పాక్‌కు చేరవేత

### ఒడిశాలోని పూరి, కోణార్క్ ఆలయాలు చిత్రించిన జ్యోతి



**న్యూఢిల్లీ,మే 22:** పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో సంబంధాలున్నట్లు ఎన్ఐఎ విచారణలో ఒప్పుకున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు హిసార్ జిల్లా కోర్టు మరో నాలుగు రోజుల రిమాండ్‌పొడిగించింది. ఆపరేషన్ సింధూర్ సమయంలోకూడా ఆమె ఐఎస్ఐతో టచ్‌లో ఉంటూ బ్లాకౌట్ వివరాలు అందించింది. ఐదు రోజులపాటు జ్యోతిని విచారించిన ఎన్ఐఎ అధికారులు ఆమెను నుంచి కీలక సమాచారం రాబట్టారు. అలాగే ఆమె సింగపూర్, బ్యాంకాక్ ట్రిప్‌లకు సాదికిచెందిన వెగో అనే ట్రావెల్ సంస్థ స్పాన్సర్‌చేసిందని దర్యాప్తులో తేలింది. మరోవైపు ఆమె పోలీసు కస్టడి ముగియగా జ్యోతిని హిసార్ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. జ్యోతిని మరికొన్నిరోజులు పోలీస్ కస్టడీకి ఇవ్వాలన్న పోలీసుల వాదనలను పరిగణనలోకి తీసుకున్న హిస్సార్ జిల్లా కోర్టు మరో 4 రోజుల పాటు ఆమెకు పోలీస్ రిమాండ్ విధించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో టచ్‌లో ఉన్న జ్యోతి భారత్‌లో బ్లాకౌట్ సమాచారాన్ని సైతం పాక్‌కు చేరవేసింది. భారత్‌పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నాలుగు రోజుల పాటు ఢిల్లీలోని పాక్ హైకమిషన్ సిబ్బంది ఎషాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ మల్హోత్రాను ఒక మంచి అసెట్‌గా వాడుకున్నట్లు తేలింది. మరోవైపు, జ్యోతి మల్హోత్రా కేసులో లాగినకొద్దీ డొంకకదులుతోంది. జ్యోతి ఒడిశాలోని పూరి ఆలయంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత కోణార్క్ ఆలయాన్నికూడా సందర్శించినట్లు పూరి క్రైమ్ బ్రాంచ్ ఐజీ సార్థక్ సడంగీ తెలిపారు. ఈమేరకు ఒడిశాకుచెందిన యూట్యూబర్ ప్రియాంకను విచారించగా వెలుగులోకి వచ్చిందన్నారు. ప్రియాంక జ్యోతిని పూరి, చిలికా, కోణార్క్‌కు తీసుకెళ్లానని ఒప్పుకుందని ఐజీ వెల్లడించారు. కాగా, వారి ఇద్దరు తీసిన వీడియో ఫుటేజీపై దర్యాప్తు కొనసాగుతోంది. దీంతో జ్యోతి ప్రియాంక మధ్య ఉన్న సంబంధం, జ్యోతి నుంచి ప్రియాంకకు ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు లభించాయా, వారు ట్రావెల్ టికెట్లు ఎలా కొనుగోలు చేశారు, వారికి మరెవరితోనైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వక్ఫ్‌సవరణ చట్టంపై సుప్రీం తీర్పు రిజర్వు

**న్యూఢిల్లీ, మే 22:** వక్ఫ్ సవరణ చట్టం2025ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంపై తీర్పును రిజర్వ్ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం కేంద్ర తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, పిటిషనర్ల తరపున న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీ వాదనలను మూడురోజుల పాటు విన్నది. అనంతరం తీర్పును సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం రిజర్వ్ చేస్తున్నట్లు గురువారం వెల్లడించింది. వాదనల సమయంలో కేంద్రప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని గట్టిగా సమర్థించింది ఆ చట్టాన్ని నిలిపివేయలేమని కోర్టుకు తెలిపింది. వక్ఫ్‌అనేది లౌకికభావన అని, ఇస్లాంలో భాగం కాదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కు ఉండదని అన్నారు. ప్రభుత్వానికి చెందిన ఆస్తిని వక్ఫ్‌గా ప్రకటిస్తే ప్రభుత్వం ఆ ఆస్తిని కాపాడుకోగలదని గతంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చెబుతోందని గుర్తుచేశారు. చట్టపరమైన, రాజ్యాంగ సూత్రాల నుంచి పూర్తిగా నిష్క్రమించిన చట్టంగా వక్ఫ్ చట్టాన్ని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వర్ణించారు. న్యాయరహిత ప్రక్రియ ద్వారా వక్ఫ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఒక మార్గమని అన్నారు. వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న ఆలోచనతోనే సవరణ చట్టంలో పలు నిబంధనలను రూపొందించారని ఆరోపించారు. ప్రస్తుతదశలో మూడుకీలక అంశాలపై మధ్యంతర ఉత్తర్వులు కోరారు. న్యాయస్థానాలు వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించిన వాటిని డీనోటిఫై చేసే అధికారం ,కేంద్ర వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ మండళ్ల కూర్పు, ప్రభుత్వ భూమిని వక్ఫ్ ఆస్తిగా పేర్కొనడంపై తలెత్తిన వివాదంలో కలెక్టర్ విచారణ జరిపితే దానిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించకపోవడం. పార్లమెంటు ఉభయ సభల ఆమోదం, ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సమ్మతితో వక్ఫ్ సవరణ చట్టం2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో 14 గంటలకుపైగా చర్చ జరిగింది. అనంతరం సవరణలవారీగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232మంది సభ్యులు ఓటేశారు. రాజ్యసభలో అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు.

## కేరళలో విజృంభిస్తున్న కరోనా!

### ఒక్కనెలలోనే 182 కేసులునమోదు

**తిరువనంతపురం, మే 22:** కరోనా మళ్లీ విజృంభిస్తోంది. కరోనా మహమ్మారి కేరళకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. రోజురోజుకు కోవిడ్ కేసులు పెరుగుతుండడంతో ఆ రాష్ట్ర అధికార యంత్రాంగం ఆందోళనకు గురవుతుంది. ఒక్క మే నెలలోనే కేరళలో 182 కోవిడ్ కేసులు నమోదయ్యాయని ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు. అత్యధికంగా కొట్టాయం జిల్లాలో 57 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఎర్నాకుళంలో 34, తిరువనంతపురంలో 30 కేసులు ఉన్నట్లు చెప్పారు. కేరళలో కొవిడ్ కేసుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత లక్షణాలతో బాధపడేవారు తప్పసరిగా మాస్క్ ధరించాలని వీణా జార్జ్ అన్నారు. మరోవైపు మహారాష్ట్రలో జనవరి నుంచి ఇప్పటివరకు నమోదైన కొవిడ్ కేసుల్లో ఇద్దరు మరణించినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. మరణించిన వారిలో ఒకరికి క్యాన్సర్ ఉన్నట్లు పేర్కొంది. జనవరి నుంచి మొత్తం 6,066 స్వాబ్ టెస్టులు చేయగా, 106 కేసులు పాజిటివ్ నిర్ధారణ అయ్యాయన్నారు.

వీరిలో 101 మంది ముంబయికి చెందిన వారు కాగా, మిగిలిన వారు పుణె, థానే, కొల్హాపూర్ చెందినవారుగా పేర్కొంది. ప్రస్తుతం రాష్ట్రంలో 52 కేసులు పాజిటివ్ కేసులు ఉన్నట్లు, వారిలో 16మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లుగా ఆరోగ్యశాఖ చెప్పింది. మే 19నాటికి దేశ వ్యాప్తంగా 257 కొవిడ్ కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

## జమ్ముకాశ్మీర్‌కు తక్షణమే రాష్ట్రహోదా కల్పించాలి

### ముఖ్యమంత్రిని కలిసిన టిఎంసి ప్రతినిధిబృందం



**శ్రీనగర్, మే 22:** జమ్ముకాశ్మీర్‌కు తక్షణమే రాష్ట్రహోదా కల్పించాలని తద్వారా స్థానిక ప్రభుత్వాలకు సాధికారత ఏర్పరిచినట్లవుతుందని తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ప్రతినిధి బృందం స్పష్టంచేసింది. టిఎంసికి చెందిన ఐదుగురు సభ్యులబృందం ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లాను కలిసి చర్చలు జరిపింది. జమ్ముకాశ్మీర్‌ప్రజల చిరకాల కాంక్ష రాష్ట్రహోదా సాధించుకోవడమేనని, తక్షణమే జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలనివారంతా అన్నారు. టిఎంసి రాజ్యసభ ఎంపి సాగరికాఘోష్ ముఖ్యమంత్రిని కలిసిన వివరాలను వెల్లడించారు. ఎన్నికైన ప్రజాప్రభుత్వానికి రాజ్యాంగ అధికారణల ప్రకారం స్వయంపాలిత అదికారాలు కల్పించాలని, అందుకు రాష్ట్రహోదా ఒక్కటే మార్గమని అన్నారు. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలన్న డిమాండ్‌కు టిఎంసి సంపూర్ణ మద్దతునిస్తుందని, కాశ్మీర్‌ప్రజల సంక్షేమం అభ్యున్నతి, అభివృద్ధిని కోరుకునే ప్రజలకు తక్షణమే రాష్ట్రహోదా ఉండాలని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లాతో 90 నిమిషాలపాటు చర్చలు జరిపినట్లు ఎంపి సాగరికా ఘోష్ తెలిపారు. ముఖ్యమంత్రితో అత్యంత సామరస్య వాతావరణంలో చర్చలుజరిగాయని, సరిహద్దుగ్రామాల్లోని ప్రజల సమస్యలపైనా చర్చించినట్లు తెలిపారు. పూంఛ్, రాజౌరి, యూరి జిల్లాలోని సరిహద్దుగ్రామాల ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారన్నారు. పాకిస్థాన్‌చేస్తున్న కాల్పులు, ప్రయోగిస్తున్న మోర్టార్లతో ఎన్నో ఇళ్లు ధ్వంసం అయ్యాయని పహల్గాం ఉగ్రదాడికంటే వీరి సమస్యలు మరింత ఎక్కువ ఉన్నట్లుగా కనిపిస్తోందని సాగరికా ఘోష్ తెలిపారు. సరిహద్దు గ్రామాలప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు కృషిచేయాలని వారుసూచించారు. వైద్యసాయం, పాఠశాలలు, కళాశాలలు పునర్నిర్మాణం, మృతులకుటుంబాలకు పరిహారంవంటివి అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరిధిలో శాయశక్తులా సాయంచేస్తున్నట్లు తెలిపారు. ఓమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఇందుకోసం తక్షణమే స్వయంసాధికారత సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిఎంసి ప్రతినిధిబృందం ముఖ్యమంత్రితో చర్చల అనంతరం సరిహద్దుల్లోని పూంఛ్ జిల్లాకు వెళ్లింది.

## అత్యంత శక్తిమంతమైన ఖండాంతర అణు క్షిపణిని పరీక్షించిన యుఎస్

**వాషింగ్టన్, మే 22:** అమెరికా అత్యంత శక్తిమంతమైన ఖండాంతర అణు క్షిపణి మినిట్ మ్యాన్-3ను పరీక్షించింది. ఓ పక్క అధ్యక్షుడు ట్రంప్ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థ గోల్డెన్‌డోమ్ నిర్మిస్తున్నట్లు ప్రకటించిన వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం విశేషం. కాలిఫోర్నియాలోని వాన్డెన్‌బెర్గ్ స్పేస్ బేస్‌లో ఈ పరీక్ష జరిగింది. ఈ క్షిపణి గంటలకు 15,000 వేగంతో.. 4,200 కిలోమీటర్లు ప్రయాణించింది. చివరికి మార్షల్ ఐల్యాండ్స్‌లోని అమెరికా స్పేస్ అండ్ మిసైల్ డిఫెన్స్ కమాండ్‌కు చెందిన బాలిస్టిక్ డిఫెన్స్ టెస్ట్ ప్రదేశానిరి చేరింది. ఈ పరీక్షపై అమెరికా గ్లోబల్ స్ట్రయిక్‌కమాండ్ జనరల్ థామస్ బుస్సెరీ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఈ ఐసిబిఎం పరీక్ష అమెరికా సన్నద్ధతకు, శక్తికి చిహ్నం' అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలకు.. ఈపరీక్ష ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. రొటీన్‌లో భాగంగానే ఇది జరిందనిచెప్పారు. మినిట్‌మ్యాన్-3లో అత్యంత శక్తిమంతమైన మార్క్-21 రీఎంట్రీ వెహికల్ ఉంటుంది. దీనిలో న్యూక్లియర్ పేలోడ్‌ను అమర్చవచ్చు. గతంలో పలుమార్లు దీని శక్తి సామర్థ్యాలను అమెరికా పరీక్షించింది. గతేడాది నవంబరులో ట్రంప్ విజయానికి ముందు కూడా ఒకసారి పరీక్షించారు. వాస్తవానికి మినిట్‌మ్యాన్ క్షిపణి 1970ల నాటిది. దీనిని సెంటెనిల్ సిస్టమ్‌తో భర్తీ చేయాలని అమెరికా భావిస్తోంది. కానీ, మినిట్‌మ్యాన్-3మాత్రం అమెరికా వాయుసేన అత్యంత నమ్మకమైన క్షిపణిగా భావిస్తోంది. భవిష్యత్తులో అమెరికా గగనతలంలోకి ఏ క్షపణీ ప్రవేశించకుండా, ఏ అణ్వాయుధమూ సమీపించకుండా 'గోల్డెన్ డోమ్' అనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థ నిర్మించేందుకు అగ్రరాజ్యం శ్రీకారం చుట్టింది.

## యానాద్రి కాలువ అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం..

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

ఎలమంచిలి, మే 22 ,ప్రభాతవార్త:
నియోజకవర్గం రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజవర్గంలోని నీటి సంఘాల రైతులతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నియోజకవర్గంలో భవిష్యత్తులో కొన్ని సంవత్సరాలు వరకు త్రాగునీరు సాగునీరు కాలవలు చెరువులు అభివృద్ధి కొరకు సంబంధించిన నీటి సంఘాలు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎలమంచిలి మున్సిపాలిటీ ప్రజల చిరకాల కోరికను యానాద్రి కాలువ అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వంతో నే సాధ్యమవుతుందని అన్నారు. గత ప్రభుత్వం యానాద్రి కాలువ అభివృద్ధి పనులు చేపడతామని చెప్పి అది కాగితాల వరకే పరిమితమైందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా అది తెలియజేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే రైతు సంఘం నాయకులకు తెలియజేశారు. నీటి సంఘాల సమావేశం రెండు నెలలకు ఒకసారి జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, నీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## నగరంలో వివాహితకు కరోనా కేసు నమోదు

విశాఖపట్నం, మే 22 ప్రభాతవార్త
నగరంలో కరోనా పాజిటివ్ కేసు నమోదయింది. మద్దిలపాలెంకు చెందిన ఓ వివాహితకు కరోనా పాజిటివ్‌గా వైద్యులు నిర్ధారించారు . ఓ వివాహిత భర్త పిల్లలతో కలిసి మద్దిలపాలెం పిఠాపురం కాలనీ లో గల ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఒక అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారు. అయితే ఆమెకు ఆరోగ్యం క్షీణించడంతో వైద్యులను సంప్రదించారు. అనుమానం వచ్చిన డాక్టర్లు ఆమెకు కరోనా పరీక్షలు చేయగా పాజిటివ్ నిర్ధారించారు. దీంతో అప్రమత్తమైన వైద్యులు ఆమెను తక్షణమే వైద్య సేవలు అందిస్తూ ఏకాంతంగా ఉంచేందుకు ఏర్పాటు చేశారు. దీంతో డిఎంహెచ్వో ప్రభుత్వం కూడా అప్రమత్తమయింది. ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆమెతో పాటు భర్త, పిల్లలకు ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేయించారు. వారం రోజుల పాటు హెూం క్వారంటైన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. ఆ ప్రాంతంలో చుట్టుపక్కల వారందరికీ కరోనా నిర్ధారణ పరీక్షలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

## డిప్యూటీ మేయర్ ఛాంబర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, మే 22, ప్రభాత వార్త :
జీవీఎంసీ లో ఇటీవల ఎన్నికైన దల్లి గోవింద రెడ్డి కి డిప్యూటీ మేయర్ ఛాంబర్ ను జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నుంచి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని , ప్రజలందరికీ సేవ మరింత ఎక్కువ చేసే ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ సందర్భంగా శాలువా వేసి , బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మేయర్, కూటమి పెద్దలు , జనసేన పార్టీ పెద్దలు, జనసైనికులు, అధిక సంఖ్యలో వీర మహిళలు పాల్గొన్నారు.

## 'ఒయాసిస్ జననీ యాత్ర'

(7వ పేజీ నుంచి తరువాయి)



ఈరోజు నర్సీపట్నం ఐదు రోడ్లు జంక్షన్ వద్ద ఈ శిబిరం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నర్సీపట్నంలో శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒయాసిస్ జననీ నిర్వాహకులు మాట్లాడుతూ క్యాంప్‌లో అందించబడే ఉచిత వైద్య సేవలు గురించి వివరించారు మహిళల కోసం ఏ.ఎం.హెచ్. పరీక్ష, హిమోగ్లోబిన్ పరీక్ష, పురుషుల కోసం వీర్య పరీక్ష, థైరాయిడ్ మార్కర్ పరీక్షలు, ఉచిత డాక్టర్ల కౌన్సిలింగ్ %ు% స్కానింగ్ సేవలు ఈ ప్రత్యేక శిబిరం ద్వారా ప్రజలకు సంతాన సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించడం, ప్రారంభ దశలలోనే చికిత్స అందించడమే లక్ష్యంగా ఉంది. గర్భధారణ సమస్యలతో బాధపడుతున్న దంపతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## అనకాపల్లి జిల్లాలో అంతర్జాతీయ సైబర్ ముఠా

(7వ పేజీ నుంచి తరువాయి)

రెండేళ్లుగా నిర్వహిస్తున్న ఫేక్ కాల్ సెంటర్, అంతర్జాతీయ ఇల్లీగల్ సైబర్ సిండికేట్ పై జిల్లా పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించి 33 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి గురువారం సాయంత్రం అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని భోగాపురం వద్ద చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని అందిన సమాచారం మేరకు జిల్లా పోలీసు బృందాలు రాంబిల్లి, ఎలమంచిలి, పరవాడ, కుమారపురం తదితర మూడు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి 30 పురుషులు, 3 మహిళలు వెరసి 33 మందిని అరెస్టు చేశారని తెలిపారు. అచ్యుతాపురం కేంద్రంగా గత రెండేళ్లుగా ఫేక్ కాల్ సెంటర్ నిర్వహిస్తూ యూఎస్ సిటిజన్స్ ను టార్గెట్ చేస్తూ నెలకు రూ.15 నుంచి 20 కోట్ల రూపాయల వరకు ఆన్లైన్ లో మోసాలు చేస్తున్నారని అన్నారు. నార్త్ ఇండియన్స్ ను ఉద్యోగస్తులుగా నియమించుకుని ప్రతి ఉద్యోగికి అమెరికన్లతో ఏ విధంగా మాట్లాడాలో, ఎలా మోసగించాలో కూడా ట్రైనింగ్ ఇచ్చి ఆన్లైన్ మోసాలు చేస్తున్నారని అన్నారు. వీరికి ట్రైనింగ్ కోసం మిగిలిన రెండు భవనాలను వినియోగిస్తూ మరోక దానిలో రెసిడెన్స్ ఏర్పాటు నిర్వహిస్తున్నారని అన్నారు. మొదట ఫోన్ డైలర్స్ కొంతమంది మాయ మాటలతో మోసం చేయడం తర్వాత బ్యాంకర్ల స్థాయిలో మరి కొంతమంది ఫోరెన్ ట్రేడ్ సెంటర్ నిర్వాహకులు వలె మాట్లాడి భయభ్రాంతులకు గురుచేసి తదుపరి ఆన్లైన్ ద్వారా మనీ లాండరింగ్ చేస్తున్నారని అన్నారు. సదరు కంపెనీలో సుమారుగా 250 వరకు ఉద్యోగస్తులుగా ఉన్నట్లు అంచనా వేస్తున్నామని, ప్రాథమికంగా ఇద్దరు ఫ్లోర్ మేనేజర్లు సహా 33 మందిని అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నామని త్వరలోనే పూర్తి సమాచారాన్ని తెలియజేస్తామని అన్నారు. ఈ కేసు విషయంలో రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్, సీబీఐ, కేంద్ర ప్రభుత్వ బలగాలు పూర్తి సహకారాలు అందిస్తున్నాయని అన్నారు. త్వరలో ఇటువంటి కాల్ సెంటర్ లపై ఇంకా దాడులు నిర్వహించనున్నామని అన్నారు. ఈ సందర్భంగా పరవాడ సబ్ డివిజన్ టీమ్ ను అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఈ కేసు దర్యాప్తులో భాగం పంచుకున్న పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, అచ్యుతాపురం ఎస్.హెచ్.ఓ ఎన్.గణేష్, ఐ.టి కోర్ ఎస్సై సురేష్ బాబు, ఇతర జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు.

## యోగా డే ప్రధాన వేదిక వద్ద పక్కా ఏర్పాట్లు చేయాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

హెూటల్ వరకు ఫుడ్ అతిథులకు అనుగుణంగా ఎవరు ఎక్కడకు చేరుకోవాలో తెలియజేస్తూ నివేదికలు రూపొందించాలని, ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. కంపార్ట్మెంట్ ప్రకారం ఎవరు ఎక్కడికి చేరుకోవాలని, ఎవరి వాహనాలు ఏ ప్రాంతంలో పార్కింగ్ చేయాలి అనే అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో 2.50 లక్షల మంది భాగస్వాము అయ్యేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు.

**బీచ్ రోడ్డులోని కాళీమాత టెంపుల్ వద్ద ప్రధాన వేదిక..?**

జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ప్రధాన వేదిక కాళీమాత టెంపుల్ ముందుభాగంలో ఖరారు కానుందని జేసీ అన్నారు. అక్కడ ప్రధాని, గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులతో పాటు 15 వేల మంది ఆశీనులవుతారని పేర్కొన్నారు. అక్కడ నుంచి కొనసాగింపుగా పార్కు హోటల్ వరకు సుమారు 50 వేల మంది భాగస్వాములు అవుతారని వివరించారు. సాగర తీరం వెంబడి భీమిలి వరకు యోగాసనాల ప్రక్రియ ఉంటుందని, దానిలో భాగంగా అర కిలో మీటరు దూరం ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. పార్కు హోటల్ నుంచి తెన్నేటి పార్కు వరకు, తెన్నేటి పార్కు నుంచి కైలాసగిరి వరకు, కైలాసగిరి నుంచి రుషికొండ వరకు, రుషికొండ నుంచి తిమ్మాపురం వరకు, తిమ్మాపురం నుంచి భీమిలి వరకు ఒక్కో బృందం బాధ్యత వహించాలని, ప్రత్యేక కంపార్ట్మెంట్లు రూపొందించాలని సూచించారు. ఆయా ప్రాంతాలకు సమీపంలో పార్కింగ్ ప్రాంతాలను గుర్తించాలని, అక్కడ నుంచి కంపార్ట్మెంట్లకు సులభంగా చేరుకునేలా పక్కా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రతి బృందంలో ఎస్ఈ, జోనల్ కమిషనర్, తహశీల్దార్, 20 మంది వాలంటీర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందరూ సమన్వయంతో ప్రధాన వేదికతో పాటు ఇతర సాగరతీరంలో గుర్తించిన ప్రాంతాల్లో పక్కా ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేసీ కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, ప్రత్యేక ఉప కలెక్టర్లు సుధాసాగర్, మధుసూదన రావు, జీవీఎంసీ సీఈ, పలువురు జిల్లా స్థాయి అధికారులు, జోనల్ కమిషనర్లు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం పేలుళ్ల కుట్ర కేసులో నిందితుల పోలీసు కస్టడీకి అనుమతి

(7వ పేజీ నుంచి తరువాయి)

పోలీసులు, జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు (ఎన్ఐఏ) గుర్తిపెట్టారు. ఇప్పటికే ఒక ఖాతాలో రూ.42 లక్షల వరకూ ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఇంకేమైనా ఖాతాలున్నాయా? వాటిలో ఎంత మొత్తం నగదు ఉందనే వివరాలు సేకరిస్తున్నారు. సిరాజ్ సహా అతని కుటుంబ సభ్యుల ఖాతాల వివరాలు అందించాలని వివిధ బ్యాంకులను దర్యాప్తు అధికారులు కోరారు.ఇదిలా ఉండగా ఈ కేసులో నిందితులను వారం పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ విజయనగరం జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. పేలుళ్ల కుట్ర కేసులో నిందితుల సిరాజ్, సమీర్ ల్ను అరెస్టు చేసిన పోలీసులు లోతైన విచారణకు నిందితులను 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై వాదప్రతివాదనలు విన్న విజయనగరం జిల్లా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గురువారం తీర్పు వెలువరించారు. ప్రస్తుతం విశాఖ కేంద్ర కారాగారంలో ఉన్న నిందితులు సిరాజ్, సమీర్‌లను వారం రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించనున్నారు.

## ఎందుకు ఈ ప్రాంతానికి ఎమ్మెల్యే అయ్యానని సిగ్గు పడుతున్నా వివక్ష చూపకండి..

### ప్రజల ముందు దోషిగా నిలబడాల్సి వస్తుంది.. – జిల్లా మినీ మహానాడులో మాజీ మంత్రి "బండారు" ఆవేదన.!

నక్కపల్లి, మే 22, ప్రభాతవార్త :
ఎందుకు ఈ ప్రాంతానికి ఎమ్మెల్యే అయ్యానని సిగ్గు పడుతున్నానని, దయచేసి అభివృద్ధి పట్ల వివక్షత చూపకండి.. అలా చూపిస్తే ఒక మాజీ మంత్రిగా....మాడుగుల శాసనసభ్యులుగా నన్ను నమ్ముకున్న నియోజకవర్గ ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలని మాజీ మంత్రి, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అనకాపల్లి జిల్లా మినీ మహానాడు సభ వేదికపై తన ప్రసంగంలో ఆవేదన వ్యక్తం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం అడ్డ రోడ్డు కేంద్రంగా జరిగిన మినీ మహానాడు సభలో ఆయన మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గం బాగా వెనుకబడి ఉందని ఆ నియోజకవర్గాన్ని ఆదుకునే విషయంలో ఎందుకు వివక్షత చూపిస్తున్నారో అర్థం కావడం లేదని, అన్ని నియోజకవర్గాలకు సమానంగా నిధులు ఇవ్వాల్సింది పోయి మూడు కోట్లతో సరిపెట్టుకోమని చెప్పడం ఎంతవరకు భావ్యమని, ప్రజలకు ఏ విధంగా సమాధానం చెప్పాలని అన్నారు. మాడుగుల నియోజకవర్గానికి జాతీయ రహదారి లేదు ,అనుకున్న పరిశ్రమలు లేవు, ఇరిగేషన్ ప్రాజెక్టులు తప్ప ఎటువంటి అవకాశాలు లేవని, ఒక సరైన కళాశాల కూడా లేదని, నన్ను నమ్ముకుని 25 వేల మెజారిటీ ఇచ్చిన ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని ఆవేశంతో ఆయన మాట్లాడారు. ఎందుకు ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి ఎన్నికయ్యానని, సిగ్గుపడుతున్నానని, ప్రజల్లో తిరగలేకపోతున్నానని ,మీరే కాదు పండగ చేసుకోవడం మేము కూడా చేసుకోవాలని బండారు తన ప్రసంగంలో ఘాటుగా అన్నారు. షుగర్ ఫ్యాక్టరీల అభివృద్ధి విషయంలో ఎటువంటి అవకాశాలు లేవని, దాని విషయంలో ఆలోచించాలని, దయుంచి ఈ విషయాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలియచేయాలని ఆయన కోరారు. మాడుగుల నియోజకవర్గానికి నిధులు ఇవ్వమని చెప్పండి అడగడం మానేస్తామని ఆవేదనతో మాట్లాడారు. ఇదే పరిస్థితి చోడవరం నియోజకవర్గం కూడా కొనసాగుతుందని, ఆ రెండు నియోజకవర్గాలు ఏం పాపం చేశాయని అన్నారు. ఆయన మాట్లాడిన సమయంలో వేదికపై జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ,మిగతా పార్టీ నాయకత్వం ఉంది.

## ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లపై మంత్రి అనిత ఉన్నత స్థాయి సమీక్ష

(7వ పేజీ నుంచి తరువాయి)

పర్యటనకు సంబంధించిన భద్రత, లాజిస్టికల్ ఏర్పాట్లను ఆమె నిశితంగా పరిశీలించారు. యోగా దినోత్సవ వేడుకలకు సాధారణ ప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని అంచనా. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైనదని, అన్ని అధికారులు పూర్తి సమన్వయంతో, సమర్థతతో తమ విధులను నిర్వర్తించాలని, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. భద్రతా ఏర్పాట్లలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అనిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి పర్యటన విజయవంతం కావడానికి అన్ని విభాగాల అధికారులు సమిష్టిగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## గిరిజన సలహా మండలి ఏర్పాటు: ఛైర్పర్సన్ గా మంత్రి గుమ్మడి సంధ్యారాణి:

### సభ్యులుగా గిరిజన ప్రాంత ఎమ్మెల్యేలు: పాడేరు,అరకు వైసిపి ఎమ్మెల్యేలకు చోటు:

పాడేరు,మే22, ప్రభాతవార్త:
రాష్ట్ర గిరిజన సలహామండలి (టీసీసీ) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు గురువారం జారీ చేసింది.గిరిజన సలహా మండలి ఛైర్పర్సన్ గా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి నియమించగా సభ్యులుగా గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి,డైరెక్టర్ ఎక్స్ ఆఫ్ సి అండ్ ఎస్ట్ కేంద్రప్రభుత్వం నుండి నియమించారు. అలాగే గిరిజన సలహా మండలి సభ్యులుగా కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరీ తోయక,అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం,పాడేరు ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వర రాజు,రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి,పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,రంపచోడవరం కు చెందిన బుజ్జిరెడ్డి,గుంటూరుకు చెందిన దారు నాయక్,అనంతపురంకు చెందిన మరియు సుబ్బయ్య,సాలూరు కు చెందిన మొరుబు తేజోవతి,నందిగామ్ కృష్ణబాబు,శ్రీకాకుళం/శ్రీపేటకు చెందిన నిమ్మల కోరా,చింతూరు కు చెందిన సిద్ధియాల్ల వెంకటపతి,నెల్లూరుకు చెందిన నాయుడు కొండలు,కర్నూల్ కు చెందిన సభవత్ సోమ్లా నాయక్,శ్రీకాకుళం కు చెందిన సవర మల్లయ్య లను నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి ఎం.ఎం.నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు.నూతనంగా ప్రభుత్వం నియమించిన గిరిజన సలహా మండలి కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందని ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు.

## టి ఏ సి ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు

### టి ఏ సి కమిటీకి అభినందనలు ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి ని కలిసిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి మెగా డిఎస్సి నుండి ఏజెన్సీ పోస్టు మినహాయించాలని డిమాండ్:



పాడేరు,మే22, ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర కమిటీ రాష్ట్ర సచివాలయం, అమరావతి పర్యటనలో రెండవరోజు – టి ఏ సి ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఆదివాసి జెఏసి ప్రతినిధులు సిఎం ప్రత్యేక కార్యదర్శి వారిని కలిసి మెగా డిఎస్సి – 2025 లో ప్రకటించిన షెడ్యూల్ ప్రాంత పోస్టులను మినహాయించి, ప్రత్యేక సప్లిమెంటరీ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. నూతనంగా ఏర్పడిన టిఏసి తక్షణమే సమావేశమై షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామక చట్టం చేయుడానికి పూనుకోవాలని డిమాండ్ చేయగా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఆయన ఉందని తెలియజేశారు. ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి మన్యం జిల్లా గౌరవ అధ్యక్షులు పార్వతి పురం మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ వైస్ ఛైర్మెన్ మరియు ఏలూరు జిల్లా ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ ఛైర్మన్ మొడియం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, కేంద్ర కమిటీ సభ్యులు మడివి నెహ్రూ, కోర్ కమిటీ సభ్యులు కంగాల శ్రీనివాసరావు, ఏ ఎస్ ఆర్ జిల్లా ఛైర్మన్ రామారావు దొర, ఏ టి ఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెల్లం రాములు, ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఎఎస్ఆర్ జిల్లా బోయపల్లి సింహాచలం, ఎపిసిపిఎస్ఇఎ ఎఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు మసడా ఈశ్వరరావు, జిఎస్ యు ఏఎస్సార్ జిల్లా అధ్యక్షులు కిషోర్ కిరసాని. ఎఐఎఇఫ్ సలహాదారులు పొడియం పండు దొర, ఎఎస్పి రాష్ట్ర ప్రచార కార్యదర్శి తెల్లం లక్ష్మనరావు, ఎపిఎజేఏసీ ఏలూరు జిల్లా కార్యదర్శులు తెల్లం రవిప్రసాద్, సరియం కన్నపరాజు, ఆదివాసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సోదెం నవీన్ కుమార్, మాదాల చంటి తదితరులు పాల్గొన్నారు.

## జై దుర్గా వర్తక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోభక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు.

సుజనకోట,ముంచంగిపుట్టు లలో భారీ అన్న సమారాధన కార్యక్రమం.

ముంచంగిపుట్టు, మే 22 (ప్రభాతవార్త):



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. సుజనకోట పంచాయతీ కేంద్రంతో పాటు మండల కేంద్రంలో గల స్థానిక శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయాలలో జై దుర్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో గురువారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు, హెూమాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. సుజజనకోట గ్రామంలో టోంగి కృష్ణమూర్తి ముత్యాలమ్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్నసమారాధన కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించిన కృష్ణమూర్తి ముత్యాలమ్మ దంపతులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జోలాపుట్టు,దొడిపుట్టు,బొంద్రుగూడ,కిలగాడ గ్రామాల్లో సైతం భక్తులు హనుమాన్ జయంతిని కనుల పండుగగా నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమాలు సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు జై దుర్గా వర్తక సంఘం ప్రతినిధులు నారం శెట్టి కిషోర్ కుమార్ , ప్రకాష్ , ఇప్పిలి శ్రీను, చైతన్య కుమార్ దాస్ , గుడ్ల వెంకట్రావు, శ్రీను, కె.వి.ఆర్ నాగరాజు, ఊన్న. ప్రభాకర్ రావు, మధు, తోపాటు పలువురు వర్తకులు, మండల ప్రజలు కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమంలో అదేవిధంగా సుజనకోట గ్రామంలోసుజనకోట గ్రామ నాయుడు ఎస్.మురళీ, పీసా కమిటి సభ్యులు కె.దామోదరం, కె.సింహాచలం, వార్డ్ మెంబర్ టీ.రుక్మన్, గ్రామపెద్దలు ఎ.కొండయ్య కె.రాధాక్రిష్ణ ఎం.త్రినాధ్ లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 2029లో మనమే అధికారంలోకి రావాలి.. వస్తాం..!

(7వ పేజీ నుంచి తరువాయి)





ఎగురవేసి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా చిన్నారులు ప్రదర్శించిన కోలాటాలు, నృత్య ప్రదర్శనలు విశేషంగా కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దేశంలో కోటి సభ్యత్వం కలిగిన పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. నారా లోకేష్ లాంటి యువ నాయకుడు పార్టీ నాయకత్వాన్ని ఒక త్రాటిపై నడిపిస్తూ అనేకమైన సూచనలు ఇస్తూ వస్తున్నారని అన్నారు. ఒకే సంకల్పంతో అధికారులకు వచ్చిన మరుక్షణం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తున్నామని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ ,ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామని, అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం నడుస్తుందన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదని చెబుతూ రానున్న కాలంలో అనకాపల్లి జిల్లాలో పాయకరావుపేట నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందన్నారు. జిల్లాలో ఉన్న అనేకమైన సమస్యలు పరిష్కారానికి కొద్ది రోజుల్లో జిల్లా నాయకత్వాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్తానని చెప్పారు. మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కృషి చేయడమే కాకుండా కార్మికుల బకాయిలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర హెూం మంత్రి మంగల్పుడే అంత మాట్లాడుతూ రానున్న కాలంలో పాయకరావుపేట నియోజకవర్గం లక్ష ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. ఎయిర్పోర్ట్ కూడా ఈ ప్రాంతంలో రావడానికి అవకాశాలు ఉన్నాయని చెప్పారు పాయకరావుపేట నియోజకవర్గంలో ఒక ఆడపడుచు గా, ఒక బిడ్డ లాగా ఆదరిస్తూ వస్తున్న మీ అభిమానానికి ఎన్ని జన్మలెత్తినా రుణం తీర్చుకోలేని అన్నారు. అమరావతి రాజధానిలో పేట నియోజక వర్గాన్ని అభివృద్ధి నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రధాని లక్ష్యమని అన్నారు. రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కంచుకోటని అన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో గర్వంగా చెప్పుకునే విధంగా పార్టీ యువనాయకత్వాన్ని తయారు చేస్తూ వస్తున్నారని ,ఆ దశలోనే సీనియర్ల లకు పార్టీలో ఉన్నతమైన గౌరవాన్ని ఇవ్వబోతున్నారని అన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అక్కడ ప్రధానమంత్రి ఇక్కడ చంద్రబాబు పవన్ కళ్యాణ్ లో కాపాడుకునే విషయంలో ఒకే మార్గంలో పనిచేస్తున్నారని అన్నారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునే పార్టీ టిడిపి అన్నారు. ఈ సందర్భంగా ఈ మినీ మహానాడులో మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడంతోపాటు పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి. జిల్లా నలుమూలల నుంచి సుమారు పది వేల మంది టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు నాకు భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారని గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాలలో పాయకరావుపేటలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం రెండూ సమాంతరంగా నడుస్తున్నాయి అని తెలిపారు. బల్క్ డ్రగ్ పార్క్, స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.పాయకరావుపేట అంటే తెలుగుదేశం పార్టీ కంచుకోట అని చెప్పారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరగాల్సిందే అంటూ పార్టీ పట్ల నిబద్ధతను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని చూసి ప్రతి నాయకుడు ఎంతో నేర్చుకోవాలి అంటూ అభినందించారు. జగన్ మోహన్ రెడ్డి మీద విమర్శలు చేస్తూ,రాష్ట్ర ప్రజలు జగన్ వస్తే రాష్ట్రం అయోమయానికి లోనవుతుందని స్పష్టంగా చెప్పారు. ప్రజలు ఇటీవల చూపిన 'సినిమా' ఆయనకు బుద్ధి చెప్పే విధంగా ఉంది అని వ్యాఖ్యానించారు. మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ పెన్షన్లు తీసే విషయంలో కార్యకర్తలు చాలా అసంతృప్తితో ఉన్నారని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని ఆవేదంతో తెలిపారు. ఈ సందర్భంగా మహానాడు కాదని అతిధులను సత్కరించడంతోపాటు పాయకరావుపేట నియోజకవర్గంలో పార్టీకి ఉత్తమ సేవలందించిన నాయకులను,కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు, ఎమ్మెల్సీ పేపాడ చిరంజీవి మాజీ ఎమ్మెల్యేలు గడ్డి బాబ్జి ,పీల వెంకట గోవింద సత్యనారాయణ, ముత్యాల పాప, చైర్మన్లు ప్రగడ నాగేశ్వరరావు ,మల్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, చింతకాయల రాజేష్ ,డీసీఎంఎస్ చైర్మన్ బాలాజీ ,డైరెక్టర్ ధూళి రంగనాయకులు, పీవీపీ విజయకుమార్, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్, పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ ,వినోద్ రాజు, అమలకంటి అబద్ధం, దేవర సత్యనారాయణ, గింజల లక్ష్మణరావు, పెట్ల లింగం నాయుడు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, పెద్దిరెడ్డి శ్రీను, రమాకుమారి, గోసల చిన్నతాతరావు, కర్రి వెంకట సత్యనారాయణ, మీగడ సత్యనారాయణమూర్తి ,యాళ్ల వరహాలు, విలియం కేరి ,పక్కుర్తి వెంకటరమణ, గోసల శ్రీకాంత్, చించలపు పద్దు ,గుటూరు శ్రీనివాసరావు ,గుర్రం రామకృష్ణ, నల్లల వెంకటరాజు, అడ్డూరి భూషణం, వైబోయిన వెంకటరమణ, వెలగా శ్రీనివాసరావు, పలువురు పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మినీ మహానాడు సందర్భంగా డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సిఐలు కుమార్ స్వామి, రామకృష్ణ, అప్పన్నలు దగ్గరుండి పర్యవేక్షించారు.





## అనకాపల్లి లో ఎం.పీ సీఎం రమేష్ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ

(7వ పేజీ నుంచి తరువాయి)

ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో అనకాపల్లికి ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. దేశ రక్షణకు, అణు జలంతార్ధములతో దేశాన్నీ రక్షించే స్థావరం మన అనకాపల్లి ప్రాంతం అని అన్నారు. తీవ్రవాదులు అంతమయ్యేంతవరకు ఆపరేషన్ సింధూర్ ఆగదని అన్నారు. సీఎం రమేష్ ఆధ్వర్యంలో దాదాపు ఐదు వేల మందితో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా భారత బలగాలకు మద్దతుగా అనకాపల్లి పట్టణం సన్ క్యాస్టల్ హెూటల్ సెంటర్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ కొనసాగింది.ర్యాలీ లో హెూం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు భారత్ మాతాకీ జై అంటూ సైనికులకు మద్దతుగా నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ పట్టణంలో భారీ ఎత్తున వేలాది మందితో సైనికులకు మద్దతుగా దేశభక్తి నింపేలాగా కార్యక్రమాన్ని నిర్వహించిన పార్లమెంటు సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ గారు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా తరపున భారత సైన్యానికి బిగ్ సెల్యూట్ తెలిపారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల వల్ల 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించి పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసి, భారత్ వైపు కన్నెత్తి చూస్తే జరిగే పరిణామాలు ఏమిటో ప్రపంచానికి తెలిసేలా చేసామని పేర్కొన్నారు.మన దేశ ఆడపడుచుల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం ఇచ్చాము అన్నారు. తీవ్రవాదులు అంతమయ్యే వరకు ఆపరేషన్ సింధూర్ ఆగదు అని అన్నారు. భారతదేశంలో అనకాపల్లికి ప్రత్యేక గుర్తింపు ఉంది.దేశ రక్షణకు,అణు జలంతార్ధములతో దేశానికి రక్షించే స్థావరం మన అనకాపల్లి ప్రాంతం అని తీవ్రవాదులు అంతమయ్యేంతవరకు ఆపరేషన్ సింధూర్ ఆగదు అని తెలియజేసారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో అభివృద్ధి చెందుతున్న భారత దేశం వైపు చూసే ధైర్యం ఇప్పుడు శత్రు దేశాలకు లేదు అన్నారు. భారీ ఎత్తున తిరంగా ర్యాలీకి విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, కేఎస్ఎన్ఎస్ రాజు, పంచకర్ల రమేష్ , సుందరపు విజయ్, చైర్మన్లు పీల గోవింద సత్యనారాయణ,బత్తుల తాతయ్య బాబు, మల్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ కూటమి నాయకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,మహిళా సంఘం సభ్యులు,మాజీ సైనికుల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పెద్ద ఎత్తున విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయిలో

## గీతం బిజినెస్ స్కూల్ ప్రవేశ పరీక్ష

### మెడ్‌టెక్ జోన్‌తో కలసి ఎంబిఎ కోర్సు



విశాఖపట్నం, మే 22, ప్రభాత వార్త :
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో నిర్వహిస్తున్న యుజి మరియు పిజి మేనేజ్‌మెంట్ కోర్సులలో ప్రవేశాలకు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షను ఈ నెల 25వ తేదీన నిర్వహిస్తున్నట్లు బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తెలిపారు. గీతం లో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా యుజి స్థాయిలో బికామ్, బిబిఎ (బిజినెస్ ఎనలిటిక్స్) బిబిఎ (ఫైనాన్సియల్ మార్కెట్స్), జనరల్ బిబిఎ కోర్సులను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పిజి స్థాయిలో ఎంబిఎ కోర్సుతో పాటు వైద్య ఆరోగ్య రంగంలో నిపుణులకు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ మరియు అకాడమి ఆఫ్ హస్పటల్ మేనేజ్‌మెంట్‌తో సంయుక్తంగా ఎంబిఎ హస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ కోర్సును నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడిరచారు. తరగతి గది బోధనతో పాటు వైద్య రంగంలో అవసరమైన ప్రాక్టికల్ శిక్షణ అనుభవాలను జోడిస్తూ ఈ కోర్సును రూపొందించామని, పెరుగుతున్న ఆసుపత్రుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్య రంగానికి అవసరమైన విధంగా ఎంబిఎ హెల్త్‌కేర్ అండ్ హస్పటల్ మేనేజ్‌మెంట్ కోర్సు ద్వారా నిపుణులను అందించాలన్నది తమ లక్ష్యం అన్నారు. ఈ కోర్సులకు సంబంధించి ప్రవేశాలకు గాను గీతం బిజినెస్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్ %–%2025 (జిబాట్)ను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎద్కైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ తత్సమాన కోర్సులో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు ఆసక్తి గల విద్యార్థులు గీతం అడ్మిషన్ టెస్ట్ %–%2025 ధరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. ప్రవేశ పరీక్షలో లభించిన మార్కుల ఆధారంగా వ్యక్తిగత ఇంటర్వ్యూలను నిర్వహించి ప్రవేశాలు కల్పిస్తామన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా ఎంబిఎ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్ళను అధ్యయనం చేయడం పరిష్కారాలు కనుగొనడం పై శిక్షణ ఇవ్వటానికి యుఎస్ఎ మరియు యుకె లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుందని డీన్ తెలిపారు. గీతంలో ఎంబిఎ అభ్యసించే విద్యార్థులు ఐసిఐపి కార్యక్రమంలో భాగంగా అమెరికా, యుకెలలోని భాగస్వామ్య విశ్వవిద్యాలయాలకు వెళ్ళి తొమ్మిది నెలల పాటు వివిధ అంశాలపై అధ్యయనం చేస్తారని, అలాగే భాగస్వామ్య విశ్వవిద్యాలయాలలోని ఫ్యాకల్టీ సభ్యుల మధ్య పరస్పర మేధో సహకారం ఏర్పడుతుందన్నారు.అంతర్జాతీయ కార్పొరేట్ రంగ వాతావరణాన్ని పరిశీలించి అధ్యయనం చేసే అవకాశం వల్ల ఎంబిఎ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని ఆయన పేర్కొన్నారు.


# CLASSIFIEDS

## CHANGE OF NAME


★ I, SAJJA SUBASH CHANDRABOSE S/O SAJJA MUKTHESWARA RAO previously called SAJJA SUBAS CHANDRA BOSE R/O 4-30, NAGAVARAM, MUNAGAPAKA, ANAKAPALLI, now changed my name from SAJJA SUBAS CHANDRA BOSE to SAJJA SUBASH CHANDRABOSE Henceforth I will be called as **SAJJA SUBASH CHANDRABOSE** for all purposes.
(Ro.No. 6983)


★ I, BEDADALA RAJA RUSHI S/O BEDADALA JOHN REDDY previously called BEDADALA RAJA RUSHI REDDY R/O 6-304, STREET NO.11,RAVINDRA NAGAR, VIZAG now changed my name from BEDADALA RAJA RUSHI REDDY to BEDADALA RAJA RUSHI Henceforth I will be called as **BEDADALA RAJA RUSHI** for all purposes.
(Ro.No.6979)

★ I, DHONI BHAGYALAKSHMI W/O BEDADALA RAJA RUSHI previously called BEDADALA BHAGYALAKSHMI R/O 6-304, STREET NO.11,RAVINDRA NAGAR, VIZAG now changed my name from BEDADALA BHAGYA LAKSHMI to DHONI BHAGYALAKSHMI Henceforth I will be called as **DHONI BHAGYALAKSHMI** for all purposes.
(Ro.No.6975)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.





## రమణాచార్యుల మృతి విచారకరం

**విశాఖపట్నం, మే 22, ప్రభాత వార్త :** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి దేవాలయ ప్రధానార్చకుడు (2) ఇరగవరపు రమణాచార్యులు (58) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూయడం బాధ కలిగించిందని రాష్ట్ర విద్య, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. స్వామి సేవలో పరమపదించిన ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని, రమణాచార్యులు కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు.



యానాద్రి కాలువ అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం..
ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

మిగతా 6లో..




# అనకాపల్లి జిల్లాలో అంతర్జాతీయ సైబర్ ముఠా





- రెండేళ్లుగా కాల్ సెంటర్ ముసుగులో కార్యకలాపాలు
- 33 మంది అరెస్టు, పరారైన వారి కోసం గాలింపు
- ప్రధానంగా యూ ఎస్ సిటిజెన్స్ లక్ష్యం
- నెలకు 15 నుంచి 20 కోట్లు ఆన్లైన్ ఫ్రాడ్స్.
- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.

**అనకాపల్లి, మే 22, ప్రభాత వార్త :** అచ్యుతాపురం లో అంతర్జాతీయ సైబర్ నేరగాళ్ళు.... ఉలిక్కిపడ్డ పోలీస్ శాఖ .... జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రెండేళ్ల నుంచి కార్యకలాపాలు....నెలకు 15 నుంచి 20 కోట్ల వరకూ ఆన్ లైన్ లో మోసాలు చేస్తూ నేరగాళ్లు దర్జాగా చేస్తున్న సంపాదన...రెండెళ్లుగా సాగుతున్నా పసిగట్టని వైనం...పోలీస్ నిఘా వ్యవస్థ ఏ తీరుగ ఉందో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. జిల్లాలోని అచ్యుతాపురం కేంద్రంగా

..మిగతా 6లో



# 2029లో మనమే అధికారంలోకి రావాలి.. వస్తాం..!

- అదే లక్ష్యంతో ముందడుగు వేయాలి:
- ఇన్చార్జి మంత్రి "కొల్లు రవీంద్ర"
- అంగరంగ వైభవంగా ఘనంగా అనకాపల్లి జిల్లా మినీ మహానాడు.!
- పాయకరావుపేట టిడిపి కంచుకోట చింతకాయల విజయ్
- కష్టపడిన ప్రతీ కార్యకర్తకు న్యాయం జరుగుతుంది..
- పాయకరావుపేట నియోజకవర్గంలో భారీగా ఉద్యోగావకాశాలు:
- మినీ మహానాడులో హెూం మంత్రి అనిత

(నక్కపల్లి, ప్రభాతవార్త)



తెలుగుదేశం పార్టీ 2029 లో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని వస్తామని, ఆ లక్ష్యంతో ప్రతి ఒక్క కార్యకర్త ఇప్పటినుంచే ముందడుగు వేయాలని రాష్ట్ర మంత్రి అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, నియోజకవర్గ పార్టీ నాయకత్వం ఆధ్వర్యంలో గురువారం జరిగిన జిల్లా మినీ మహానాడు అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా పార్టీ జెండాను హెూం మంత్రి వంగలపూడి అనిత

..మిగతా 6లో

## విజయనగరం పేలుళ్ల కుట్ర కేసులో నిందితుల పోలీసు కస్టడీకి అనుమతి

**విశాఖ కేంద్ర కారాగారంలో ఉన్న నిందితులు సిరాజ్, సమీర్**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఉగ్రదాడుల కుట్ర కేసులో అరెస్టైన విజయనగరం వాసి సిరాజ్ ఆర్థిక లావాదేవీలపై

..మిగతా 6లో

## ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లపై మంత్రి అనిత ఉన్నత స్థాయి సమీక్ష



**విశాఖపట్నం, మే 22, ప్రభాత వార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న విశాఖపట్నం బీచ్ రోడ్డులో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖపట్నంకు రానున్నారు. ఈ ఉన్నత స్థాయి పర్యటనకు సన్నాహకంగా, ఆంధ్రప్రదేశ్ హెూంమంత్రి వంగలపూడి అనిత ఏర్పాట్లపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. హెూంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ ప్రసాద్, నగర పోలీసు కమిషనర్ శంఖా బ్రతా బాగ్చి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మరియు ఇతర సీనియర్ అధికారులతో కలిసి విశాఖపట్నం బీచ్ రోడ్డు వెంబడి క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ

..మిగతా 6లో

## 'ఒయాసిస్ జననీ యాత్ర'


**ఉచిత మొబైల్ ఫెర్టిలిటీ క్యాంప్ నర్సీపట్నంలో**

**నర్సీపట్నం, 22 మే, ప్రభాత వార్త :** విశాఖపట్నం ఒయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ ఆధ్వర్యంలో ఒయాసిస్ జననీ యాత్ర ఉచిత మొబైల్ బస్ ఫెర్టిలిటీ క్యాంప్ ను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ఐదు రోడ్ జంక్షన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు పుట్టని తల్లిదండ్రులకు ఇది చక్కటి సదా అవకాశమని ఉచితంగా ఈ సేవలు

..మిగతా 6లో



## నగరంలో వివాహితకు కరోనా కేసు నమోదు



మిగతా 6 లో..

## డిప్యూటీ మేయర్ ఛాంబర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



- వార్త 6లో..

## ఎందుకు ఈ ప్రాంతానికి ఎమ్మెల్యే అయ్యానని సిగ్గు పడుతున్నా వివక్ష చూపకండి.. ప్రజల ముందు దోషిగా నిలబడాల్సి వస్తుంది.. జిల్లా మినీ మహానాడులో మాజీ మంత్రి "బండారు" ఆవేదన.!

మిగిలింది 6లో..



**అనకాపల్లి లో ఎం.పీ సీఎం రమేష్ ఆధ్వర్యంలో**

## భారీ తిరంగా ర్యాలీ

**పాల్గొన్న హెూం మంత్రి అనిత, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు.**



**అనకాపల్లి, మే 22, ప్రభాత వార్త :** భారత సైన్యానికి అనకాపల్లి జిల్లా ప్రజల తరఫున బిగ్ సెల్యూట్ చేస్తున్నామని ఎంపీ సీఎం రమేష్ అన్నారు. అనకాపల్లిలో సీఎం రమేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

..మిగతా 6లో

# యోగా డే ప్రధాన వేదిక వద్ద పక్కా ఏర్పాట్లు చేయాలి

**వివిధ బృందాల అధికారులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్**

**విశాఖపట్టణం, మే 22, ప్రభాత వార్త :** విశాఖ వేదికగా జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ ముందు భాగంలో నిర్ణయించిన ప్రధాన వేదిక వద్ద పక్కా ఏర్పాట్లు చేయాలని వివిధ బృందాలుగా నియమించిన అధికారులను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. కాళీమాత టెంపుల్ వద్ద దేశ ప్రధాని, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు యోగాసనాలు వేస్తారని అదే ప్రధాన వేదికగా పరిగణించాలని, అక్కడ 15వేల మంది భాగస్వామ్యం అవుతారని పేర్కొన్నారు. ప్రధాన వేదికకు కొనసాగింపుగా పార్కు హెూటల్ వరకు 50 వేల మంది పాల్గొంటారని, ఒక్కో కంపార్ట్మెంట్ కు వెయ్యి మంది చొప్పున కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం ఉదయం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. 200 మీ. పొడవు, 12 మీ. వెడల్పు కలిగే విధంగా కంపార్ట్మెంట్లను తయారు చేయాలని, దానికి తగిన మ్యాపులు సిద్ధం చేసి నివేదించాలని సూచించారు. ప్రధాన వేదిక నుంచి పార్కు

..మిగతా 6లో



## ఘనంగా హన్ మాన్ జయంతి వేడుకలు





**విశాఖపట్నం, మే 22, ప్రభాత వార్త :** హన్ మాన్ జయంతి వేడుకలు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. తిమ్మాపురం లో పవన్ గ్రూప్ ఆఫ్ హేచరీస్ ఆధ్వర్యంలో స్థానిక హన్ మాన్ ఆలయం లో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి



(మధురవాడ - ప్రభవార్త)

మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్షేత్ర పాలకునిగా ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమద్జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు, చంద్రంపాలెం గ్రామ పెద్దలు, భక్తులు, అందరితో కలిసి భక్తిరంజని భక్తి గీతాలతో కూడిన భజన కార్యక్రమం నిర్వహించారు.దాతల సహకారంతో 400 మంది భక్తులకు, పేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, ఉప కోశాధికారి దుక్క వరం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతిన శివ, బంక వాసు, కమిటీ సభ్యులు పిళ్లా రమణ, పోతిన పైడిరాజు, గూడేల రాజు, బోగవిల్లి రాము, పిళ్లా సన్యాసిరావు, పొట్నూరి హరికృష్ణ, మరుపిల్లి ఆనంద్, పిళ్లా శ్రీను, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, పీస కేశవ రామారావు, కోన అరవింద్, ఆలయ ముఖ్య సభ్యులు పిళ్లా పోతరాజు, పోతిన వెంకటరమణ, జగుపిల్లి అప్పారావు, మాసం వెంకటరావు, పిళ్లా వెంకటరమణ, పిళ్లా అప్పన్న, సుందర శ్రీను, గూడేల కామేశ్వరరావు, శ్రీ బోర్ వెల్స్ ధనుంజయ, వర్మశాలి ఆర్మీయ సేవా సంఘం అధ్యక్షులు కె.వి.నాగేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, బి.పాండురంగ విఠల్, యన్.షణ్ముఖరావు , ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డికి శుభాకాంక్షలు



విశాఖపట్నం ప్రభవార్త

జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దల్లి గోవింద్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ ప్రజా సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి మరియు జనసేన సీనియర్ నాయకులు 35 వ వార్డు ఇన్చార్జి కోసూరి శ్రీనివాసరావు.బీసీలకు వరుసగా అవకాశాలు ఇస్తున్న జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ గారికి నగర అధ్యక్షులు ఎమ్మెల్యే వంశీ గారికి కోసూరు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు అదే విధంగా జనసేన పార్టీ నుంచి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని , ప్రజలందరికీ సేవ మరింత ఎక్కువ చేసి ప్రజల మన్నులు పొందాలని అన్నారు . సందర్భంగా శాలువా వేసి , బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో , జనసేన పార్టీ పెద్దలు ,జనసైనికులు, అధిక సంఖ్యలో వీర మహిళలు పాల్గొన్నారు...

## వైభవంగా హనుమాన్ జయంతి



విశాఖపట్నం మే 22 ప్రభవార్త :

హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం భానోజీ నగర్ లో వేంచేసియున్న శ్రీ ధ్యాన ఆంజనేయ స్వామి విశేషంగా అభిషేకాలు, అలంకరణ, సామూహికంగా సహస్రనామార్చనలు, నాగవల్లి దళార్చనలు, ఆలయ అర్చకులు గోపాలకృష్ణ సత్య జగన్నాథ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి అనుగ్రహానికి పాత్రులైనారు.

## భారత సైనికులకు విశాఖ కళాకారుల సంఘీభావం

విశాఖపట్నం మే 22 ప్రభవార్త :

తీవ్రవాదాన్ని తుదముట్టిస్తూ ఆపరేషన్ సిందూర్ పేరిట జరుగుతున్న సైనిక పోరాటానికి మద్దతు తెలియజేస్తూ విశాఖ కళాకారులు సంఘీభావం ప్రకటించారు. ఆదివారం ఉదయం జీవీఎంసీ ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై భరతమాతకు జై, వందేమాతరం, టెర్రరిజం నశించాలి, సైనికులకు సలాం సలాం... అనే పలు నినాదాలతో తమ సంఘీభావం ప్రకటించారు. కళా సంఘాల ప్రతినిధులు యాక్టీ ప్రకాష్, సన్ మూర్తి, భయ్యా శ్రీనివాస్, బొద్దేటి జగ్గారావు, చెన్న తిరుమలరావు, నాంచారయ్య, మను పట్ల తదితరులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని గాంధీ విగ్రహానికి ముందుగా పూల మాల వేశారు. గౌరవ అతిథిగా భాజపా జిల్లా అధ్యక్షులు పరశురామ్ రాజు పాల్గొని ఇందులో భాగస్వాములు అయిన కళా కారులను అభినందించారు. కళాకారులు కేవలం కలలకే కళలకే అంకితం కాకుండా సామాజిక దృక్పథాన్ని చైతన్యాన్ని తీసుకువచ్చే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విశాఖలో కళాకారులు కళా సంఘాలు ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములై భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమైక్యతను, స్ఫూర్తిని చాటిచెబుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్యాలు జనార్దన్, లెఫ్టినెంట్ లోకేష్, మాజీ సైనిక ఉద్యోగులు సుభాన్, ప్రకాష్ ,ఆదారి కిషోర్, తుని మణి, భూపతి, గరిమా, ఆనంద్ , రాఘవ ,రమేష్, ఎం.వి.ఆర్ నాగేశ్వరరావు , మధు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



పద్మనాభం, మే 22, ప్రభవార్త:

మండలంలో వివిధ గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుండి హనుమాన్ కి ప్రజలు విశేష పూజలు చేశారు. అయితే రెడ్డిపల్లి కృష్ణపరంధ బాబాజీ మఠంలో అర్చకులు ముద్దు రామశర్మ హనుమాన్ కి పంచామృత అభిషేకాలు, సహస్ర నామార్చనలతో పూజలు చేసారు. అనంతరం భక్తుల సహకారంతో రెడ్డిపల్లి, జయకలపాలెం గ్రామాలలో సుమారు ఐదువేల మందికి అన్నదానం చేసారు. రెడ్డిపల్లి గ్రామ భక్తులు మండలంలో పలు గ్రామాలలో హనుమాన్ పతాకాలతో బైక్ ర్యాలీ చేసారు.

## ఉత్తరాంధ్ర జిల్లాల్లో చేనేత క్లస్టర్స్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర చేనేత కులాల ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు



గాజువాక,మే 22,ప్రభవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాలో చేనేత వర్గాలకు చేనేత క్లస్టర్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి,అనకాపల్లి జిల్లా తెదేపా ఇంచార్జ్ కొల్లు రవీంద్రకు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం కన్వీనర్,రాష్ట్ర చేనేత కులాల ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు వినతి పత్రం అందజేశారు. గురువారం పాయకరావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన జరిగిన అనకాపల్లి జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్రను పప్పు రాజారావు కలిసి చేనేత వర్గాల సమస్యలను ఆయన దృష్టి కి తీసుకెళ్లారు. చేనేత కుల వృత్తి అంతరించిపోకుండా గుంటూరు జిల్లా మంగళగిరిలో రాష్ట్ర ఐటీ,విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ చేనేత శాల ఏర్పాటు చేసిన విధముగా అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసి చేనేతలను ఆదుకోవాలని కోరాము,అలానే చేనేత శాల పరిసర ప్రాంతాల్లో చేనేతలకు పక్కా గృహాలు ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాల దాటిన చేనేతలకు పెన్షన్లు వచ్చే విధముగా చూడాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేసినట్లు పప్పు రాజారావు తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలంగా స్పందించారని పప్పు రాజారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా చేనేత కులాల అధ్యక్షులు మాదిమ్ సూరి అప్పారావు, ఎలమంచి నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు పప్పు వెంకటేష్, ఉద్దండం గోపాల కృష్ణ , శేలెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గోపాలపట్నం సిఐగా ప్రభాకర్‌రావు బాధ్యతలు స్వీకరణ



(విశాఖ క్రైమ్ - ప్రభవార్త)

శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తానని గోపాలపట్నం సిఐ ప్రభాకర్ రావు అన్నారు.. సాధారణ బదిలీల భాగంగా స్పెషల్ బ్రాంచ్ - 3 నుండి ఆయన గోపాలపట్నం కు బదిలీ అవ్వగా గురువారం బాధ్యతలు స్వీకరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించి ఉక్కు పాదం అణచివేస్తాం..గంజాయి అక్రమ రవాణాను అరి కట్టేందుకు శివారు ప్రాంతాల్లో గస్తీని ముమ్మరం చేస్తామన్నారు. సిబ్బంది సమన్వయంతో పెండింగ్ కేసులు పరిష్కరిస్తానని తెలిపారు. ఎస్సైలు అప్పలనాయుడు, రామారావు, ఇతర సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. 2004 ఎస్సై బ్యాచ్ కు చెందిన ఈయన 2012లో సిఐగా పదోన్నతి పొందారు. ఇంటెలిజెన్స్, ఈస్ట్ 2 ట్రాఫిక్, ఎయిర్పోర్ట్ లా అండ్ ఆర్డర్, పద్మనాభం,భోగాపురం, గజపతినగరం, సిఐడి విభా గాల్లో విధులు నిర్వహించారు.

## శానటరీ సిబ్బందికి సబ్బులు నూనెలు పంపిణీ



గాజువాక,మే22,ప్రభవార్త:

జీవీఎంసీ 60వ వార్డులో విధులు నిర్వహిస్తున్న పారిశుద్య కార్మికులకు గుల్లలపాలెం మహాత్మాగాంధీ వాణిజ్య సముదాయం వద్ద గల వార్డు శానిటేషన్ కార్యాలయం వద్ద వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ ఉరుకూటి సతీష్ ఆధ్వర్యంలో గురువారం కూటమి నాయకుల చేతుల మీదుగా ఒక్కొక్కరికి 4 లీటర్ల కొబ్బరినూనెతో పాటు 12 సబ్బులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో 60వ వార్డు టీడీపీ ప్రెసిడెంట్ మాత శ్రీను వార్డు ప్రధానకార్యదర్శి కొమ్మోజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపురం సిఐగా గొలగాని అప్పారావు బాధ్యతల స్వీకరణ



( విశాఖ క్రైమ్ - ప్రభవార్త) :

మల్కాపురం పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల సిఐ గా గొలగాని అప్పారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు.. సాధారణ బదిలీల్లో భాగంగా గోపాలపట్నం లా అండ్ ఆర్డర్ లో ఉన్న ఆయనను మల్కాపురం పీఎస్ కు బదిలీ చేశారు.. గొలగాని అప్పారావు గతంలో ఏసీబీ సిఐగా, గోపాలపట్నం సిఐ గా విధులు నిర్వహించారు . కొన్నేళ్ల క్రితం మల్కాపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ విభాగంలోనూ ఎస్ ఐ గా విధులు నిర్వహించారు . ఇప్పటి వరకు మల్కాపురం సిఐ గా పని చేసిన విద్యాసాగర్ ను ఏఆర్ కు అటాచ్ చేశారు.

# భక్తులకు ప్రసాదం వితరణ



ఆరిలోవ మే 23 ప్రభవార్త

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం హనుమంత వాక జంక్షన్ లో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా తొమ్మిదో వార్డు ఇన్చార్జ్ బుదుమూరు గోవింద్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు గోవింద్ చేతుల మీదుగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి పి ఇన్చార్జ్ బాదరు బాలరాజు మరియు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి



ఆరిలోవ , మే 23 , ప్రభవార్త

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక తొమ్మిదో వార్డ్ పరిధిలో గల హనుమంతువాక లో ఉన్న శ్రీ భక్తశంకర రామాలయంలో ఆలయ కార్యదర్శి జయరాం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. వేకువజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారికి విశేషంగా అభిషేకాలు , అలంకరణ, సామూహికంగా సహస్రనామార్చనలు, తమలపాకుల పూజలు అత్యంత వైభవంగా చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగు చర్యలు తీసుకున్నారు.

## విశాఖపట్నం రీజనల్ పరిధిలో వెయ్యి కోట్లు వ్యవసాయ రుణాల లక్ష్యం

### యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ నర్సింహకుమార్ వెల్లడి.



పద్మనాభం, మే 22, ప్రభవార్త :

విశాఖపట్నం రీజనల్ పరిధిలో ఉన్న యూనియన్ బ్యాంకు ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి గాను వెయ్యి కోట్ల రూపాయలను రైతులకు రుణాలుగా ఇవ్వడానికి లక్ష్యంగా పెట్టుకున్నారని యూనియన్ బ్యాంకు రీజనల్ డిజిఎం,రీజనల్ హెడ్ ఆర్.నర్సింహకుమార్ అన్నారు. గురువారం సాయంత్రం పద్మనాభం వెలుగు కార్యాలయంలో పద్మనాభం యూనియన్ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ , సిబ్బంది ఏర్పాటు చేసిన వ్యవసాయ రుణాల అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించిన వారికి ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలను పొందగల్గుతారని ఆయన అన్నారు. అలస్యంగా చెల్లించిన వారికి బ్యాంకు నిబంధనలు ప్రకారం రాయితీలు వర్తించవని చెప్పారు. ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ రైతులను ప్రోత్సాహిచానికి బ్యాంకుల ద్వారా వ్యవసాయ పరికరాలకు రుణాలు ఇవ్వడానికి కృషి చేయాలని కోరారు. వెలుగు కోఆర్డినేటర్ సత్యనాయుడు, ఎ ఓ. సింహాచలం పలురకాల రుణాల వివరాలను తెలియజేశారు. అనంతరం డ్వాక్రా మహిళలకు, రైతులకు రుణాల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, పద్మ,నాగు, బ్యాంకు సిబ్బంది అశోక్, సౌమ్య,రమణబాబు,శైలజ, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## నారాయణరావు పార్థివ దేహం వద్ద నివాళ్లు అర్పించిన తంజావూరు కలెక్టర్ గోవిందరావు.



పద్మనాభం,మే 22, ప్రభవార్త :

మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో మృతి చెందిన సూరకాశ నారాయణరావు పార్థివ దేహానికి గురువారం తమిళనాడు రాష్ట్ర తంజావూరు కలెక్టర్ ఎం. గోవిందరావు సందర్శించి ఘనంగా నివాళ్లు అర్పించారు. కలెక్టర్ గోవిందరావు నారాయణరావు స్థాపించిన శాంతినికేతన్ పాఠశాలలో విద్యనభ్యసించారు. దీంతో మాస్టారు మరణవార్త తెలిసిన వెంటనే గురువుగారి కడసారి చూడడానికి వచ్చి పార్థివ దేహం వద్ద కన్నీటిపర్యంతమయ్యారు.

## మాజీ సర్పంచ్ జోగి నాయుడును సత్కరించిన గంటా...



భీమునిపట్నం మే 22 ప్రభవార్త:

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును గురువారం ఆయన స్వగృహంలో భీమిలి రూరల్ మండలం లక్ష్మీపురం మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరుకుట్ల.జోగినాయుడు, గాడు. తాతినాయుడు, ముట్టవలస మాజీ ఎంపీటీసి మెకర.పైడినాయుడు,కనకల.వెంకటరావు,లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ బమ్మిడి.బంగారు నాయుడు, లక్ష్మీపురం గ్రామపంచాయతీలో గల వివిధ సమస్యల, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం స్వీకరించిన ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలో అన్ని అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్మీపురం సర్పంచ్ గా కరుకుట్ల జోగినాయుడు 15 సంవత్సరాలుపార్టీ కోసమే పనిచేశారని, ప్రస్తుతం 75 సంవత్సరాలు వయసులో కూడా గ్రామాభివృద్ధి పై నిరంతరం పని చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కరుకుట్ల జోగి నాయుడును ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శాలువతో సత్కరించి అభినందించారు.

## వైభవంగా హనుమాన్ జయంతి



గాజువాక,మే 22,ప్రభవార్త:

జీవీఎంసీ 87వ పరిధిలో గల కణితి కలింగ వీధిలో శ్రీ శ్రీ శ్రీ గణపతి సాయినాథ్ సహిత అభయ కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకాభిషేకాలు, నిమ్మకాయలు,గారెలు దండలు తో,తమలపాకులతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొని స్వామి ని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దుగ్గివ దానప్పల,అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్యం వల్ల ఆహార భద్రత ఏర్పడుతుంది



గాజువాక,మే 22,ప్రభవార్త:

జీవ వైవిధ్యం వల్ల ఆహార భద్రత ఏర్పడుతుందని, వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, పశు పోషణ, పర్యాటక రంగాలు అభివృద్ధి చెందుతాయని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయ దేవి అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణా శిబిరంలో జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా గురువారం ఆమె ప్రసంగిస్తూ - ప్రకృతిలోని ప్రతి జీవికి విలువ ఉందని, వాటన్నింటినీ కాపాడుకోవల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళారత్న సుంకర చలపతిరావు మాట్లాడుతూ-వాతావరణ మార్పులను తట్టుకునే శక్తి జీవ వైవిధ్యం ఇస్తుందని అన్నారు. ప్రతి వ్యక్తి జీవ వైవిధ్యానికి భంగం కలిగించకుండా ఉండాలని అన్నారు. జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ ప్రసంగించారు. మొత్తం కార్యక్రమాలను అజయ్ కుమార్, జాతీయ సేవా పథకం వాలంటీర్లు జ్యోతిర్మయి, సునీత, శ్రీకాంత్ తదితరులు సమన్వయ పరిచారు.

# కార్ షెడ్ వద్ద రోడ్డు ప్రమాదం

### రోడ్డు దాటుతుండగా ట్రాలర్ వెనుక చక్రాల్లో పడి వ్యక్తి మృతి



(విశాఖ క్రైమ్ - ప్రభవార్త)

నగరంలోని పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి కార్ షెడ్ జంక్షన్ వద్ద గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది.. ఈ ప్రమాదంలో పాదచారుడు మృతి చెందారు.. వివరాల్లోకెళ్తే ఎండాడ నుండి కార్ షెడ్ మీదుగా ట్రాలర్ లారీ ప్రయాణిస్తుంది.. ఆ మేరకు కార్ షెడ్ సిగ్నల్ పాయింట్ జీబ్రా లైను దాటుతున్న సమయంలో రోడ్డు దాటుతున్న పాదచారుడు ట్రాలర్ వెనుక చక్రాల్లో పడి అక్కడికక్కడే మృతి చెందారు.. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు.. కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది..

# గ్రామీణ మహిళలకు ఉపాధిని కల్పించిన ఫైజర్ గీతం విశ్వవిద్యాలయం



విశాఖపట్నం మే 22 ప్రభవార్త

ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి, విశాఖపట్నంలోని ఫైజర్ గ్లోబల్ సప్లై తయారీ యూనిట్, విశాఖపట్నంలోని గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (గీతం) విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం చేసుకుంది. ఈరోజు, వారు "ఫైజర్ అటానమస్ టీమ్స్" కార్యక్రమంలో భాగంగా మహిళా సహోద్యోగుల మొదటి బ్యాచ్ గ్రాడ్యుయేషన్‌ను ప్రకటించారు. ఈ 36 నెలల కార్యక్రమంలో భాగంగా అట్టడుగు స్థాయిలోని మహిళలకు ఉపాధి అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సైన్స్ సంబంధిత రంగాలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా ఫైజర్ , గీతం విశ్వవిద్యాలయం మధ్య ఈ పరిశ్రమ-విద్యా భాగస్వామ్యంలో భాగంగా చేపట్టిన ఒక కార్యక్రమం, "ఫైజర్ అటానమస్ టీమ్స్": ' అభ్యసిస్తూనే సంపాదించే' అవకాశాన్ని ఇది వారికి అందిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా, స్థానిక మహిళా విద్యార్థులను తమ తయారీ యూనిట్ సిబ్బందితో చేరడానికి ఫైజర్ అవకాశమిస్తుంది, అదే సమయంలో గీతం విశ్వవిద్యాలయంలో వారి విద్యను కొనసాగించడానికి తగిన మద్దతు ఇస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 44 మంది మహిళా విద్యార్థులతో కూడిన మొదటి బృందం, మైక్రోబయాలజీలో ప్రత్యేకత కలిగిన బీఎస్సీ కెమిస్ట్రీ కోర్సులో విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రులయ్యారు. %శాతం% విద్యార్థులందరూ మొదటి రోజు నుండి ఫైజర్ ఉద్యోగులుగా ఉన్నప్పటికీ, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులు ఇప్పుడు పూర్తిగా తమ ఉద్యోగాల్లోకి చేరుతున్నందున ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ప్రస్తుతం, విశాఖపట్నంలోని ఫైజర్ తయారీ యూనిట్‌లో 340 మందికి పైగా మహిళా విద్యార్థులు ప్రోగ్రామ్‌లో భాగమయ్యారు. గీతం డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎర్రోల్ డిసౌజా మాట్లాడుతూ, "ఈ ప్రత్యేకమైన కార్యక్రమం కోసం ఫైజర్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం మాకు సంతోషంగా ఉంది. పని మరియు సాధారణ విద్య మధ్య సమతుల్యత అనేది విద్యార్థుల ధైర్యంకు మాత్రమే కాదు , ఇది మీరందరూ కలిగి ఉన్న ధైర్యసాహసాలకు నిదర్శనం. విద్యా అభ్యాసాన్ని ఆచరణాత్మక పరిశ్రమ అనుభవంతో కలపడం ద్వారా, ఈ కార్యక్రమం విద్యా-పరిశ్రమ సహకారం యొక్క శక్తిని ప్రదర్శిస్తుంది. గీతం మరియు ఫైజర్ సంయుక్తంగా రూపొందించిన పాఠ్యాంశాలతో ఫైజర్ నుండి తాజా సాంకేతిక అంశాలను కలిగి ఉంటే, విద్యార్థులు మొదటి నుండి ఉద్యోగానికి సిద్ధంగా ఉన్నారని నిర్ధారించడానికి మా అధ్యాపకులు బోధిస్తారు. ఈ నమూనా, ఫార్మా పరిశ్రమ కోసం బలమైన, నైపుణ్యం కలిగిన ప్రతిభను నిర్మించడంలో సహాయపడుతుంది. ఈ యువతులు తమ కలలను సాధించడంలో మద్దతు ఇచ్చిన కుటుంబాలను కూడా మేము అభినందిస్తున్నాము" అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆసియా-పసిఫిక్ , ఆఫ్రికా %oo% మిడిల్ ఈస్ట్ రీజియన్‌లోని పీపుల్ ఎక్స్‌పీరియన్స్, ఫైజర్ గ్లోబల్ సప్లై సీనియర్ డైరెక్టర్ రేష్మా పరిదా ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జీజీఎస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. వేదవతి మరియు పిజిఎస్ ఇండియా పీపుల్ ఎక్స్‌పీరియన్స్ డైరెక్టర్ డి. రవి కిరణ్ కూడా హాజరయ్యారు.

## ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు తీవ్ర అన్యాయం

### చట్టంలో మార్పులు చేయకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తాం

### ఏపీ ఎమ్ఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగ



విశాఖపట్నం, మే 22 ప్రభవార్త

ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తే ఆందోళన చేస్తామని ఏ పీ ఎం ఆర్ పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హోటల్ బుడుల్ పార్క్ లో గురువారం పెద్దాడ రమణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ 'రిజర్వేషన్లు సక్రమంగా అందని కులాలకి వర్గీకరణ మొదటి వరసలో రిజర్వేషన్లు ఇవ్వమని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు. అందుకు భిన్నంగా వర్గీకరణ రోస్టర్ పాయింట్ల పేరుతో మొదటి వరుసలో రిజర్వేషన్లు అనుభవించిన మాలలకి 8, మాదిగలకి 6 ఇస్తామని చంద్రబాబు చెప్పడం ఇదేం సామాజిక న్యాయం అని విమర్శించారు. తెలుగుదేశం గెలుపుకు మాదిగలు కృషి చేస్తే తెలుగుదేశం ఓటమికి పనిచేసిన మాలలకి వర్గీకరణ పేరుతో పెద్దపీట వేసి మాదిగలకు తీవ్ర అన్యాయం చేయడం మాదిగలను నమ్మించి మోసం చేయడమేనని చంద్రబాబుని విమర్శించారు. తెలంగాణలో 11 శాతం రిజర్వేషన్లు మాదిగలకు ఇవ్వాలని రేవంత్ రెడ్డికి అడిగిన మంద కృష్ణ ఆంధ్రాలో 6 శాతం రిజర్వేషన్లు ఇస్తున్న చంద్రబాబుని ఎందుకు ప్రశ్నించలేదని పేరుపోగు నిలదీశారు. మంద కృష్ణ స్వార్థ ప్రయోజనాల కోసం 30 ఏళ్ళ వర్గీకరణ ఉద్యమాన్ని చంద్రబాబుకి తాకట్టు పెట్టారని ...మాదిగలకు అన్యాయం చేసిన మాదిగ జాతి ద్రోహి మంద కృష్ణకు ఆంధ్రలో తిరిగే అర్హత లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగిన సంబరాలు చేసుకోండి అని మంద కృష్ణ పిలుపునివ్వడం సిగ్గుచేటు అన్నారు. మంద కృష్ణని ఉద్యమంలో ఆంధ్రా మాదిగలకు చంద్రబాబు అన్యాయం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణపై కడపలో జరిగే మహానాడులో మాదిగలకు సమన్యాయం చేస్తానని చంద్రబాబు ప్రకటన చేయాలని వెంకటేశ్వర రావు మాదిగ డిమాండ్ చేశారు. మాదిగ రిజర్వేషన్ పై దశాబ్ద కాలంగా పోరాడుతున్న పెద్దాడ రమణకు ప్రభుత్వం పదవినివ్వి గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏపీ ఎంఆర్పీఎస్ నాయకులు పెద్దాడ రమణ ఎస్ సి నాయకులు నార్ల ఎస్ సి నాయకులు గంట్యాడ అదినారాయణ,పెద్దాడ రాజు పాల్గొన్నారు.

## డ్రైనేజీలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



(విశాఖ క్రైమ్ - ప్రభవార్త) :

కంచరపాలెం పరిధిలోని జ్ఞానాపురం సమీపంలో గల సోఫియా జూనియర్ కాలేజ్ వద్ద గల ఓ డ్రైనేజీలో గురువారం గుర్తు తెలియని మృతదేహం బయటపడడం కలకలం రేపింది. స్థానికులు మధ్యాహ్నం మృతదేహాన్ని గుర్తించి ఐదో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి కంచరపాలెం పోలీసులు చేరుకొని ఒక డ్రైనేజీ మొదటి సంవత్సరాల మధ్య వయస్కుడిని పరిశీలించారు. స్థానికంగా ఫిర్యాదు చేస్తూ ప్రమాదవశాత్తు డ్రైనేజీలో పడి చనిపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మృతిని వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కేజీహెచ్‌లో పీజీ విద్యార్థి ఆత్మహత్య



(విశాఖ క్రైమ్ - ప్రభవార్త) :

ప్రొఫెసర్ వేధింపులు భరించలేక కేజీహెచ్ ఏఎంసీ పీజీ హాస్టల్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మోతిలాల్ అనే యువకుడు కేజీహెచ్ ఏఎంసీలో రేడియాలజీ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్నారు. విద్యార్థి ఆత్మహత్యతో కేజీహెచ్ వైద్య విద్యార్థులపై ప్రొఫెసర్ల వేధింపులు ఎక్కువైనట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రొఫెసర్ల నుంచి వస్తున్న వేధింపులతో తీవ్ర ఒత్తిడికి గురైన మోతిలాల్ ఆత్మహత్యకు పాల్పడినట్టు అతని సన్నిహితులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కేజీహెచ్ లో అసలు ఏం జరుగుతుందో జిల్లా ఉన్నతాధికారులు విచారణ నిర్వహించాలన్న డిమాండ్ సర్వత్రా వినిపిస్తోంది. కాగా రేడియాలజీ డిపార్ట్మెంట్ మొదటి సంవత్సరం చదువుతున్న మోతిలాల్ ఇలా ఆత్మహత్యకు పాల్పడడంపై తోటి వైద్య విద్యార్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు. నిత్యం తమపై ప్రొఫెసర్లు ఒత్తిడి తెస్తున్నారంటూ ఈ సందర్భంగా పలువురు వైద్య విద్యార్థులు ఆరోపిస్తున్నారు. కాగా సంఘటనా స్థలానికి వన్ టౌన్ పోలీసులు చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థి ఆత్మహత్యపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. సీఐ జీడి బాబు నేతృత్వంలో ఒకటో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మే 2025 హనుమత్ జయంతి



విశాఖపట్నం మే 22 ప్రభవార్త :

స్థానిక మెయిన్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు తేదీ22/5/25 హనుమత్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలైన పంచామృత అభిషేకం సహస్రనామార్చన అత్యంత వైభవంగా జరిగినది సదరు కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు 30వ వార్డ్ నెంబర్ మరియు వార్డ్ జీవీఎంసీ కార్పొరేటర్ అప్పల రత్నం పాల్గొనగా భక్తులకు ఉచిత ప్రసాద వితరణ మజ్జిగ పంపిణీ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగినది అని కార్యనిర్వాహణ అధికారి అల్లు జగన్నాధరావు తెలియజేసినారు.




## మినీ మహానాడు వేదికపై పలువురు నేతలకు సత్కారాలు





**నక్కపల్లి, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా మినీ మహానాడు పాయకరావుపేట నియోజకవర్గం ఎస్ రాయవరం మండలం అడ్డ రోడ్డు కేంద్రంగా రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా సంబంధించిన పలువురు నేతలను జిల్లాపార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు లతోపాటు నియోజకవర్గ నాయకత్వం అనితమ్మ చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర తోపాటు మాడుగుల శాసనసభ్యులు బండారు సత్య నారాయణ మూర్తి ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, మాజీ ఎమ్మెల్యేలు గండి బాబ్జి, బొలెం ముత్యాలపాప, పీల గోవిందు వెంకట సత్యనారాయణ ,ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, మాజీ ఎమ్మెల్యే బుద్ధ నాగ జగదీశ్వర రావు, చైర్మన్లు ప్రగడ నాగేశ్వరరావు, మల్ల సురేంద్ర లతోపాటు పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్‌తోపాటు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు, అమల కంటి అబద్ధం, గింజల లక్ష్మణరావు, వినోద్ రాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి దర్శించుకోవడానికి వచ్చిన వేలాది మంది భక్తులు అన్న సమారాధనలో పాల్గొన్నారు . జయంతి సందర్భంగా కోలాటాలు పొలాలంకరణ విద్యుత్ కాంతులతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. హనుమాన్ జయంతి సందర్భంగా గుడిలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం దెందుకూరి అప్పలరాజు, అయినంపూడి సురేష్ రాజు దంపతులు చేతుల మీదుగా ఈ అభిషేకాలను నిర్వహించారు. స్వామివారిని చుట్టుపక్కల గ్రామాల ప్రజలతోపాటు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతోత్సవాలు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



హనుమాన్ జయంతి సందర్భంగా నక్కపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి వేలాది మంది భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ కమిటీ భక్తులకు విశేష అలంకరణతో స్వామివారి దర్శనార్థం ముందుగా సిద్ధం చేశారు. హనుమాన్ జయం సందర్భంగా ఏర్పాటు చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ మేరకు భక్తులు దర్శించుకుని స్థానిక సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపంలో వేలాది మంది ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఇదిలా ఉండగా మండలంలోని హనుమాన్ జయంతి ఉత్సవాలను ఉద్దండపురం ,పాటిమీద, ఉపమాక, దేవవరం ,గుడిచర్ల, చిన్న తీనార్ల ,ఎస్ .రాయవరం మండలం అడ్డు రోడ్డు తో పాటు వివిధ గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలు సందర్భంగా స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకుని జరిగిన అభిషేకాలు ,ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## హోంమంత్రి అనిత పట్ల ప్రశంస జల్లులు కురిపించిన మహానాడు వేదిక

**నక్కపల్లి, ప్రభాతవార్త**




రాష్ట్ర ప్రభుత్వ ఏర్పడిన తర్వాత జిల్లాల విభజన లో భాగంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లా మినీ మహానాడు హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, మండల్ పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్ధం తోపాటు పలువురు నాయకత్వంలో విజయవంతం కావడంతో



మహానాడుకు హాజరైన రాష్ట్ర మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర తో పాటు పలువురు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా నాయకత్వం ప్రశంసల వర్షం కురిపించారు. ఇది జిల్లా మినీ మహానాడ లేక రాష్ట్ర మహానాడఅనే విధంగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు చూసి సంతోషం వ్యక్తం చేశారు హోం మంత్రి అనితను పెద్ద ఎత్తున సత్కరించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**మాకవరపాలెం, మే 22, ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం తెల్లవారు జాము నుంచే హనుమాన్ ఆలయాలను సర్వాంగ సుందరంగా వివిధ రకాల పూలతో అలంకరించారు. గ్రామ గ్రామాన హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా బూరుగుపాలెం చామంతిపురం, పెద్దిపాలెం లచ్చన్నపాలెం కొండల అగ్రహారం తదితర గ్రామాల్లో ఆంజనేయ స్వామి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. హనుమాన్ ఉత్సవాల పురస్కరించుకొని హనుమాన్ ఆలయాలు వద్ద విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి హనుమాన్ ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. బూరుగుపాలెంలో స్థానిక సర్పంచ్ వబ్బలరెడ్డి వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు యర్రాపాత్రుడు ఆంజనేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చామంతిపురం పెద్దిపాలెం, లచ్చన్న పాలెం, కొండలఅగ్రహారం గ్రామాల్లో హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు.

## చిరంజీవి జన్మదిన పుస్తక ఆవిష్కరించిన ఇత్తంశెట్టి శ్రీనివాసరావు

**ఎలమంచిలి, మే 22, ప్రభాతవార్త**



ఆగస్టు 22 తారీఖున మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని గురువారం చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇత్తంశెట్టి శ్రీనివాసరావు, జి లక్ష్మణ్, పాల్గొన్నారు. వీరిచే మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణ చిరంజీవి పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ వినయ్ మాట్లాడుతూ వచ్చే నెల 22 మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటినుండే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి పట్టణ చిరంజీవి పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు నూకరాజు, వినయ్, కుమార్, శంకర్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## గంటాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి మే 22 ప్రభాతవార్త**



నియోజకవర్గం అచ్చుతాపురం మండలం పూడిమడక గ్రామంలో గ్రామ దేవత అయినటువంటి గంటలమ్మ తల్లి అమ్మవారి పండుగ గురువారం ఘనంగా నిర్వహించారు. గంటాలమ్మ తల్లి అమ్మవారిని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదంతో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామిని దర్శించిన స్పీకర్ అయ్యన్న

**నర్సీపట్నం, మే 22, ప్రభాతవార్త**



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నర్సీపట్నం మున్సిపాలిటీ 20వ వార్డు కృష్ణాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారిని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి కూడా ఆయనతో పాటు ఉన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు స్పీకర్ దంపతులను పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ఈ పూజా కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులతో మీరు మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## పేటలో అన్నా క్యాంటీన్‌కి శంకుస్థాపన



**పాయకరావుపేట, ప్రభాతవార్త**

పాయకరావుపేట ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో పేద ప్రజల కోసం ఏర్పాటు చేసే అన్న క్యాంటీన్ కు రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర ,వంగలపూడి అనిత ల చేతుల మీదుగా గురువారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాయకరావుపేట ప్రజలు వారికి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## ఆగస్ట్ 15 నుంచి 22 వరకు మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు

**- జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర**

**నర్సీపట్నం, మే 22, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ అభిమానుల సంఘం ఉపాధ్యక్షులు జాజుల రమణబాబు ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుంచి 22వ తేదీ వరకు పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను నర్సీపట్నంలో నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర తెలిపారు. గురువారం ఈ కార్యక్రమాలకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రోజుకోక కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు, పాటల పోటీలు, డాన్స్ పోటీలు, వీర మహిళలకు సత్కారం, ఆలయాల్లో ప్రత్యేక పూజలు, జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ




కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీలు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, టౌన్ సీనియర్ నాయకుడు మీసాల సత్యనారాయణ, సత్యనారాయణమూర్తి, మామిడి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పాయకరావుపేట మండల నూతన అధ్యక్షులుగా చించలపు ప్రదీప్

**పాయకరావుపేట రూరల్, మే 22, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట మండల నూతన అధ్యక్షులుగా మండలంలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన పార్టీ యువ నాయకులు, సీనియర్ నేత చించలపు ప్రదీప్ (పద్దు) నియ మితులయ్యారు. ఈ మేరకు గురువారం పాయకరావుపేట నియోజకవర్గం, అడ్డురోడ్డులో నిర్వహించిన పార్టీ "మినీ మహానాడు" సభలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేట మండలానికి కొత్త అధ్యక్షులుగా చించలపు ప్రదీప్‌ను నియమించామని వేదికపై నుంచి ప్రకటించారు. దీంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబంగా ప్రదీప్ కుటుంబానికి మండలంలో మంచి పేరు ఉంది. ప్రదీప్ పెదనాన్న చించలపు సూర్యనారాయణ గతంలో శ్రీరాంపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ గా పని చేశారు. ప్రదీప్ తండ్రి చించలపు రామారావు ప్రస్తుతం శ్రీరాంపురం ముఠా కాలువ నీటిసంఘం అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. 2003లో రాజకీయాల్లోకి ప్రవేశించిన చించలపు ప్రదీప్ 2004లో జరిగిన శ్రీరాంపురం ముఠాఛానెల్ ఎన్నికల్లో నీటిసంఘం ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభంజనంలోనూ నీటి సంఘం ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించారు. ఆ తరువాత



జరిగిన నీటి సంఘం ఎన్నికల్లోనూ ప్రెసిడెంట్‌గా పోటీ చేసి ముఠా ఛానెల్ ప్రెసిడెంట్ గా రెండవసారి ఎన్నికై రికార్డు సృష్టించారు. గ్రామ అధ్యక్షులుగా ఉండి.. 2019 నుంచీ ఇప్పటి వరకూ తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులుగా పని చేస్తున్నారు. గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి వంగలపూడి అనిత విజయానికి ప్రదీప్ చిత్తశుద్ధితో కృషి చేశారు. తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుంచీ పార్టీ పాయకరావుపేట మండల శాఖ అధ్యక్షులుగా ఏటి అవతల గ్రామాల నుంచి ఇప్పటివరకూ ఏ నాయకులనూ నియమించలేదు. తొలిసారి ఏటవతల గ్రామమైన శ్రీరాంపురం నుంచి ప్రదీప్‌ను పార్టీ మండల ప్రెసిడెంటుగా నియమించడంతో పార్టీలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పాయకరావుపేట నియోజకవర్గంలో

## పార్టీ అధ్యక్షులు వీరే.!

**- నియోజకవర్గ పార్టీ కన్వీనర్ గా "కొప్పిశెట్టి"**

**నక్కపల్లి, ప్రభాతవార్త**








పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన నాలుగు మండలాలకు మండల పార్టీ అధ్యక్షులను జిల్లా మినీ మహానాడు వేదికగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం ప్రకటించారు. ఈ అధ్యక్షుల ప్రకటనతో పాటు పాయకరావుపేట నియోజకవర్గం సీనియర్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ కు ఉన్నత స్థానం దక్కింది. పార్టీ నమ్ముకుని పనిచేస్తూ పార్టీ కోసం జైలు జీవితం అనుభవించి 2024 ఎన్నికల్లో అనితమ్మ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన కొప్పిశెట్టి వెంకటేష్ కు ఉన్నతమైన గౌరవం దక్కింది. ఇది ఇలా ఉండగా ఎస్. రాయవరం మండల పార్టీ అధ్యక్షుడిగా ఉన్న అమల కంటి అబద్ధంలను రెండో దప కొనసాగిస్తూ ప్రకటించారు. నక్కపల్లి మండలానికి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గా ఉన్న గింజల లక్ష్మణరావు అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా నానేపల్లి రాఘవులను ప్రకటించగా, కోటవురట్ల మండలానికి అధ్యక్షులుగా పెట్ల లింగం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్, పాయకరావుపేట పట్టణ దేశం అధ్యక్షుడిగా యాళ్ల వరహాలు, మండల అధ్యక్షులుగా చించలపు పద్దు తోపాటు ప్రధాన కార్యదర్శిగా బొందు కాశీ విశ్వనాధులను ప్రకటించారు. ఊహించిన విధంగా ఊహించిన విధంగా పార్టీ అధ్యక్షులు మార్పు చేస్తూ యువకులకు అధిక ప్రాధాన్యత కల్పించారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ కష్టపడినందుకు పార్టీ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మంచి గుర్తింపు ఇచ్చారని అదే స్ఫూర్తితో పనిచేస్తానని అన్నారు. కొప్పిశెట్టి వెంకటేష్ కు నియోజకవర్గ కన్వీనర్ బాధ్యతలను అప్పజెప్పడం పట్ల పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. ముందుగా పాయకరావుపేట నియోజకవర్గంలో జైలు జీవితం అనుభవించిన వారిలో వెంకటేష్ ఉన్నారన్న విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర ఆశ్చర్యానికి లోనయ్యారు. మీకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటాదని వెంకటేష్ కి ధైర్యం చెప్పారు.

### నవర నూకరాజు శర్మకు సత్కారం

**నక్కపల్లి, ప్రభాతవార్త**

హనుమాన్ జయంతి సందర్భంగా నక్కపల్లి పట్టణానికి చెందిన సంఘ సేవకులు నవర నూకరాజు శర్మ గ్రామ పెద్దలు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన పలువురు హనుమాన్ ఆలయం వద్ద గురువారం ఆయన సేవలను గుర్తిస్తూ ఘనంగా సత్కరించారు.



## మే 21 నుంచి జూన్ 21 వరకు జిల్లాలో యోగాంధ్రా కార్యక్రమాలు

**- ప్రజలందరూ భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి, మే 22, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు గ్రామ, వార్డు, మండలం, జిల్లా కేంద్రంలో ప్రతి రోజు యోగాంధ్రా 2025 కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కాలెక్టరేట్ మినీ మీటింగ్ హాలు నుండి "యోగాంధ్ర 2025" మాసోత్సవాల నిర్వహణపై అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సి పల్ కమిషనర్లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని.. "యోగాంధ్ర 2025"పై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ముందస్తు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జూన్ 21న విశాఖపట్నం రామకృష్ణ బీచ్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సమక్షంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మన జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామ స్థాయి వరకూ జరిగే యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం జిల్లాస్థాయి నుండి మండల స్థాయి, గ్రామ స్థాయి నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాలో మే 21 నుంచి జూన్ 15 వరకు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని, జూన్ 16 నుంచి 21వ తేదీ వరకు గుర్తించిన ప్రాంతాల్లో డెమానిస్ట్రేషన్ ఉంటుందన్నారు.సాధారణ పరిపాలనా శాఖ అధికారులు, విద్యా, సచివాలయ, టూరిజం, క్రీడా, ఆయుష్ తదితర ప్రముఖ శాఖల కీలక భాగస్వామ్యం ఉంటుందని వెల్లడించారు. అందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్,యాప్ రూపొందించి అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు, ఈ నెల 26 నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రాథమిక దశలో అనగా మే 21 నుంచి 27వ తేదీ వరకు జిల్లా స్థాయిలో టీవోటీలను గుర్తించి శిక్షణ అందిస్తామని, 28వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు మండల లెవెల్ లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఉంటుందని, జూన్ 04 నుంచి 16వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయిల్లో శిక్షణలు నిర్వహించాలన్నారు. మే 28 నుంచి జూన్ 03వ తేదీ వరకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, దానిలో భాగంగా వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు అందజేయాల న్నారు. జూన్ 16న ఫ్యామిలీ యోగా, 17న సీనియర్ సిటిజెన్లకు ప్రత్యేక యోగా, 18, 19వ తేదీల్లో ప్రత్యేక పోటీలు నిర్వహించా లన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా,మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలు నియమించాలన్నారు. ప్రత్యేకించి మండల స్థాయిలో మహిళా స్వయం సహాయక సంఘాలు, ఉఐది హామీ కూలీలు, పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఎస్‌హెచ్‌జీ,ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలు మొదలైన శాఖలను సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారుల సమన్వయంతో అన్ని గ్రామ, వార్డు, మండలం, మున్సిపాలిటీ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని తెలిపారు. జూన్ 5 నుంచి 7వ తేదీ వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం, జూన్ 16వ తేదీన కుటుంబ సభ్యులందరూ యోగాలో పాల్గొనేలా చేయడం 17వ తేదీన సీనియర్ సిటీజన్లతో యోగా, 18, 19వ తేదీల్లో 75



సం.లు నిండిన వారు యోగాలో పాల్గొనేలా ప్రోత్సాహించడం, ప్రతి స్థాయిలో బాగా యోగా చేసిన వారికి బహుమతి ప్రధానం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జూన్ 17 నుంచి 20వ తేదీ వరకు యోగా పోర్టల్ నందు నమోదు చేసుకున్న వారి వివరాలు, ప్రతిస్పందన సేకరణ, 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆమె వివరించారు. నెల రోజుల పాటు గ్రామ, వార్డు,మండల,జిల్లాస్థాయిలోజరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర వర్గాల వారు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ వెబ్ సైట్ నందు తమ పేర్లు నమోదుచేసుకొని పాల్గొనాలన్నారు. ప్రజలంతా ఈ నెల రోజులు జరిగే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజయవంతం చేయాలన్నారు. అందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన పెంచాలన్నారు. ప్రజలు, వివిధ సంస్థలు, మీడియా సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు యోగా మంత్‌లో భాగంగా శిక్షణలు,ప్రత్యేకయోగాలు.. నిర్వహించి, స్వర్ణాంధ్ర లక్ష్యాల్లో భాగంగా హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ వై సత్యన్నారాయణ రావు, ఎన్ ఎ ఓ బి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె మనో రమ, జిల్లా ఆయుష్ అధికారి కె లావణ్య, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మూనిసిపల్ కమీషనర్లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే చర్యలు తప్పదు

**- జిసిసి రాష్ట్ర చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్ హెచ్చరిక**





**పాడేరు, మే 22, ప్రభాతవార్త**

మన్యం జిల్లా పార్వతీపురంలో జీసీసీ కార్యాలయాన్ని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్ గురువారం ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎవ్వరూ చెడ్డ పేరు తెచ్చే విధంగా పనిచేయవద్దని ఒకవేళ ఎవరైనా చెడ్డ పేరు తెస్తే కచ్చితంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ప్రతి హాటిచేమ్స్లో రైతులకు ప్రజలకు జీసీసీ ద్వారా నిత్యవసర సరుకులు అందించే కార్యక్రమం జరుగుతుందని దానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ఎక్కడ అవకతవకలు జరిగిన చర్యలు తప్పవని ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లటానికి సిద్ధంగా ఉన్నానని కాంట్రాక్ట్ ఉద్యోగుల విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళమన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా జీసీసీ ఉద్యోగస్తులు తీరుఉండాలని ప్రజలతో మమేకమవుతూ జీసీసీ నుండి అందిస్తున్న సరుకులు నేరుగా ప్రజలకు అందే విధంగా చూడాలని జీసీసీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎన్నడూ లేని విధంగా జీసీసీ ఉద్యోగస్తులను అనేకమందికి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని ఒకటో తారీకు నుండి అన్ని డిఆర్డిపోల్లో జీసీసీ ద్వారా ప్రజలకు నిత్యవసర సరుకులు అందిస్తున్నామన్నారు. ప్రతి జీసీసీ ఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాలని పనిచేయాలని జీసీసీ పై ప్రజల్లో నమ్మకం కలిగించాలని ప్రజలు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులు జీసీసీ ఏ కొనుగోలు చేసే విధంగా అధికారులు వ్యవహరించాలని రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఇప్పటికే కాఫీ ప్రపంచ స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకువెళ్లారని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర విశిష్ట చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర టిడిపి నాయకులు పాండురంగ స్వామి, సుబ్బారావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పుల గొట్టాపు వెంకట నాయుడు, గుంత రెడ్డి రవికుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు, బోను చంద్రమౌళి, బోను దేవి, మండల పార్టీ అధ్యక్షులు రౌతు వేణుగోపాల్, నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సీతానగరం పాల్గొన్నారు.

## పాడేరు ఆర్టీసీ డిపోకు ఇంధన పొదుపు ప్రశంసాపత్రం

**పాడేరు,మే22, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డిపోనకు రాష్ట్ర వ్యాప్త ఆర్టీసీ ఇంధన పొదుపు లక్ష్యాలు సాధనలో భాగంగా ప్రశంసా పత్రం వచ్చినట్లు అల్లూరి జిల్లా ప్రజా రవాణా అధికారి (డీపీటీవో) టి.ఉమామహేశ్వరరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఈనెల బుధవారం విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు నుంచి ప్రశంసా పత్రాన్ని డీపీటీవో అందుకున్నారు. అల్లూరి జిల్లా పాడేరు డిపోకు ఇచ్చిన టార్గెట్ ఒక లీటరుకు 4.59 కె.ఎం.పి.ఎల్. కాగా 2024 2025 సంవత్సరానికి గాను ఆ టార్గెట్కు అధిగమించి 4.70 కె.ఎం.పి.ఎల్. రావడంతో ఈ ప్రశంసా పత్రం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. దీనికి కారణమైన పాడేరు డిపో కు చెందిన డ్రైవర్లు, కండక్టర్లు, గేరేజీ సూపర్వైజర్లు, సిబ్బంది మరియు ఎస్.డి.ఐ., అందించిన సహాయ సహకారాలతో సాధించగలిగామని డీపీటీఓ ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. భవిష్యత్తులో పాడేరు డిపో అభివృద్ధికి డిపో కార్మికులంతా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని ఆకాంక్షిస్తున్నట్లు డీపీటీవో ఆన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క ప్రాధాన్యతపై అవగాహన

**పాడేరు, మే 22, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో నేడు అనగా గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థినీ విద్యార్థులకు వాలంటీర్లకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి మాట్లాడుతూ యోగాసనాల వలన విద్యార్థిని విద్యార్థులకు మానసికమైనటువంటి ఉల్లాసంతో పాటు ఏకాగ్రతను పెంచుకోవచ్చని అయన ఆన్నారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ కళాశాలలో యోగాపై వ్యాసరచన డిబేట్ క్విజ్ పోటీలు నిర్వహిస్తామని అందరూ విధిగా హాజరై సద్వినియోగం చేసుకోవాలని అలాగే వాలంటీర్లు దత్తత గ్రామాలలో ప్రజల్లో యోగా యొక్క ప్రాముఖ్యతని తెలియజేయాలన్నారు.ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ 2025 వ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క థీమ్ యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్( ఒకభూమి ఒక ఆరోగ్యం కోసం యోగ) గూర్చి వాలంటీర్లు ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. అందరూ యోగాసనాలు అలవాటు చేసుకోవడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చునని కావున ప్రతిరోజు రోజుకి రెండు మూడు గంటలు యోగ అలవాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జానకిరామ్,సిహెచ్ అచ్యుత్, జువాలజీ విభాగధిపతిజి. దామోదర్ రావు, గణిత శాస్త్ర అధ్యాపకురాలు ప్రసన్న విద్యార్థిని విద్యార్థులు వలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు మారుమూల గ్రామాలకు వెళ్లకుండా చూడండి.. డిఎస్పీ సాయిప్రశాంత్

**రాజవొమ్మంగి, మే 22, ప్రభాతవార్త**



ప్రజాప్రతినిధులు, మావోయిస్టులు హిట్ లిస్టు ఉన్నవారు మారుమూ ల గ్రామాలకు వెళ్లకుండా ముందుస్తుగా వారికి తెలియజేయాలని రంపచోడవరం డిఎస్పీ సాయిప్రశాంత్ రాజవొమ్మంగి సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడుకి సూచించారు. గురువారం పాడేరు జిల్లాకేంద్రం నుండి వస్తూ రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ ను డిఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల ఏడో తేదీన వై. రామవరం మండలం యార్లగడ్డ పంచాయితీ శేషరాయి అటవీ ప్రాం తంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఇద్దరు మావోయిస్టులు చనిపోయిన విషయం తెలిసిందే. 21 తేదీన చత్తిష్ ఘడ్ నారాయపూర్ జిల్లా మాడ్ అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావుతో సహా 27 మంది మావోయిస్టులు చనిపోవడం జరిగింది. ఈనేపథ్యంలో విధులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసులు అనుమతులు లేకుండా ప్రజాప్రతినిధులు, హిట్ లిస్టులో ఉన్నవారు మారుమూల ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలను పాటించాలన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి. ఐ. సన్యాసినాయుడు, ఎస్.ఐ నరసింహామూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రామరాజ్యం 9వ వర్ధంతి వేడుకలు


**కొయ్యూరు మే 22 ప్రభాతవార్త**



"బడుగు" బలహీన వర్గాల సమస్యల సాధనలో ముందు వరసలో ఉండి, వారికి "రామరాజ్యం " అందించాలన్న పట్టుదలతో పోరాడిన ఏకైక మన్య వీరుడు దివంగత మాజీ ఎంపీపీ, సిపిఐ నేత కామ్రేడ్ బడుగు రామరాజ్యం అంటూ పలువురు వక్తలు కొనియాడారు. మండలంలోని కించవానిపాలెంలో గురువారం బడుగు రామరాజ్యం తొమ్మిదవ వర్ధంతిని కుటుంబ సభ్యులు బడుగు రామకృష్ణ, ప్రస్తుత ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు ఉమామహేశ్వరరావు, బిజెపి నేతలు సుబ్రహ్మణ్యం, అరిమెల రాజు, రీమల చంద్ర రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు, వియ్యపు నానాజీ, గోకిరి చిన్నారావు, మొల్ల నాగరాజు, అలాగే రామరాజ్యం స్నేహితులు వడపల లింగమూర్తి, బుచ్చి మాస్టారు, పడవల చక్రవర్తి, మైకేల్ శ్రీను, మరియు పలువురు నేతలు, అభిమానులు, కుటుంబ సభ్యులు స్మారక స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించి, విద్యార్థి దశ నుండి, మావోయిస్టు ఉద్యమం తో సహా, రాజకీయాలవరకు రామరాజ్యం ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు.పలు సమస్యలపై నిరుపేదలు, గిరిజనుల కొరకు రామరాజ్యం చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన లేని లోటు ఏజెన్సీకి ఇప్పటికీ తీరలేదని విచారం వ్యక్తం చేశారు.

## దుర్గానగరంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

**రాజవొమ్మంగి, మే 22, ప్రభాతవార్త**



చికిలింత పంచాయితీ దుర్గానగరం గ్రామంలో గురువారం జడ్డంగి పి. హెచ్. సి వైద్యాధికారి డా. నాగార్జున పర్యవేక్షణలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది 50 మందికి బి. పి., సుగరు పరీక్షలతో బాటు ఇతర వ్యాధులకు మందులను ఇవ్వడం జరిగింది. వర్షాలు వలన దోమలు పెరిగే అవకాశం ఉన్న రీత్యా ప్రతీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెల్త్ అసిస్టెంట్ కోండ్ల రాజబాబు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హెచ్. వి. బి. వి. రమణ, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ కోండ్ల రాజబాబు, ఏ ఎన్. యం లు యం. కన్నయ్యమ్మ, యం. సింహాద్రి, 104 పైలట్ శివకనకరాజు, ఆశవర్కర్లు కె. పద్మ, జె. సత్యవతి, కె. పార్వతి, ఎస్. లక్ష్మీ, యం. విజయలక్ష్మీ విధులను నిర్వహించారు.

## పోలవరం ముంపు గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి

**- చింతూరు ఐటీడిఏ పరిధిలో కొలిక్కి వస్తున్న ఆర్అండ్అర్**

**చింతూరు మే 21 ప్రభాతవార్త**



పోలవరం ఫేస్ 1బి ముంపులో ఉన్న 32 గ్రామాల్లో చింతూరు ఐటీడిఏ చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి అయింది. చింతూరు ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ 32 గ్రామాల్లో గ్రామసభలను ఇప్పటికే పూర్తి చేశారు. ఆయా గ్రామల ప్రజలకు పునరావాస కాలనీ గురించి స్థలం కే టాయింపు, గృహ నిర్మాణం, కాలనీలు నిర్మించే ప్రాంతం, గిరిజనులకు భూమికి భూమి కేటాయింపు వంటి అంశాలపై ప్రతి గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, పిడిఎఫ్ కమిటీ సభ్యులు, పెసా కమిటీ మీడియా ప్రతినిధులతో చింతూరు ఐటీడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ గురువారం చింతూరు ఐటీడిఏలో కీలక ప్రజాభిప్రాయ సేకరణ చెపట్టారు. గిరిజన కుటుంబాలకోసం రంపచోడవరం డివిజన్లోని అడ్డతీగల, గంగవరం, రాజవోమంగి మండలాలలోని వివిధ గ్రామాలల్లో, జంగారెడ్డి గూడెం డివిజన్లో ఉన్న జీలుగుమిల్లి, బుట్టయి గూడెం మండలాల్లో ఉన్న గ్రామాలల్లో భూములను గుర్తించడం జరిగిందని, మరియు గిరిజనేతరుల కొరకు తాడ్వాయిలో ఇప్పటికే 300 ఎకరాలు పైన భూమిని అర్ ఆర్ కాలనీ కొరకు గుర్తించడం జరిరిగిందని తెలిపారు. ఒక వారం తరువాత నుండి నిర్వాసితులకు రంపచోడవరం డివిజన్ మరియు పశ్చిమ గోదావరి జిల్లాలో తాడ్వాయి,జిలుగుమిల్లి, బుట్టాయగూడెం మండలాల్లోని గ్రామాలల్లో ఉన్న భూములను ప్రత్యక్షంగా చూపించాటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ప్రాజెక్ట్ అధికారి పేర్కొన్నారు. మరో పది రోజుల్లో గ్రామ సభల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని అర్హులుగా గుర్తించి సచివాలయంలోని నోటీసు బోర్డులో వివరాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు సమర్పించిన నిర్వాసితులు కొంత సమన్వయం పాటించాలని, నిర్వాసితులు అందరూ భూములను చూసి నచ్చిన వెంటనే తీర్మానం ఇస్తే తదుపరి ప్రక్రియ వేగవంతం చేయటం జరుగుతుంది అనిపేర్కొన్నారు. కొన్ని గ్రామాలలో అర్ ఆర్ ప్యాకేజీ లో ఉండి హౌస్ హోల్డ్స్ సర్వే లేని గ్రామాలను గుర్తించి వాటికి తదుపరి ప్రతిపాదనలు పంపటం జరుగుతుందన్నారు. గ్రామసభలు పూర్తి అయిన గ్రామాలల్లో కొంత మంది ఇంకా ఫిజికల్ డాక్యుమెంట్స్ సమర్పించని వారు వెంటనే సచివాలయంలో సమర్పించాలి అని, ఒక వేళ ఫిజికల్ డాక్యుమెంట్స్ సమర్పించి ఉంటే మరల ఇవ్వాల్సిన అవసరం లేదు అని అన్నారు. అదే విధంగా ఒక పిడిఎఫ్లో ఉన్న కుటుంబ సభ్యులు అందరి ఫిజికల్ డాక్యుమెంట్స్ విధిగా సచివాలయంలో ఇవ్వలని, ముఖ్యంగా గ్రామ సభలో దరఖాస్తులు ఇచ్చిన వారు మరల దరఖాస్తులు ఇవ్వవలసిన అవసరం లేదు అని స్పష్టం చేశారు. నిర్వాసితుల అందరికీ న్యాయం చేసేందుకు తాము చిత్త శుద్ధితో ఉన్నాము అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అందరూ నాలుగు మండలాల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మరియు తహశీల్దార్లు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ విజయం గర్వకారణం

**కొయ్యూరులో కూటమి.. కాకరపాడులో బిజెపి అధ్యక్షుడు నేతృత్వంలో తిరంగా ర్యాలీ**

**కొయ్యూరు, మే 22, ప్రభాతవార్త**

ఆపరేషన్ సింధూర్ విజయాన్ని హర్షిస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు గురువారం మండల కేంద్రమైన కొయ్యూరులో కూటమి నేతల ఆధ్వర్యంలోనూ కాకరపాడులో మండల బిజెపి అధ్యక్షుడు సంపరి



శివకుమార్ నేతృత్వంలోనూ తిరంగా విజయ యాత్ర ర్యాలీ నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్,ప్రధాన కార్యదర్శి పద్మరాజు అధ్యక్షతన వేరువేరుగా నిర్వహించిన తిరంగా విజయ యాత్ర ర్యాలీలో బీజేపీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు కురుసా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొయ్యూరు నుండి రాజేంద్రపాలెం ఎంపీడీవో కార్యాలయం వరకు కూటమి నేతలు కార్యకర్తలు, అభిమానులతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రై కార్ డైరెక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ అమాయక ప్రజలపై ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా ఉగ్ర స్థావరాలపై భారత్ త్రిదళ సేనలు మెరుపు దాడులు నిర్వహించడం అభినందనీయమన్నారు. కేంద్ర కాఫీబోర్డు సభ్యుడు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూఅమాయకులైన హిందువులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి హతమార్చిన ఉగ్రవాదాన్ని అంతమొందించడం తోపాటు ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్కు గుణపాఠం చెప్పే రీతిలో ప్రధాని నరేంద్రమోడీ ఉక్కు సంకల్పంతో భారత్ సత్తా నిరూపించారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచులు మా కాడ బాలరాజు, పీట సింహాచలం,జలుమూరి వెంకటలక్ష్మీ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమెల రాజు, మేడిపోయిన చిన్న, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాని, జనసేన మండల అధ్యక్షుడు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు సాగిన బుజ్జి బాబు, మండల మహిళా అధ్యక్షురాలు సెగ్గే భావన సాయి జయంతి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రరావు, నేతలు చక్రరావు,దేవుడు, బాచి, సత్యనారాయణ రాంబాబు పలువురు పాల్గొన్నారు.

## గిరిజన సలహా మండలిలో మైదాన గిరిజనులు వద్దు: ఆదివాసీపార్టీ

**చింతపల్లి, మే 22, ప్రభాతవార్త**

గిరిజన సలహా మండలి(టిఏసి)లో మైదాన గిరిజనులు వద్దని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. గురువారం ఆయన మాట్లాడుతూ 5వ షెడ్యూల్డ్ భూభాగంలో విధాన పరమైన నిర్ణయాలు తీసుకోవడానికి 1950 జనవరి 26వ తారీఖున రాజ్యాంగంలో గిరిజన సలహా మండలి(టిఏసి)ని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుకు ఆమోదించ బడిందని,గిరిజన సలహా మండలిలో చైర్మన్ మరియు సభ్యులు 5వ షెడ్యూల్డ్ ప్రాంతానికి చెందిన ఆదివాసీలైతేనే 5వ షెడ్యూల్డ్ భూభాగంలో విధాన పరమైన నిర్ణయాలు సరిగ్గా ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం ఏర్పాటై సంవత్సర కాలం తర్వాత ఆదివాసీల డిమాండ్తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన గిరిజన సలహా మండలిలో మైదాన ప్రాంతానికి చెందిన గిరిజనులు సభ్యులుగా ఉన్నారన్నారు.వాస్తవానికి రాజ్యాంగంలో 5వ షెడ్యూల్డ్,గిరిజన సలహా మండలి ఏర్పాటు సమయంలో వారు గిరిజనులే కాదనీ,రకారకాల కారణాలతో వారు గిరిజన జాబితాలోకి చేరి గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ లను అనుభవిస్తున్నారు.దీంతో నిజమైనా, అమాయకమైన ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాజ్యాంగంలో 5వ షెడ్యూల్డ్, గిరిజన సలహా మండలి 5వ షెడ్యూల్డ్ భూభాగంలో నివశించే వారికోసం తప్పా మైదాన గిరిజనుల కోసం కాదని, 5వ షెడ్యూల్డ్తో




సంబంధం లేని మైదాన గిరిజనులు సభ్యులుగా ఉన్న గిరిజన సలహా మండలితో 5వ షెడ్యూల్డ్ భూభాగంలో నివసించే ఆదివాసీల భవిష్యత్తుకు నష్టం జరుగుతుందని, ఈ గిరిజన సలహా మండలి ఏర్పాటుపై ఆదివాసీలు హర్షం వ్యక్తం చేయడం లేదన్నారు. గవర్నర్, ముఖ్యమంత్రి పునరాలోచన చేసి గిరిజన సలహా మండలిలో సభ్యులుగా ఉన్న మైదాన గిరిజనులు తొలగించి, 5వ షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీలను గిరిజన సలహా మండలి సభ్యులుగా నియమించాలని కోరారు. మైదానప్రాంత గిరిజనులకు మైదానంలో ఉన్న ఐటీడీఏ డైరెక్టర్లుగా, మైదానంలో వివిధ పదవులలో నియమించి సముచిత గౌరవం ఇవ్వాలని భారత్ ఆదివాసీపార్టీగా కోరుతున్నామన్నామని రాజబాబు అన్నారు.

## మీడియా పాత్రికేయులు సమాజానికి మార్గదర్శకం కావాలి

**- అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి**

**అరకు రూరల్, మే 22 ప్రభాతవార్త:**

ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ మండల కేంద్రం పోలీసు సర్కిల్ కార్యాలయంలో అరకులోయ మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ పత్రిక సంఘం నాయకులు అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి. అరకు .ఎస్ఐ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ పత్రిక సంఘం అరకులోయ,అనంతగిరి, డుంబ్రిగూడ, మండలంలో నూతన కార్యవర్గం సభ్యులు ఎన్నుకొన్న సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ నాయకులకు పోలీస్ అధికారులను పరిచయం చేసుకొన్నారు. సీఐ హిమగిరి మాట్లాడుతూ పాత్రికేయులు సమాజానికి మూలస్తాంభంగా నిలవాలని, మూఢనమ్మకాలపై పత్రికల ద్వారా అవగాహన కల్పించాలని, మత్తు పదార్థాలపై, గంజాయి రవాణా సరఫరాపై అవగాహన కల్పించాలని సూచించారు. మీడియా పాత్రికేయులు, పోలీసులు సమాజంలో ఫ్రెండ్లి పోలీసు విధానంలో నడుచుకోవాలని వారు సూచించారు.నూతనంగా ఎన్నికైన ఏపీడబ్ల్యూజేఎఫ్ సంఘం నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అరకు ఎస్సై గోపాల రావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ మండలకమిటీ మండల అధ్యక్షుడు త్రినాథ్, ఉపాధ్యక్షుడు శ్యామల్,ప్రధాన కార్యదర్శి సింహాచలం, కార్యదర్శి డేవిడ్, జిల్లాప్రధాన కార్యదర్శి రహీం,కోశాధికారి సింహాద్రి,సహాయకార్యదర్శి హెచ్.పీ. రామా నాయుడు,సభ్యులురామన్న,బుజ్జిబాబు,రాంబాబు,సన్యాసిరావు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్ను కలిసిన చైర్మన్ దొన్నుదొర

**- విద్య, పర్యాటక సమస్యలను పరిష్కరించాలని, క్రీడ పాఠశాలలు ఏర్పాటు చేయాలని వినతి**

**అరకులోయ, మే 22, ప్రభాతవార్త**



రాష్ట్ర మానవ వనరులు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ను గురువారం తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర విజయవాడలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లాలోని అరకులోయ నియోజకవర్గం లో నెలకొన్న సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా విద్య, పర్యాటక సమస్యలను పరిష్కరించాలని, గిరిజన క్రీడాకారుల కోసం క్రీడా పాఠశాలలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదే విషయమై చైర్మన్ దొన్నుదొర విలేకరులతో ఫోన్లో మాట్లాడుతూ అరకులోయ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని, అలాగే పర్యాటక ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి నారా లోకేష్ ను కోరినట్లు తెలియజేశారు. అరకులోయ నియోజకవర్గంలో గిరి విద్యార్థుల ఉన్నత చదువుల కొరకు ఇంజనీరింగ్ కళాశాలను, బి.ఎడ్,డిఎడ్ కళాశాలను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పర్యాటక ప్రాంతాలైన అరకులోయ మండలంలోని మాడగడ సన్రైజ్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరామన్నారు. దీనితో పాటు ఉప్ప, తారాబు జలపాతాలను పర్యాటక పరంగా అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు. గత వైసిపి పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని దీనివలన గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపామన్నారు. ఈ నేపథ్యంలో అరకలోయ నియోజకవర్గంలో గిరి విద్యార్థుల ఉన్నతాభివృద్ధి కొరకు కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలియజేశారు. కాగా క్రీడల్లో ప్రతిభ ఉన్న ఎంతోమంది గిరి క్రీడాకారులు ఉన్నారని, అయితే వారికి తగిన శిక్షణ అందివ్వకపోవడంతో వారి ప్రతిభ మరుగన పడుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని అరకులో క్రీడా పాఠశాలలను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చేలా చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. దీనికి మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ఒంబి రోడ్డు వెంటనే నిర్మించాలి

**డుంబ్రిగుడ, రూరల్ మే22, ప్రభాతవార్త**



మండలంలోని కంద్రున్న పంచాయతీ ఒంబి రోడ్డు నిర్మించడంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రావెల్ రోడ్డుతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆ గ్రామానికి చెందిన గిరిజనులు వాపోతున్నారు. చినుకు పడితే కాలినడక నడిచేందుకు కూడా అవకాశం లేకుండా పోతుందని కనీసం 108 వాహనం నడిచేందుకు కూడా వీలు లేకుండా పోతుందని గతంలో అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత గిరిజనులు వాపోతున్నారు.

# నాడు నేడు గిరిజన ప్రాంతం అభివృద్ధి చేసింది టిడిపినే

- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి సత్తా చాటాలి
- మహానాడులో పిలుపునిస్తున్న అరకు పార్లమెంటరీ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు,మే22, ప్రభాతవార్త**

మన్యం జిల్లా పార్వతీపురంలో జరిగిన అరుకు పార్లమెంటరీ స్థాయి మహానాడు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అరకు పార్లమెంటరీ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతాన్ని నాడు నేడు అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని తెలుగుజాతి కోసం ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక ఐటిడిఏలు ఏర్పాటు చేసి చదువుకున్న వారికి ప్రత్యక డీఎస్సీల ద్వారా మహిళ డీఎస్సీల ద్వారా ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ దన్నారు. గిరిజన ప్రాంతాల్లో అన్ని శాఖల్లో ఖాళీ పోస్టులను గిరిజన అభ్యర్థులచే నింపిన ఘనత తెలుగుదేశం పార్టీ కానీ జీవో నెంబర్ 275 జీవో నెంబర్ 3 ద్వారా అందరికీ ఉపాధ్యాయ పోస్టులు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీడీ నన్నారు.గిరిజన ప్రాంతాల్లో గురుకులాలు జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఐటిఐలు ,జిల్లా స్థాయి ఆసుపత్రిలు, మారుమూల గ్రామాల్లో రోడ్లు, మంచినీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదన్నారు.మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళా ఆర్థిక అభివృద్ధికి కృషిచేసిన ఘనత చంద్రబాబుదన్నారు. అరుకు కాఫీనే ప్రపంచ స్థాయిలో తీసుకెళ్లిన చరిత్ర సిఎం నారా చంద్రబాబు నాయుడు కి దక్కుతుందన్నారు యువగళం పాదయాత్ర ద్వారా నారా లోకేష్ అనేక సమస్యలు తెలుసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి నేడు కృషి చేస్తున్నారని గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం శూన్యమని గత వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలే పరిపాలించారని కేవలం దోచుకోవడమే పనిగా వైసిపి ప్రభుత్వం నడిచిందని అందుకే ప్రజలు ప్రతిపక్ష హోదాకూడాఇవ్వలేదని శ్రావణ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు అయినప్పటి నుంచి గిరిజన ప్రాంతం అభివృద్ధి చేసింది టిడిపి అన్నారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధిపై గ్రామస్థాయిలో ప్రచారం చేయవలసిన బాధ్యత కార్యకర్తలదేనని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ కూటమి ప్రభుత్వం విజయకేతనం ఎగరవేయాలని ఆదిశగా ప్రతిఒక్క కార్యకర్తలు పనిచేయాలని శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పై నిత్యం ప్రజల్లో ప్రచారం జరగాలని గిరిజన ప్రాంత అభివృద్ధి పై అలాగే జీవో నెంబర్ 3 స్థానంలో మరో జీవో తెచ్చే విధంగా ప్రభుత్వం పార్టీ చర్యలు తీసుకోవాలని తీర్మానాన్ని జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లబోతున్నామని ఈ సందర్భంగా పార్లమెంటరీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్థానిక ఎమ్మెల్యే విజయ చంద్ర కురుపాం ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ జగదీశ్వరి, రంప చోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి,పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, పాలకొండ నియోజక వర్గ ఇంచార్జ్ భూదేవి, సాలూరు మాజీ ఎమ్మెల్యే బొంజుదేవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బొర్రా నాగరాజు, కొట్టగుళ్లి సుబ్బారావు, ఎంవివి ప్రసాద్, వీరేష్ చంద్ర దేవ్ అధిక సంఖ్యలో పాల్గొని పార్లమెంట్ మహానాడును విజయవంతం చేశారు.

## ఎం.డియా ఆపరేటర్స్, హెల్పర్స్‌ను కొనసాగించాలి

**ముంచంగిపుట్టు, మే 22, ప్రభాతవార్త**



ఎండియు వ్యవస్థ రద్దు నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని, ఎండియు ఆపరేటర్స్ మరియు ఎల్పర్స్నను యధావిధిగా కొనసాగించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు వి. కొండలరావు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు ఒక కోటి 45 లక్షల మంది రేషన్ కార్డు లబ్దిదారులు ఉన్నారని ఈ రేషన్ లబ్ధిదారులు కోసం నాటి జగనన్న ప్రభుత్వం ఎం .డి.యి వ్యవస్థ (పథకం) ద్వార 9260 మంది ఆపరేటర్లను నియమించి అదేవిధంగా మొత్తం18 వేల మంది హెల్పర్లను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం నియమించిందని, రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇంటికే బియ్యం చేరేలా ఎటువంటి అవినీతి, అక్రమాలు జరగకుండా ఉండేందుకు ఈ ఎండియు వ్యవస్థ తీసుకోస్తే ప్రజలకు ఉపయోగపడే పథకాలు జగనన్న ప్రభుత్వం తీసుకువస్తే జగనన్న ప్రభుత్వంమీద కోపంతో..ప్రజలకు ఉపయోగపడే పథకాలను రద్దుచేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేయటం కూటమి ప్రభుత్వనికి మంచిది కాదు అన్నారు. కాబట్టి కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులు ,ప్రజాప్రతినిధులు ప్రజలకు ఉపయోగపడే పథకాలు రద్దు చేయకుండా ఉన్న పథకాలతో పాటు ఇచ్చిన హామీలు అమలుకు కూటమి ప్రభుత్వం నాయకులు కట్టుబడి ఉండాలని ఆయన అన్నారు.

## నూతన గోదాము ఇంచార్జ్ మొస్య రామమూర్తి

**ముంచంగిపుట్టు, మే 22, ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం కేంద్రంలో గల గిరిజన సహకార సంస్థ ఎంఎల్ఎస్ గోదాము ఇన్చార్జిగా మొస్య రామమూర్తి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇదే ఎంఫ్ పి కాఫీ గోదాములో ఇంఛార్జిగా విధులు నిర్వహించిన ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఎంఎల్ఎస్ గోదాము ఇన్చార్జిగా ఆయనను నియమించింది. దీంతో గురువారం ఎంఎల్ఎస్ గోదాములో ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోదాము ఇంచార్జి రామమూర్తి మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేయడమే కాకుండా మండలంలో గల డిఆర్ డిపోలలో సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ జరిగేలా తన వంతు కృషి చేస్తానన్నారు. అదే విదంగా జిసిసి గోదాము ద్వారా డిఆర్సీ అన్ని నిత్యావసర సరుకులు ప్రజలకు తక్కువ ధరలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపడతామన్నారు. అనంతరం జిసిసి సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికికారు.

## ఈ శ్రమ కార్డులకు దరఖాస్తు చేసుకోండి

**చోడవరం, మే 22, ప్రభాతవార్త:**



ఈ శ్రమ కార్డులు, ఉపాధి హామీ గుర్తింపు కార్డులు కోసం ఉపాధి శ్రామికులు దరఖాస్తు చేసుకోవాలని చోడవరం సహాయ కార్మిక శాఖ అధికారి పి సూర్యనారాయణ గురువారం తెలిపారు. ఈ కార్డు పొందిన లబ్ధిదారులు ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందుతాదని పేర్కొన్నారు. 60 ఏళ్లు దాటిన కార్మికులకు నెలకు 3000 రూపాయలు చొప్పున కార్మిక పెన్షన్ కూడా అందిస్తారని కాబట్టి ఈ అవకాశాన్ని చోడవరం ప్రాంతం కార్మికులందరూ సద్వినియోగపర్చుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా చోడవరం తామర చెరువువీధిలో ఉపాధి శ్రామికులకు దరఖాస్తులు అందజేశారు.

# వైకాపా కార్యకర్త మోహనరావుకు ఆర్థిక సాయం

**ముంచంగిపుట్టు మే 22 ప్రభాతవార్త**

కష్టాల్లో ఉన్న ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారిని అన్ని విధాల ఆదుకురామని అల్లూరి జిల్లా వైసీపీ జేసీఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు వైఎస్ఆర్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం వనబసింగి గ్రామపంచాయతీ వనబసింగి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సిపి సీనియర్ కార్యకర్త వంతల మోహనరావు,(57 ) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుటుంబ సభ్యులు మండల వైసీపీ నేతలకు తెలియజేయగా ఈ విషయమై



మండలపార్టీ అధ్యక్షులు పాంగిపద్మారావు స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం దృష్టికి తీసుకు వెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి వంతాల మోహన రావు కుటుంబానికి ఆదుకోవాలని ఆర్థిక భరోసా కల్పించాలని ఎమ్మెల్యే సూచించడంతో అల్లూరి జిల్లా వైసీపీ జేసీఎస్ జిల్లా కోఆర్డినేట ర్ అరబీరు. జగబంధు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు మరియు పార్టీ శ్రేణులు గురువారం వనబసింగి గ్రామానికి చేరుకుని అనారోగ్యంతో బాధపడుతున్న మోహన్ రావును పరామర్శించి 5000 రూపాయలు మండల నాయకుల చేతుల మీదుగా గురువారం ఆ కుటుంబా నికి అందించారు. మోహన్‌రావు వైఎస్ఆర్సిపి పార్టీకి ఎంతో శ్రమించారని ఆయన త్వరగా కోలుకోవాలని పలువురు పార్టీ శ్రేణులు ఆయనకు ధైర్యంన్ని అందించారు. కార్యక్రమంలో పెదగూడ సర్పంచ్ మండిబాబురావు, వైసిపి నేత, జగన్నాధం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యోగ సాధన ద్వారా ఒత్తిడిని జయించవచ్చు: కమిషనర్ ప్రసాద్ రాజు

**ఎలమంచిలి, మే 22, ప్రభాతవార్త**

పట్టణంలోనే పురపాలక సంఘ పరిధిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం పురస్కరించుకొని 215 2025 నుండి 2106 2025 వరకు యోగ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో యోగా డే వేడుకలను మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా యోగా సాధన చేయడం ద్వారా





ఒత్తిడిని జయించడంతోపాటు ఆరోగ్యపరమైన సమస్యలకు దూరంగా ఉండవచ్చునని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా అలవాటు చేసుకోవాల్సిందిగా కోరారు. యోగా శిక్షకులు మల్ల రాము, ఆడారి గంగాధర్ పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది కి యోగ విశిష్టత తెలియజేసి అందరి చేత యోగాసనాలను వేయించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, ప్రజా ఆరోగ్య అధికారి పల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ నానాజీ, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు



**పాడేరు, మే 22, ప్రభాతవార్త**

పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రేమ ప్రవాహినీ రథయాత్ర(రథం) అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరుకు భక్తుల సందర్శ నార్థం రథం యాత్ర లో భాగంగా గురువారం పాడేరు వచ్చింది. ఈ సందర్భంగా పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి రథం చేరుకుంది. రథ యాత్ర లో భాగంగా రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి సత్యసాయిబాబా సేవా సమితి రాధ యాత్రను పాడేరు అమ్మవారి ఆలయం నుండి ప్రారంభించారు. పాడేరు మండలంలో ఈ రథ యాత్ర నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నారు.మొదటి రోజు ఈ రథ యాత్ర పాడేరు మోద కొండమ్మ పాదాల నుంచి మోదాపల్లి, సంగోడి,మినుములూరు, బంధపాలెం కాలనీ, కండమాముడు జంక్షన్, వంతాడపల్లి, తుంపాడ,



గ్నెడ్డపుట్టు,రాములపుట్టు, గొర్రెలగంది,బయలువీధి,తదితర గ్రామాల్లో రథయాత్ర నిర్వహించారు.ఈ రథ యాత్రతో గ్రామాల్లో కోలాహలంగా నిర్వహించారు.భక్తులు రథం వద్దకు వచ్చి హారతులు ఇచ్చి పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా ను గిరిజన భక్తులు దర్శించుకున్నారు. ఈ రథ యాత్రలో సత్య సాయి సేవా సంస్థలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ రథ యాత్ర నాలుగు రోజుల పాటు గిరిజన గ్రామాల్లో నిర్వహించనున్నారు.

# గన్నెల పిహెచ్‌సిని సందర్శించిన రాష్ట్ర మలేరియా డిప్యూటీ డైరెక్టర్ రామనాథరావు

**అరకు రూరల్, మే 22 ప్రభాతవార్త**

అరకులోయ మండలంలోని గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం రాష్ట్ర మలేరియా డిప్యూటీ డైరెక్టరు టి.రామనాథరావు సందర్శించారు. దీనిలో భాగంగా మొదటి విడత దోమల మందు పిచికారి పనులు పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మలేరియా కేసులు వివరాలు తెలుసుకొని హై రిస్క్ గ్రామాలలో ప్రత్యేక జ్వర సర్వే లు చేయవలసింది గా ఆదేశించారు. హట్టగూడ గ్రామంలో మలేరియా కేసుకు ఆనదించిన చికిత్స, ఐఆర్ఎస్ స్ప్రే, ఏ.యల్.ఒ.,ఫాగింగ్ మున్నగు తీసుకున్న చర్యలను పరిశీలించి అన్ని మలేరియా కేసులకు కంట్రోల్ చర్యలు తక్షణమే చేయవలసిందిగా మలేరియా సబ్ యూనిట్ అధికారి ని ఆదేశించారు. అరుకు ఏరియా ఆస్పత్రిలో డెంగ్యూ మలేరియా పరీక్షల వివరాలను పరిశీలించి సకాలంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని ల్యాబ్ టెక్నీషియన్ లకు ఆదేశించారు. అనంతరం మెడికల్ సూపరింటెండెంట్‌ని కలసి కాంప్లికేట్ మలేరియా కేసుల ను జిల్లా యంత్రాంగానికి ఎప్పటికప్పుడు తెలియజేసి అవసరమైన చర్యలు క్షేత్ర స్థాయిలో తీసుకొనుటకు సమన్వయము గురించి చర్చించారు. ఈ



కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గన్నెల వైద్యాధికారి డా. జె కె నాయుడు, ఏ.యం.ఒ ఏ జె సత్యనారాయణ, జిల్లా మలేరియా కన్సల్టెంట్ శ్రీనివాస్, సబ్‌యూనిట్ అధికారి అప్పల స్వామి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## ప్రమాదాలు జరగకుండా డేంజర్ క్లాత్

**చోడవరం, మే 22, ప్రభాతవార్త**

చోడవరం బి ఎన్ రోడ్లో విశాఖ డైరీ బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ వద్ద రోడ్డు మార్జిన్ లో కల్వర్టు రంధ్రం పడింది. అందువలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున చోడవరం ఎండిఓ ఆంజనేయులు జరగబోయే ప్రమాదాన్ని గుర్తించి పంచాయితీ కార్యదర్శి నారాయణరావుతో కలిసి గురువారం యుద్ధ ప్రాతిపదికన ప్రమాద సూచికను తెలిపే విధంగా ఎర్ర క్లాత్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మెంబర్ టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కసింకోటలో ఘనంగా హనుమాన్ జయంతి

**కసింకోట, మే 22, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కసిం కోట జనసేన వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్వామివారికి నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మధ్యాహ్నం భారీ ఎత్తున 4000 మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి త్రినాథ్, తాకాసి కృష్ణ, వేగిరామరాజు, బొడ్డెర నూకరాజు, కందాల జగన్నాధ రావు, రిక్షా కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి

**ఎలమంచిలి, మే 22, ప్రభాతవార్త**



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం మున్సిపాలిటీ పరిధిలోనూ మండలంలో ప్రతి పల్లెలోనూ భక్తిశ్రద్ధలతో ప్రజలు హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణములోని తులసి నగర్ సమీపంలో గల పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో, రాంనగర్ టిడ్కో కాలనీలో, తాపీ మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి గుడి వద్ద పల్లెల్లోనూ పలు గ్రామాల్లో హనుమంతు జయంతి ఉత్సవాలు పేరుతో ప్రత్యేక పూజలు దర్శనాలు, అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమాలు, పలు దేవాలయాల వద్ద సాంస్కృతి కార్యక్రమాలు తో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

## తిరంగా ర్యాలీకి భారీగా వెళ్ళిన విద్యార్థులు

**నర్సీపట్నం,మే 22,ప్రభాతవార్త:**

అనకాపల్లిలో గురువారం జరిగే ఆపరేషన్ సిందూర్ విజయానికి చిహ్నంగా తిరంగా ర్యాలీకి నర్సీపట్నం నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బోలెం శివ ఆధ్వర్యంలో యువతి, యువకులు, విద్యార్థులు, యువజన, మహిళా మండలి సభ్యులు, కూటమి నాయకులు సుమారు 200 మంది ఐదు బస్సుల్లో బయలుదేరి వెళ్లడం జరిగింది. ఈ ర్యాలీకి లిఫ్ట్ రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ సీ హెచ్ వి ఎస్ ఆర్.ప్రసాద్, యువ మోర్చ జిల్లా సెక్రెటరీ జగదీష్, భీమిరెడ్డి యామేశ్ తదితరులు పాల్గొన్నారు.

## డొంకాడ దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలం డొంకాడ గ్రామంలో దళితులపై ఆ గ్రామానికి చెందిన కొంతమంది దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు గురువారం కోరారు. ఈనెల పద్దెనిమిదవ తేదీన దాడి జరగగా పంతొమ్మిదవ తేదీన ఎఫ్ఐఆర్ నమోదు చేయగా ఇరవై వ తేదీన నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు విచారణ చేపట్టడం జరిగిందని, అయినప్పటికీ ఎంతవరకు అరెస్టు చేయకపోవడం దారుణమని అన్నారు. దాడి జరిగి ఐదు రోజులు అవుతున్న నేటికి దాడి చేసిన నిందితులను అరెస్టు చేయకపోవడాన్ని సిపిఎం నాయకులు, దళితులు తీవ్రంగా ఖండిస్తున్నామని స్థానిక విలేకరులకు గురువారం తెలిపారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని, లేనిపక్షంలో అన్ని దళిత సంఘాలు, సంస్థలు కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం రాజేష్ గ్రామ నాయకులు వీధి కన్నారావు, నొక్కు శివ, కుంచే రమణ, లోవరాజు సత్యనారాయణ ,బిల్లా,ఉప్పాటి ఆనందరావు ,సత్యనారాయణ దయాసాగర్, పోతురాజు, కిషోర్ సందీప్, మధు, విజయ్, రాజు తదితరులు ఉన్నారు.

## నూతన బ్రాంచ్ మేనేజర్ పాంగి కుమారస్వామి

**ముంచంగిపుట్టు, మే 22, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముచింగిపుట్టు మండల కేంద్రంలో గల గిరిజన సహకార సంస్థ బ్రాంచి మేనేజర్‌గా పాంగి కుమారస్వామి నియమితులయ్యారు.గత కొన్నేళ్ళుగా ఎంఎల్ఎస్ గోదాముఇంచార్జిగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు ముంచంగిపుట్టు జీ.సీ.సీ బ్రాంచ్ మేనేజర్ గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన గురువారం గిరిజన సహకార సంస్థ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు జీసీసీ సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అదేవిధంగా మండలంలో పలువురు ప్రజాప్రతినిధులునేతలు పుష్పగుచ్చాలతో దుస్సాలు వాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన బ్రాంచ్ మేనేజర్ కుమారస్వామి మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు జీసిసి సంస్థ పురోభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుక

**అరకులోయ, మే 22, ప్రభాతవార్త**

అరకలోయ పెట్రోల్ బంక్ సమీపంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం స్వామి వారి జయంతి వేడుక ఆలయ కమిటీ నాయకులు కాపుగంటి కృష్ణారావు , కలియ సాహూ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా జరిగింది. స్వామి వారి జయంతి సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయంలో ప్రత్యేక నిర్వహించారు. దీనిలో భాగంగా సాయంత్రం ఐదు గంటల నుండి లక్ష సింధూర పూజ, 1000 తమలపాకుల పూజ ఆలయ ప్రధాన అర్చకులు ఎం.వి సత్యనారాయణ శర్మ మంత్రార్చన ల మధ్య ఘనంగా జరిగింది. కాగా ఆయా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## కడుతుల, జప్పారులో దోమల నివారణ మందు పిచికారీ

**ముంచంగిపుట్టు, మే 22, ప్రభాతవార్త**



మండలంలో గల లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కడుతుల, జప్పారు గ్రామాలలో లబ్బూరు పిహెచ్సి వైద్యాధికారి శ్యాంప్రసాద్ ఆదేశాలతో మలేరియా స్ప్రేయింగ్ సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్బూరు పీహెచ్సి డాక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ.. లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 51 గ్రామాలకు గాను నేటితో 45 గ్రామాలలో దోమల మందు పిచికారీ చేశామని, మిగిలిన ఆరు గ్రామాలకు త్వరలోనే పిచికారీ నిర్వహిస్తామన్నారు. మొదటి విడతగా ఏప్రిల్ 15 నుండి మే 30 తారీకు లోపు దోమలు నివారణ పిచికారి పనులు పూర్తి చేస్తామని, రెండవ విడత జూలై 1 నుండి ఆగస్టు 15 వరకు పిచికారి పనులు చేపడతామన్నారు. ఈ నేపథ్యంలోనే కడుతుల, జప్పారు గ్రామాలలో గురువారం స్ప్రేయింగ్ కార్యక్రమాని నిర్వహించమన్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని, దోమలపై దండయాత్ర చేయాలని ప్రజలకు తెలియజేశామన్నారు. దోమల నివారణకు పరిసరాల్లో నీటి నిల్వ ఉండకుండా బ్లీచింగ్ వాడాలని, దోమతెరలు వాడలని ప్రజలను అవగాహన పరిచామన్నారు. ఈ కార్యక్రమంలో పనసపుట్టు పంచాయతీ సెక్రెటరీ శెట్టి ప్రకాష్, కడుతుల ఆశ కార్యకర్త కిముడు శాంతమ్మ, జప్పారు కొచ్చే సుభద్ర, శంకర్, మలేరియా మందు పిచికారి సిబ్బంది పాల్గొన్నారు.

## 24న ఉపాధ్యాయులు హాజరు కావాలి.. యం. ఇ. ఓ.

**రాజవొమ్మంగి, మే 22, ప్రభాతవార్త**

మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో 8 సం. సర్వీసు పూర్తి చేసుకొన్న ఉపాధ్యాయులు ఈ నెల 24 తేదీ శనివారం 10 గంటలకు మండల విద్యాశాఖ కార్యాలయం లో బదిలీల ఆన్ లైన్ కోసం తప్పనిసరిగా హాజరు కావాలని రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణ దొర తెలియజేస్తున్నారు. హాజరు కానిచో మీ అప్లికేషన్ ఆఫీసుకు సబ్మిషన్ చేయబడని యెడల పూర్తి బాధ్యత మీదేనన్నారు.

## కిశోర వికాసం సమ్మర్ క్యాంపుపై ఐసిడిఎస్ సమావేశం

**కొయ్యూరు మే 22 ప్రభాతవార్త**

మండలంలోని 23 సచివాలయాల మహిళా పోలీసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిబ్బందితో సిడిపిఓ విజయకుమారి గురువారం ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా కిషోర వికాసం సమ్మర్ క్యాంప్ అన్ని సచివాలయంలో 5 షెడ్యూల్ పూర్తయిన సందర్భంగా వాటి వివరాలు మరియు కిషోర బాలికలు నమోదు, కార్యక్రమ రిపోర్ట్ లు, డేటా ఆన్లైన్ లో చెయ్యాల్సిన విషయాలు తదితర అంశాలపై అందరికీ వివరించారు. బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమాలు తప్పక ప్రతి సచివాలయం లో జరిగేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అందరికీ ఆదేశాలు జారీ చేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**హుకుంపేట మే 22 ప్రభాతవార్త**

హుకుంపేట మండలం, మఠం పంచాయతీ పరిధిలోనీ జాకారవలస మరియు సంతోష పురం గ్రామం లో వెలిసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద గురువారం హనుమాన్ జన్మోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఉదయం నుంచి గ్రామం లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది, స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి ,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హనుమాన్ జయంతి పూజల్లో ఎమ్మెల్యే



బొబ్బిలి, మే 22, ప్రభాతవార్త

హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆర్‌వి ఎస్ కే కే రంగారావు హనుమాన్ టెంపుల్ అన్ని కలిగే విశేష పూజలు చేశారు. కృష్ణ జంక్షన్. తారకరామ కాలనీ మెట్టవలస గ్రామంలో బేబీ నాయనా పాల్గొని హనుమాన్ దేవాలయాల్లో విశేష పూజలు జరిపించి అనంతరం అక్కడ నిర్వహిస్తున్న అన్న సమారాధనలో పాల్గొని భక్తులకు వడ్డించారు. హనుమాన్‌ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ ఏర్పాటు చేశారు.

## డీలర్ ద్వారా రేషన్ పంపిణీ చేయడం హర్షనీయం

బొబ్బిలి. మే 22 ప్రభాతవార్త



ఇటీవల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా పాత విధానంతో రేషన్ డీలర్లు ద్వారా సరుకులు పంపిణీ చేయడం అర్షనీయమని బొబ్బిలి డీలర్లు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియ జేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న రేషన్ సరుకులు గత ప్రభుత్వం హయాంలో నిష్టారాజ్యంగా సరుకులు పంపిణీ చేసి సొమ్ము ఒకటి సోకొడుతున్నట్టు ఇంటి వద్దకే సరుకులు పంపిణీ విధానం చేశారు. డీలర్లు సొమ్ము కట్టి తీసుకొచ్చిన సరుకులు మీరు విచ్చలవిడిగా పంపిణీ వ్యవస్థను సర్వనాశనం చేశారు. ప్రతి బండి యాజమాని సరుకులను అక్రమంగా అమ్ముకున్నారని పెద్ద ఆరోపణలు వచ్చాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా డీలర్లు ముఖ్యమంత్రికి ఉపముఖ్యమంత్రికి ప్రభుత్వ పెద్దలకు అనేకసార్లు తమ తమ సంఘాల తరఫున వినతి పత్రాలు అందజేసే అందజేయడంతో మంత్రి మండలి ఈ సమావేశం నిర్వహించి అనేక చర్యలకు ఉపక్రమించారు. జూన్ నుంచి సరుకులను నేరుగా డీలర్ వద్దే పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడంతో బొబ్బిలి పట్టణము మండలము డీలర్లంతా పెద్ద ఎత్తున పాల్గొని పాలాభిషేకం చేశారు

## భక్తి ప్రపత్తులతో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు



సాలూరు,మే 22 ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు ఎంతో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా గురువారం తెల్లవారుజాము నుంచే స్వామి గుడికి వెళ్లి టెంకాయలు, పాలతో ఆంజనేయస్వామికి అభిషేకాలు అలాగే స్వామికి ఎంతో ప్రీతి పాత్రమైన తమలపాకులు దండలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శిం చుకుని తమకు ఎటువంటి ఆపదలు రాకూడదని అలాగే వారి కుటుంబ సభ్యులు చల్లగా చూడాలని ఎంతో భక్తితో వే డుకున్నారు. అంతేకాకుండా శ్రీ హనుమాన్ నామజపంతో భక్తి పారశ్యంతో భక్తులు పులకించిపోయారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవం



రామభద్రపురం,మే 22 ప్రభాతవార్త

రామభద్రపురం మండలం కేంద్రంలో నెలకొని వున్నా మారుతీ కాలనీ పెద్ద అయ్యిన పెద్దిరెడ్డి మహేశ్ ఆధ్వర్యంలో అభయ ఆంజనేయ ఉత్సవం ఘనంగా జరిగేనని అన్నారు ఏఏ ఉత్సవంలో స్థానిక టిడిపి రాష్ట్రకార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ, ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులు వీరితో పాటు పూజలు చేసిరి చింతల రామకృష్ణ అభయ ఆంజనేయ పూజ్యనీయుడు అని ప్రత్యేక పూజ నిర్వహించారు ఆలయం వద్ద అన్నదానం ప్రసాదాలు పంపిణి చేసిరి ఈ పూజ కార్యక్రమం లో పెద్ద గడ్డ నీటి సంఘాం అధ్యక్షులు పూడి రామినాయుడు సర్పంచ్ రవ్వ ఈశ్వర్ రావు మిగత భక్తులు పాల్గొన్నారు .

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



మక్కువ మే 23 ప్రభాతవార్త:

మార్కొండ పుట్టి పంచాయతీ గిరిజన గ్రామం లో హనుమాన్ జయంతి వేడుకలను గ్రామస్తులు, వేమూరి కోటేశ్వరరావు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామస్తులు ఇటీవల నేర్చుకున్నటువంటి కోలాట బృందం మొదటగా హనుమాన్ గుడి వద్ద ప్రదర్శించారు. ఈ కోలాట బృందానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మావుడి రంగు నాయుడు బృందానికి ప్రోత్సాహకంగా నగదును అందజేశారు. గ్రామస్తులు సామూహిక భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రజలకు సమర్ధవంతంగా సేవలు అందించాలి : కలెక్టర్ అంబేద్కర్



శృంగవరపుకోట, మే 22, ప్రభాతవార్త

రెవిన్యూ భూసంభందిత తదితర విషయాల్లో ప్రజల నుంచి వచ్చే ఆర్జీలు సమర్ధవంతంగా పరిష్కారించి వారికి సేవలు అందించాలని కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. గురువారం ఎస్.కోటలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ రెవిన్యూ అధికారులు, సర్వేయర్లు, వీఆర్వోల స్థాయిలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్జీ దారుల నుంచి వచ్చే వినతుల పరిష్కారం సాధ్యమైనంత వరకు గరిష్టంగా సానుకూలంగా పరిష్కారించాలని మొక్కుబడిగా ఆర్జీలను పరిష్కారించే ప్రయత్నం చేయవద్దని తెలిపారు. ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ కోసం జీఓ నెంబర్-30 ప్రకారం ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని ఇళ్ళు నిర్మించుకున్న వారిని గుర్తించి వారితో క్రమబద్ధీకరణకు మూడు రోజుల్లోగా దరఖాస్తు చేయించే ప్రక్రియ చేపట్టాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఇక నియోజకవర్గంలో నీటి తీరువా బకాయిలు 2.70కోట్ల రూపాయలు ఉన్నాయని వాటి వసూళ్లపై దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా గ్రామ వీఆర్వోల పనితీరు మెరుగు పరుచుకోవాలని పని తీరు ఆధారంగా బదిలీలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్,ఇంచార్జ్ డీఆర్వో మురళి,ఇంచార్జ్ ఆర్డీవో వెంకటేశ్వరరావు,సర్వే విభాగం ఏడీ రమణమూర్తి, నియోజకవర్గ తహశీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్ ద్వారా పశువులు తరలింపు

### ప్రతిరోజు సంత నుండి వాహనాలతో పశువుల రవాణా - పోలీస్ స్టేషన్ ముందు నుంచి పశువులు వెళ్లిన పట్టించుకోని అధికారులు



దత్తిరాజేరు, మే 22, ప్రభాతవార్త

మాట్లాడిన మనుషులే కాసులకు కక్కుర్తి పడి మృగంలా తయారై నోరులేని జంతువులను చిత్రహింసలు పెట్టి వాటి ప్రాణాలతో చెలగాట మాడుతున్న సంఘటన పెదమానాపురం సంతలో జరుగుతున్న మూగజీవుల అరణ్య గోష శనివారం సంత అనగానే పశువుల వ్యాపారస్తులకి పండగే అన్నీ వ్యాపారాలు కన్నా పశువుల వ్యాపారం ఎక్కువ జరుగుతాదని స్థానికులు అంటున్నారు. సంతలో చిన్న పెయ్యిలునుండి పెద్ద ఎద్దులు వరకు వేలాది పశు వులును అమ్మకాలు కొనుగోలు జరిపి లక్షల్లో చేతులు మారుతాయి ఒరిస్సా రాష్ట్రమైన కోరాపుట్ జగదల్పూర్ సుంకి సాలూరు మీదగా అటు రాయగడ పార్వతీపురం రాంబద్రపురం మీదగా పశువులను కాలినడకన ద్వారా శుక్రవారం సాయంత్రానికి సంతకు చేరుతాయి వ్యాపారస్తులు గిరిజనలు దగ్గర పశువులను తక్కువ ధరకు కొనుగోలు చేసి సంతలో అధిక లాభాలకు అమ్ముకొని గిరిజనులను మోసం చేసి వ్యాపారస్తులు జోబులను నింపుకుంటున్నారు శనివారం నుండి మళ్లీ శుక్రవారం వరకు ప్రతిరోజు పశువులను కంటైనర్ బొలెరో వాహనాలతో గాలి వెల్తురు తగలకుండా కిక్కిరిసి పెట్టి పశువులను ఎక్కించి ఎటువంటి అనుమతులు గాని డాక్టర్ వద్దనుండి ధ్రువపత్ర%శీ% గాని లేకుండా పశువులను ఇతర జిల్లాలుకు మరియు అంతర్ రాష్ట్రాలకు తరలిస్తున్నరన్నారు అధికారులకు తెలిసిన పోలీస్ స్టేషన్లు ముందు నుంచి వెళ్లిన చూసి చూడనట్లు వదిలేస్తున్నారు పశువులన్నీ కబేలాలకు తరలించి వ్యాపారస్తులు జోబులు నింపుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న పశువులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పట్టణంలో మజ్జులపేట వాసులకు కరెంట్ కష్టాలు !


సాలూరు, మే 22 ప్రభాతవార్త



సాలూరు పట్టణ 16వారు మజ్జలపేటలో గత నాలుగు రోజులుగా కరెంటు కష్టాలతో స్థానికలు సతమతమై వారి గోడు వినేవారు లేకపోవడంతో నిరసణ తెలియజేస్తు రాస్తారోకో చేపట్టారు. అందులో భాగంగా గురువారం ఆ వార్డ్ కౌన్సిలర్ రాపాక.మాధవరావు ఆధ్వర్యంలో ప్రజలు రహదారి మధ్యన బైఠాయించి వాహనాల రాకపోకలు బంద్ చేసారు. శ్రీ శ్యామలంబ అమ్మవారి పండుగ సందర్భంగా చుట్టాలు బంధువులు పెద్ద ఎత్తున రావడంతో వారికి సరైన సదుపాయం చేయలేకపోయామని మ జ్జలపేట వాసులు తెలిపారు. నాలుగు రోజులు విద్యుత్ సరఫరా(లో వోల్టేజ్) కారణం ఒకట్టైతే కరెంటు కోతలతో నాన కష్టాలు పడ్డామని అలాగే ఉక్కపోతులతో నానా హైరాన అనుభవించామని వాపోయారు. అంతేకాకుండా విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి మొర పె ట్టుకున్న పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు సమస్య వెంటనే పరిస్కరించాలని రాపాక మాధవరావు కోరారు.

## టవర్ ఉన్నా సిగ్నల్ సున్నా...

### ఉత్సవ విగ్రహంలా బిఎస్ఎన్ఎల్ టవర్ -ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు -అవస్థలు పడుతున్న వినియోగదారులు



శృంగవరపుకోట, మే 22 ప్రభాతవార్త

ఎవరైనా వివాహాలు, గృహ ప్రవేశాలు, భవన నిర్మాణాలు తదితర కార్యక్రమాలు చేపట్టినపుడు మంచి ముహూర్తాలు చూసుకుంటారు. కానీ మండలంలోని బొడ్డవరలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు ఎవరు ముహూర్తం పెట్టారో గానీ వారికి బొడ్డవరతో పాటు చుట్టుపక్కల ఉన్న బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు శతకోటి దండాలు పెడుతున్నారు. టవర్ ఏర్పాటు చేసి దాదాపు 15ఏళ్ళు కావస్తోంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతీ ఏటా కనీసం రెండు మూడు నెలల్లో చాలా సార్లు సిగ్నల్స్ పనిచేయడం లేదని వినియోగదారుల నుండి ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రస్తుతం వారం రోజుల నుంచి సిగ్నల్ పూర్తిగా లేదని సంబంధిత అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకొనే నాధుడే లేరని పలువురు వినియోగదారుల నుంచి విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఒక ఉత్సవ విగ్రహం లాగా బిఎస్ఎన్ఎల్ టవర్ కన్పిస్తుందే తప్పా సిగ్నల్ శూన్యమని టవర్ వలన ఎటువంటి ఉపయోగం లేదని పలువురు వినియోగదారులు తెలియజేస్తున్నారు. తరుచూ సిగ్నల్ పోతుందని ఇలా ఎన్ని సార్లు పిర్యాదు చేసినా సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదని ఇక బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ నుంచి వేరొక నెట్ వర్క్ కు మారిపోవడం మంచిదని పలువురు వినియోగదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ సూర్య పీఠంలో భక్తాంజనేయ స్వామికి అర్చనలు



పార్వతీపురం, మే22, ప్రభాతవార్త:

స్థానిక శ్రీ సూర్య పీఠంలో క్షేత్రపాలకునిగా వేంచేసియున్న భక్తాంజనేయ స్వామివారికి తమాలార్చన, సింధూరార్చన, నవనీ తార్చన జరిగాయి. హనుమత్ షడంగ పారాయణ, రుద్రమన్యు సూక్త పారాయణలు జరిగాయి. విశ్వశాంతి మంత్ర సవనం చేసారు. యజ్ఞశాలలో ఆంజనేయ స్వామివారకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమము అశేషశేముషీనిధి బ్రహ్మ శ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆశీస్సులతో వేమకోటి వివేకానంద, వేమకోటి విశ్వ వరేణ్య శర్మ, వేమకోట గౌతమ విరాట్ శాస్త్రి, పులఖండం జ్ఞానేష్ శర్మ నిర్వహించారు.


## లింగ నిర్ధారణ జరిగితే కఠిన చర్యలు.. రెవెన్యూ డివిజనల్ అధికారి బి ఆశయ్య..

చీపురుపల్లి, మే22, ప్రభాతవార్త:



ఆడపిల్లల పట్ల వివక్షతను చూపిస్తూ లింగ నిర్ధారణ పరీక్షలతో వారిని అంతం చేయాలని చూస్తే పి సి మరియు పి ఎన్ డి టి 1994 చట్టం ద్వారా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చిపురుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి బి ఆశయ హెచ్చరించారు. గురువారం నాడు చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో లింగ నిర్ధారణ పరీక్షల నిరోధక చట్టం పైన కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుష సంతాన ప్రాధాన్యతతో ఆడపిల్లల పట్ల వివక్షత మూఢనమ్మకాలు వంటి కారణాల దృశ్య కడుపులో పెరుగుతున్న ఆడపిల్లలను బిడ్డ దశలోనే లింగ నిర్ధారణ పరీక్షలతో అంతం చేస్తున్నారని ఇటువంటి చర్యలకు చరమగీతం పాడాలని ఆయన సూచించారు. ఇటువంటి చర్యలకు పరీక్షలు నిర్వహించే నిర్వాహకులు ల్యాబ్లపైన విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గరివిడి ఎస్సై లోకేష్ జిల్లా ఉపవైద్యాధికారిని డాక్టర్ సూర్యనారాయణ డాక్టర్ రమేష్ డాక్టర్ అర్చన హ్యూమన్ రైట్స్ ప్రతినిధి పద్మలత ఐసిడిఎస్ ఏవో ఈశ్వరమ్మ ఎం చాముండేశ్వరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కురుపాంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కురుపాం,మే 23 ప్రభాతవార్త:

కురుపాంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆలయ ధర్మకర్త గుడ్ల విజయకుమార్ ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి విశేష పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆకుల రామమోహనరావు భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందించారు. ఉదయం నుండే భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే మూలిగూడా కూడలి వద్ద నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయం లో కూడ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## ఆటో బోల్తా యువకుడు మృతి



తెర్లాం మే 22, ప్రభాతవార్త

మండలంలో బుధవారం రాత్రి ఆటో బోల్తా పడి యువకుడు మృతి చెందిన సంఘటన అందుకు సంబందించి ఎస్ఐ సాగర్ బాబు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. గెడ్డ రామకృష్ణ ( 20)అనే గరివిడి మండలం కోడూరు గ్రామానికి చెందిన వ్యక్తి తెర్లాం మండలం రాజయ్యపేట గ్రామానికి ఐదు రోజులు ముందు మేనమామ అయిన చల్లా ఈశ్వరరావు ఇంటికి పెళ్లి మరియు పండగ నిమిత్తం వచ్చి ఉన్నాడు బుధవారం సాయంత్రం అదే మండలం ఎం ఆర్ అగ్రహారం గ్రామంలో ఒక వివాహమునకు అతడు ఆటోలో ప్రయాణించాడు అక్కడ రాత్రి భోజనం అయిన తరువాత తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ దగ్గర ఆటో స్లిప్పు . అయ్యి మీద పడిపోయినా కారణంగా రామకృష్ణ అనే యువకుడు మృతి చెందినట్లు తెలియజేశారు. ప్రమాదం జరిగిన సమయంలో వర్షం పడటం వలన ఎవరు అందుబాటులో లేని కారణంగా ఆటోడ్రైవర్ ఒక్కడే ఆటోని పైకి ఎత్తలేక ఆ యువకుడు మృతి చెందినట్లు ఆటో డ్రైవర్ తెలియజేశాడు మృతుడిని బాడంగి పీహెచ్సీకి పంచనామా నిమిత్తం తరలించారు ఈ విషయాన్ని ఆటో డ్రైవర్. గెడ్డ రాజు ఫిర్యాదు చేశాడు ఇది ఎస్సై సాగర్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

## రీ సర్వేకు వచ్చిన ఆర్డిఓ



మెరకముడిదాం,మే 22 ప్రభాతవార్త

మండలంలో చీపురుపల్లి ఆర్డీవో మండల రెవెన్యూ ఆఫీసులో తాసిల్దార్ సమక్షంలో విలేజ్ సర్వేలు. సమావేశమయ్యి రెవిన్యూ సమస్యలను ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలన్నీ చర్చించి పరిగణంలో తీసుకోవాల్సిందిగా ఆర్డీవో రెవిన్యూ సిబ్బందికి ఆదేశించారు ఈ సమావేశానికి రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు.

## రామతీర్థంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



నెల్లిమర్ల, మే 22, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో గురువారం హనుమాన్ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం వైశాక బహుళ దశమి పూర్వాబాద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో బాగంగా వైదిక సిబ్బంది దేవాలయంలో ప్రాతః కాలార్చన, బాలభోగం నిర్వహించారు. తర్వాత దేవస్తానంలో గల ఆంజనేయస్వామి విగ్రహానికి పంచామృతాలైన పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార పల్లరసాలతో అభిషేకం చేశారు. అలంకరణ అనంతరం తమలపాకులు సింధూరం తో ఆంజనేయస్వామి విగ్రహానికి సహస్ర నామాలతో విశేష అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలు దేవస్థానం ఇక వైశ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామా చార్యులు, అర్చకులు ఖండవిల్లి కిరణ్ కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, పవన్ కుమార్ నిర్వహించారు. కార్యక్రమానికి నెల్లిమర్ల నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు తదితరులు హాజరయ్యారు. యాగశాలలో సుందరకాండ హవనం నిర్వహించారు. రామచంద్రస్వామి వారికి నిత్య కళ్యాణోత్సవం నిర్వహించారు.

### కొత్తపేటలో.....

మండలంలోని కొత్తపేట గ్రామంలో గురువారం శ్రీమారుతి వరఘం అధ్వర్వంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యా హం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆదిత సంఖ్యలో భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని సేకరించారు. ఆలయంలో సాయంత్రం భజన కార్యక్రమాలను నిర్వహించారు.

## మన ఊరు - మాటామంతి'లో ఉప ముఖ్యమంత్రి పవన్

శ్రీకాకుళం,మే, 22, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా లోని రావివలస గ్రామ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొందామని రావివలస గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా లోని టెక్కలి నియోజకవర్గంలో "మన ఊరు – మాటా మంతి" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రావివలస గ్రామానికి సంబంధించిన ప్రజలతో భవానీ సినిమా థియేటర్‌లో వర్చ్యువల్ ద్వారా ముఖాముఖి కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. సినిమా థియేటర్ సినిమాలు వినోదాలకే కాదు సామాజిక బాధ్యతకు ఉపయోగపడటం సంతోషంగా ఉందన్నారు. "మన ఊరు – మాటా మంతి" కార్యక్రమం వెనుక ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వం నిధులు ఖర్చు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే కాదు.. ప్రజలందరికీ భాగస్వామ్యంతో పాటు ఐక్యత చాలా అవసరమన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



గజపతినగరం, మే 22, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గజపతినగరం పట్నం లోని అభ యాంజనేయ స్వామి ఆలయము, అంజనా క్షేత్రము, వెంకటా పురంలోని ఆంజనేయస్వామి ఆలయం, భూదేవి పేట గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో హాజరై, ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు



సంతబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త: మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సీనియర్ విద్యార్థులకు పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ అనే అంశాలపై వ్యాసరచన పోటీలు జరిగాయి. అలాగే జూనియర్ విద్యార్థులకు గ్లోబల్ వార్మింగ్ అనే అంశంపై గ్రంధాలయాధికారి రామకృష్ణ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 25మంది విద్యార్థిని విద్యార్థులు, రీడర్స్ పాల్గొన్నారు.

## తీర గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సమస్యలు పరిష్కరించాలి

### సామాజిక కార్యకర్త గోనప అప్పన్న

సంతబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలానికి చెందిన బోరుభద్ర, మలగాం, కొల్లిపాడు, మరువాడ, మేఘవరం, ఉదయపురం తదితర తీర గ్రామాల ప్రజలు, బీఎస్ఎన్ఎల్ మొబైల్ మరియు ఇంటర్నెట్ సేవల సమస్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలను కేంద్రంగా చేసుకొని బోరుభద్ర గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గొనప అప్పన్న, బీఎస్ఎన్ఎల్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్‌కి గురువారం మరోసారి లేఖ రాశారు. ఈ సందర్భంగా అప్పన్న మాట్లాడుతూ ఈ సమస్యపై 2024 ఫిబ్రవరి 7న సిపిగ్రామ్స్ ద్వారా తాను ఫిర్యాదు చేయగా, 2024 ఫిబ్రవరి 12న జి.ఫణీకుమార్ స్పందిస్తూ పాత నోర్టెల్ బిటిఎస్ పరికరాలను త్వరలోనే మార్చుతామని మరియు బీఎస్ఎన్ఎల్ విస్తరణ ప్రాజెక్టులో ఈ ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు హామీ ఇచ్చారు. అయితే, 15 నెలలు గడుస్తున్నా, ఏ విధమైన మార్పు కనిపించకపోవడమే కాకుండా, నెట్‌వర్క్ సేవలు మరింత దిగజారినట్లు గ్రామస్తులు అంటున్నారు. విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారవేత్తలు నిత్య జీవనంలో బాగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నమ్మకంతో బీఎస్ఎన్ఎల్ సేవలు గత కొన్ని దశాబ్దాలు నుంచి వినియోగిస్తున్న ప్రజలు, ఇప్పుడు ప్రైవేట్ నెట్‌వర్క్‌ల వైపు మళ్లాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఇప్పటికైనా ఉన్నతధికారులు స్పందించి తక్షణమే పాతనాటి బిటి ఎస్ పరికరాలను ఆధునిక పరికరాలతో మార్పు చేస్తూ తీర గ్రామాలలో నమ్మకమైన మొబైల్ మరియు ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు. బీఎస్ఎన్ఎల్ విస్తరణ ప్రాజెక్ట్‌పై ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ అంశంపై బీఎస్ఎన్ఎల్ తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## కూటమి ప్రభుత్వ పెద్దలకు పాలాభిషేకం



కంచిలి, మే 22 ప్రభాతవార్త: కంచిలి మరియు సోంపేట రేషన్ డీలర్స్ ఆధ్వర్యంలో ఎండియు వ్యవస్థని రద్దుపరచి రేషన్ డీలర్ వ్యవస్థని పునర్నిర్మించినందుకు కూటమి ప్రభుత్వం పెద్దలకు పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కంచిలి, సోంపేట అధ్యక్షులు కొత్తకోట నాగరాజు, సానా షణ్ముఖరావు మరియు రిషి, ప్రసాద్, జగన్. విజయ్, పిసి పండా, ఢిల్లీరావు, కృష్ణ డీలర్స్ పాల్గొన్నారు.

## వాడవాడల ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కోటబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త: హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం మండలంలోగల అన్ని గ్రామాలలో గల హనుమాన్, శ్రీరామ మందిరాల్లో భక్తులు ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం దంత, చీపుర్లపాడు, ఊడికలపాడు, కురుడు, లఖందిడ్డి, గంగరాం, యలమంచిలి, రాయిపాడు, నూకపేట, హరిశ్చంద్రపురం, నిమ్మాడ, జర్జంగి తదితర గ్రామాల్లో గల హనుమాన్ ఆలయాల్లో భక్తులు అరటి గెలలు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి తీర్థప్రసాధం స్వీకరించారు. అలాగే దంత, చీపుర్లపాడు తదితర గ్రామాల్లో అంజనేయ ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## సంతబొమ్మాళిలో హనుమాన్ చాలీసా పారాయణం



సంతబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త: హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రం పంచముఖాంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు మంగళ వాయిద్యాలతో స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ గురుస్వామి పప్పు రాజు ఆధ్వర్యంలో బాల,బాలికలు, భక్తులు చాలీసా పారాయణం భక్తి శ్రద్ధలతో నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ట్రైబుల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులుగా ఎమ్మెల్యే నిమ్మక, తేజోవతిలకు చోటు





వీరఘట్టం, మే 22 ప్రభాతవార్త: రాష్ట్ర ట్రైబుల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులుగా పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మోజోరు తేజోవతిలను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రైబుల్ అండ్ గిరిజనశాఖ మంత్రి చైర్మన్‌గా ట్రైబుల్ వెల్ఫేర్ సెక్రటరీ, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎస్సీ, ఎస్టీ డైరెక్టర్ సభ్యులుగా ఉన్న ఈ కమిటీలో 16 మంది వ్యక్తులని సభ్యులుగా నియమించారు. ఈ కమిటీలో పాలకొండ ఎమ్మెల్యే జయకృష్ణతో పాటు గత ఎన్నికల్లో పాలకొండ నియోజకవర్గానికి టీడీపీ టికెట్ ఆశించిన తేజోవతికి ఈ కమిటీలో స్థానం కల్పించారు. టిక్కెటు ఆశించి భంగ పడినప్పటికీ, కృంగిపోకుండా అధిష్టానం ఆదేశాలతో జయకృష్ణ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు. అంతే కాకుండా తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతూ అందరినీ ఆకట్టుకుంటున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



ఆముదాలవలస, మే 22, ప్రభాతవార్త: మూడు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీఅయ్యప్ప దేవాలయం వద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి సుప్రభాత సేవ, విఘ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన, స్వామివారి పూజా సంకల్పం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో పుణ్యాహవచనం, కలసస్థాపన, సింధూర, తమలపాకులతో అర్చనలు వేద పండితులు ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే ఈ ఉత్సవాలు ఈ ఏడాది భక్తుల సహకారంతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్ తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, శిల్ల మల్లికార్జునరావు, భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## జిల్లా సాఫ్ట్‌బాల్ ఆసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### -అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన



ఆముదాలవలస, మే 22 ప్రభాతవార్త: సాఫ్ట్ బాల్ క్రీడల అభివృద్ధికి తగిన ప్రోత్సాహన్ని అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శ్రీకాకుళం పట్టణంలో జిల్లా సాఫ్ట్ బాల్ ఆసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సాఫ్ట్‌బాల్ రాష్ట్ర అధ్యక్షులు హోదాలో ఎమ్మెల్యే హాజరై ఎన్నికలు నిర్వహించారు. ప్రెసిడెంట్‌గా కూన రవికుమార్, సెక్రటరీగా సూర శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా జీవీ సత్యన్నారాయణ, ఛైర్మన్‌గా కె.నరసింహారాజు, కన్వీనర్ హరిదార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంవీ.రమణ, వైస్ ప్రెసిడెంట్1గా ఎం.తిరుపతిరావు, వైస్ ప్రెసిడెంట్2 గాసురేష్, జాయింట్ సెక్రటరీ1గా ఢిల్లేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ2గా ఆనంద్ కిరణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బాబూరావు, ఎస్వీ రమణ, పెంటయ్య, రామరాజు, వరలక్ష్మి, దుర్గాప్రశాంతిని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో ఎన్నికైన సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. క్రీడారంగం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## షెడ్యూల్డ్ కులాల కమిషన్ మెంబర్‌గా మాలయ్య



సీతంపేట, మే 22 ప్రభాతవార్త: రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ మెంబర్‌గా సవర మాలయ్యను నియమిస్తూ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎం.ఎం.నాయక్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మాలయ్య సీతంపేట ఎంపీపీగా పని చేస్తూ తెలుగుదేశంలో క్రియాశీలక సభ్యునిగా తమ సేవలను అందజేస్తున్నారు. అరుకు పార్లమెంట్ టిడిపి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

కవిటి, మే 22 ప్రభాతవార్త:



కవిటి, కవిటి కొత్తూరు, వరక, బొరివంక గ్రామాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించ బడ్డాయి. గ్రామాల్లోని హనుమాన్ ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తుల తాకిడి విశేషంగా కనిపించింది. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలకు మరింత వైభవాన్ని చేకూర్చారు. కపాసుకుద్దికి చెందిన నాగుల గోవింద స్వామి శిష్య బృందంచే కవిటి కొత్త బస్టాండ్ నందు ప్రదర్శించిన హరే రామ హరే కృష్ణ నామ సంకీర్తన భక్తులకు ఎంతగానో ఆకట్టుకుంది. ఈ పండుగ వేడుకల్లో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఇలాంటి సాంస్కృతిక విలువల్ని పెంపొందించే వేడుకలు సమాజాన్ని ఐక్యంగా ఉంచే దివ్యమైన సందర్భాలు' అని అన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ సంబరం



కవిటి, మే 22 ప్రభాతవార్త: మండలంలోని పుటియాదల రెవెన్యూ గ్రామంలో వెలసిన ఎల్లమ్మ తల్లి సంబరం ప్రగడపుట్టుగ, రామయ్యపుట్టుగ క్రెడిట్ గ్రామాలకు చెందిన భక్తులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎల్లమ్మ ప్రతిరూపంగా భావించే గజముద్ద మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి పంట పొలాల్లో వెలసిన ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మకు, చెవిటి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు విస్తారంగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ.

## రైలు ఢీకొని వృద్ధుడు మృతి



ఆముదాలవలస, మే 22 ప్రభాతవార్త: ఆముదాలవలస (శ్రీకాకుళం రోడ్డు) రైల్వేస్టేషన్ పరిధిలో బమ్మిడివానిపేట రైల్వేగేటు సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందినట్లు జీఆర్పీ ఎస్ఐ మధుసూధనరావు గురువారం తెలిపారు. మృతుడు శ్రీకాకుళం మండలం తండ్నేవలస గ్రామానికి చెందిన బి.మల్లేష్ (79) గుర్తించినట్లు చెప్పారు. రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## వాడవాడలా హనుమాన్ జయంతి వేడుకలు



ఇచ్ఛాపురం, మే 22 ప్రభాతవార్త: హనుమాన్ జయంతి సందర్భంగా వాడవాడలా హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ఆంజనేయస్వామి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు, విశేషపూజలు, తమలపాకులతో అర్చన, సిందూర లేపనం పూజలు చేశారు. తేలుకుంచి పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద భారీస్థాయిలో వేడుకలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. రంగాలవీధి, కొయ్యివీధి, కస్పావీధి, నర్మదేశ్వర ఆలయం వద్ద దానంపేట, కార్జివీధి, బెల్లుపడ, ఆర్టీసీ కాంప్లెక్స్, సయ్యద్‌ఖాన్ చెరువుగట్టు, కాలనీ, తదితర అన్ని ప్రాంతాల్లో పెద్దఎత్తున విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. అన్ని చోట్ల అన్నదాన కార్యక్రమం జరిగింది. తారకేశ్వర ఆలయం, రామలింగేశ్వర ఆలయంలో హనుమాన్ మాల దీక్షాపరుల ఇరుముడి కార్యక్రమం జరిగింది. శోభాయాత్ర నిర్వహించారు.

## మినీమహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు



ఇచ్ఛాపురం, మే 22 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో జరిగిన మినీ మహానాడుకు తెలుగు తమ్ముళ్లు ప్రయాణమయ్యారు. మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, ఆశి లీలారాణి, కాళ్ల జయదేవ్ యాదవ్, సాడి సహదేవ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కామేశ్వరరావు, బోరుభద్ర లోహిదాస్, పెదిని దుర్యోధన, ఆశి రామకృష్ణ, తులసయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ సంఘీభావ ర్యాలీ



సీతంపేట, మే 22 ప్రభాతవార్త: పహల్గాంలో టెర్రరిస్ట్ చేతిలో మృతి చెందిన వారికి సంఘీభావంగా ఆపరేషన్ సింధూర్ సంఘీభావ ర్యాలీని సీతంపేటలో గురువారం నిర్వహించారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన టెర్రరిస్టులను తుద ముట్టించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంకు మద్దతు పలుకుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గార రవణమ్మ, జనసేన మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథం, బిడ్డక రామ్మోహన్రావు, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు


## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరు చేయాలి

### ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి శాసపు జోగినాయుడు వినతి



జలుమూరు, మే 22 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న అర్హులైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరు చేయాలని గత ప్రభుత్వం ఇచ్చిన జీఓఎంఎస్ నెంబర్ 142ను రద్దుచేసి వర్కింగ్ జర్నలి స్టులందరకీ సత్వరమే జాప్యం చేయకుండా సకాలంలో అక్రిడేషన్‌లు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు ఎల్.స్వర్ణలత, ఓ.మధుసూధన్‌లకు వినతి పత్రాలు సమర్పించామని ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి శాసపు జోగినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం మీడియా సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అర్హులైన వారికి కనీసం ఎక్రిడేషన్ కార్డు ఇవ్వలేకపోయారని, దీనివల్ల మీడియాను నమ్ముకొని జీవనం సాగించే అనేక కుటుంబాల వారు ఇబ్బందులు పడ్డారని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీడియా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని, జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యం, ఇల్లు లేని వారికి ఇల్లు వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని జోగినాయుడు డిమాండ్ చేశారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పత్రికలకు, టీవీ ఛానల్స్‌కు యుద్ధప్రాతపదికన అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని మీడియా అక్రిడేసన్ కమిటీల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టు యూనియన్స్‌కు సముచిత స్థానం కల్పించాలని ఆయన సూచించారు. ప్రెస్ అకాడమీకు ఛైర్మన్‌గా ఒక సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆలపాటి సురేష్ కుమార్‌ను నియమించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, కూటమి నేతలకు జోగినాయుడు అభినందించారు.

# శ్రీకాకుళం వార్త



## రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న మేజర్ రామ్‌గోపాల్ నాయుడు



సంతబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త: మండలంలో సంతబొమ్మాళి పంచాయతీ నగిరిపెంట గ్రామానికి చెందిన ఆర్మీ మేజర్ మళ్ళ రామ్ గోపాల్ నాయుడు భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా గ్యాలంటరీ 2025 అవార్డును గురువారం అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవం 2024, గణతంత్ర దినోత్సవం 2025 నాడు ప్రకటించిన శౌర్య



పురస్కారాల ప్రధానోత్సవం రాష్ట్రపతి భవనంలో ఈ అవార్డును అందుకున్నారు. భారత ప్రభుత్వం రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. జమ్మూ కాశ్మీర్‌లోని రాష్ట్రీయ రైఫిల్స్ బెటాలియన్‌లో మేజర్ రామ్ గోపాల్ నాయుడు పనిచేస్తున్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవడంతో తల్లిదండ్రులు మళ్ళ అప్పలనాయుడు, హేమమాలిని, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## సాగర నౌగంలో అగ్ని ప్రమాదం..రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబం



కంచిలి, మే 22, ప్రభాతవార్త

కంచిలి మండలంలో ముండ్ల పంచాయతీ సాగర్ నౌగాం గ్రామంలో గురువారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఇల్లు అగ్నికి దగ్ధమై ఆస్తి నష్టం జరిగింది. స్థానికుల కథనం మేరకు బాల ప్రధాన్ ఇంటిలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోవడమే గాక ఇంట్లో ఉన్న నగదు 16,000, బట్టలు వంట సామాగ్రి, పూర్తిగా కాలిపోయి దీంతో ఈ నిరుపేద కుటుంబం రోడ్డున పడింది. స్థానిక స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్ చంద్ర మహంతి బాధితురాలి కి అన్ని విధాలు ఆదుకుంటామని తెలిపారు. బాగా తాగి రెవెన్యూ అధికారులు కూడా ఇంటిని పరిశీలించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు.

## హనుమాన్ జయంతి ర్యాలీలో పాల్గొన్న సిరి సహస్ర (సిరమ్మ)



విజయనగరం, మే 22, ప్రభాతవార్త

విజయనగరం టౌన్‌లో బొంకుల దిబ్బ, కోట ఎదురుగా హిందూ ధర్మ రక్షా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా జరుగు హనుమాన్ జయంతి ర్యాలీలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వై.యస్.ఆర్.సి.పి. జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజక వర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) పాల్గొన్నారు. హిందూ ధర్మ రక్షా సమితి సభ్యులు సిరమ్మకు ఘనస్వాగతం పలికారు. తదుపరి ఆమె ర్యాలీ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత హనుమాన్ చాలీసా తప్పనిసరిగా రోజూ చదవాలన్నారు. భారతదేశ గొప్పతనం దాని లోనే ఉందన్నారు.. సనాతన ధర్మ విశిష్టత ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని కోరారు. హిందూ ధర్మ రక్షా సమితి సభ్యులు చేసిన ఈ మహత్తరమైన ర్యాలీకి అభినందనలు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



శృంగవరపుకోట, మే 22, ప్రభాతవార్త

హనుమాన్ జయంతి వేడుకలను మండల ప్రజలు గురువారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు.ప్రతీ వాడవాడలా ఉన్న హనుమాన్ ఆలయాల్లో స్వామి వారికి పెద్ద ఎత్తున తమలపాకులు నిమ్మకాయల దండలు పూలమాలలతో ఘనంగా అలంకరించారు. అనంతరం జై శ్రీరామ్ నామమంతో అభయాంజనేయ స్వామికి భక్తి శ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు వద్ద మధ్యాహ్నం భక్తులకు పెద్ద సంఖ్యలో అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొత్తం మీద హనుమాన్ జయంతి ఉత్సవ వేడుకలు మండలంలో అత్యంత ఘనంగా జరిగాయి.

## ప్రకృతి వ్యవసాయానికి గిరిజన మహిళలే బ్రాండ్ అంబాసిడర్

పాచిపెంట, మే 22, ప్రభాతవార్త



వ్యవసాయ రంగంలో నేటి గిరిజన మహిళలు విత్తనం వేసిన దగ్గర నుండి కోత కోసే వరకు ప్రతి దశలోనూ తమ పనితీరును కనబరుస్తూ అధిక దిగుబడును సాధించడానికి కృషి చేస్తున్నారని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో జీలుగువలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిఆర్పి కొండేటి సురేష్ ఆధ్వర్యంలో జరిపిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ గిరిజన మహిళలే ప్రకృతి సేద్యానికి బ్రాండ్ అంబాసిడర్ అని ఈ ఖరీఫ్ సీజన్లో పెద్ద ఎత్తున ప్రకృతి సేద్యాన్ని విస్తరించాలంటే గిరిజన మహిళల సహకారం లేకుండా సాధ్యం కాదని తెలిపారు. గిరిజన రైతులు గిరిజన సాంప్రదాయ పంటలైన చిరుధాన్యాల సాగును మరింతగా విస్తృతం చేయాలని ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తుంది అని చిరుధాన్యాల విత్తనాలు 90 శాతం రాయితీపై అందిస్తున్నామని తెలిపారు. సర్పంచ్ ముఖి ఆనందరావు మాట్లాడుతూ కంది చిరుధాన్యాలు మరియు వరి విత్తనాలు త్వరగా అందించాలని కోరారు తంగలాం గ్రామ పెద్ద సారా రాజు గిరిజన భాషలో ప్రకృతి సేద్య ప్రాముఖ్యతను వివరించారు అనంతరం ప్రకృతి సేద్యానికి ప్రోత్సాహాన్ని అందించాలని కోరుతూ గ్రామ పెద్దలను సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య ఐ సి ఆర్ పి లు చదల రాజు అప్పన్న గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## చీపురుపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

చీపురుపల్లి, మే 22, ప్రభాతవార్త



నిత్యవసర వస్తువుల ప్రజా పంపిణీ కార్యక్రమంలో భాగంగా గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యాన్ల విధానమును రద్దు పరిచిన నందుకుగాను చీపురుపల్లి నియోజక వర్గంలో గల నాలుగు మండలాల రేషన్ డీలర్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిం చారు. గురువారం ఉదయం చీపురుపల్లిలో గల ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద నియోజకవర్గంలో గల గుర్ల మెరకముడుదాం గరివిడి చీపురుపల్లి మండలాలకు చెందిన డీలర్లు చంద్రబాబు నాయుడు చిత్రపటా నికి పాలాభిషేకం చేస్తూ హర్షధ్వానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి రేషన్ డీలర్ అధ్యక్షుడు రుంకానా రామారావు గరివిడి మండల అధ్యక్షులు కుములి జనార్దన్ మెరకముడుదాం అధ్యక్షులు జై సింహా నాయుడు గౌరవ అధ్యక్షులు రాజగోపాల్ నాయుడు గౌర అధ్యక్షులు కింగువా శ్రీనివాసరావు గంటేడ సత్యనారాయణ కెల్లా గోవింద నాయుడు పొట్నూర్ కామేశ్వరరావు వారణాసి శ్రీనివాసరావు సూరి సునీల్ కుమార్‌లతోపాటు నాలుగు మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# పుచ్చకాయ గింజలూ మంచివే !



వేసవిలో మండుటెండల నుంచి ఉపశమనం పొందాలంటే పుచ్చకాయకు మించిన పండు మరొకటి లేదు దాదాపు 95 శాతం నీటిని నింపుకొన్న ఈ సీజనల్ ఫ్రూట్‌లో శరీరానికి చలువనిచ్చే గుణాలు పుష్కలంగా ఉంటాయి. అయితే చాలామంది ఈ పండును తినేటప్పుడు గింజలను పక్కన పడేస్తుంటారు.

అయితే ఇలా పుచ్చకాయ గింజలు పడేయడమంటే చేతికందిన పోషకాలను దూరం చేసుకున్నట్లేనని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రొటీన్లు, విటమిన్లు లాంటి పోషకాలు వీటిలో పుష్కలంగా ఉంటాయని వాపోతున్నారు. పండ్లలోనే కాదు.. గింజల్లోనూ! పుచ్చకాయ పండులో ఉన్న పోషక విలువల్లో ఎక్కువ భాగం వాటి గింజల నుంచే లభిస్తుంది. వీటిలో ప్రొటీన్లు, విటమిన్లతో పాటు మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, కాపర్, జింక్, మాంగా ఒమేగా 3, ఒమేగా6 ఫ్యాటీ ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందించడమే కాకుండా చర్మం, జుట్టు సంరక్షణలోనూ కీలక పాత్ర పోషిస్తాయి.

**చర్మ సంరక్షణకు..** ముఖంపై ముడతలు తొలగిపోయి మిలమిలలాడాలంటే పుచ్చకాయ గింజలను డైట్‌లో చేర్చుకోవాల్సిందే అంటున్నారు నిపుణులు. ఇందులోని మెగ్నీషియం, జింక్, ఇతర ఖనిజ చర్మంలోని విష తుల్యాలను తొలగిస్తాయి. వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుపడతాయి డైరెక్టుగా తీసుకోవడం ఇష్టం లేకపోతే వేయించుకుని తినచ్చు. ఈ గింజల్లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది.

**కుదుళ్లు బలంగా..!** చర్మమే కాదు కురుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఎన్నో పోషకాలు పుచ్చకాయ గింజల్లో ఉన్నాయి. జుట్టు పొడవుగా పెరిగేందుకు సహకరిస్తాయి. ఈ గింజల్లోని మాంగనీస్ జుట్టు రాలిపోవడాన్ని బాగా నిరోధిస్తుంది. కురులకు మృదువుగా సిల్కీగా మార్చడంలో ఇందులో కాపర్ కీలక పాత్ర పోషిస్తుంది.

**ఎముకల ఆరోగ్యానికి..** సాధారణంగా వయసు పెరిగే కొద్దీ ఎముకలు కూడా బలహీనంగా మారిపోతాయి. చిన్న చిన్న వృత్తి దెబ్బలు తగిలినా చాలా రోజుల పాటు వెంటాడుతుంటాయి. మీరు పుచ్చకాయ గింజలను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఈ సమస్యలను అదిగమించవచ్చు. ఈ గింజల్లోని మెగ్నీషియం, కాపర్, పొటాషియం వంటి పోషకాలు కుదరలను దృఢంగా మార్చుతాయి.

ఇలా తివచ్చు! సాధారణంగా చాలామంది పుచ్చకాయ గింజలను ఎండబెట్టి తింటారు. ఇలా డైరెక్టుగా తినడు ఇష్టం లేకపోతే వేయించుకుని తినచ్చు. అదేవిధంగా వీటిని పొడిగా చేసుకుని వివిధ రకాల ఫ్రూట్ సలాడ్స్, సూప్స్, స్మూతీలలో కలుపుకొని కూడా తీసుకోవచ్చు అంటున్నారు నిపుణులు

**గుండె పనితీరును..** పుచ్చకాయ గింజల్లో పాలీ అన్ శ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి.



ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. ఇక మాంగనీస్ రక్తపోటులో హెచ్చు తగ్గులను నివారిస్తే.. శరీరంలోని వివిధ భాగాలకు రక్తాన్ని చేరవేయడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తున్న నిపుణులు. ❐

# మహిళల కథలతో 'బుకర్' ప్రైజ్



**సమాజంలో మహిళలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇంత, బయట తమకెదురయ్యే అసమానతలు, అవమానాలను జయించేందుకు నిత్యం పోరాటం చేస్తున్నారు. అలాంటి కొందరు మహిళల కథల్ని 'హార్ట్ ల్యాంప్' పేరుతో ఓ పుస్తకంగా తీసుకొచ్చారు కన్నడ రచయిత్రి బానూ ముష్తఖ్. ప్రపంచ పుస్తక ప్రేమికుల మనసుల్ని కదిలించిన ఈ కథ సంపుటికి తాజాగా 'అంతర్జాతీయ బుకర్ ప్రైజ్ 2025' దక్కింది. 12 లక్షల కథలతో కూడిన ఈ పుస్తకం.. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం గెలుచుకున్న తొలి 'షార్ట్ స్టోరీ కలెక్షన్'గా నిలిచింది. దీనితో బాను పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది.**

మన చుట్టూ రోజూ ఎన్నో సంఘటనలు జరుగుతుంటాయి. వాటిలో కొన్ని మహిళా సమస్యలూ మన దృష్టికి వస్తాయి. అయినా వాటిని చూసి చూడనట్లుగా వదిలేస్తుంటారు చాలామంది. ఇక కొంతమంది వారికి తోచిన విధంగా వారికి సహాయపడే ప్రయత్నం చేస్తారు. కానీ బానూ ఓ కవి హృదయంతో ఆలోచించారు. ఆ మహిళల సమస్యల్నే కథలుగా కూర్చి ఈ ప్రపంచానికి తెలియజేయాలనుకున్నారు. ఇలా తన ఆలోచననే 'హార్ట్ ల్యాంప్' పుస్తకంగా తీసుకొచ్చారామె.

12 చిన్న చిన్న కథలతో కూడిన పుస్తకమిది. దక్షిణ భారతంలోని పితృస్వామ్య వ్యవస్థలో మహిళలు, బాలికల దైనందిన జీవితాలను ఇది ప్రతిబింబిస్తుంది. ఇందులోని ఓ కథలో భాగంగా.. ఓ మహిళ తన సమస్యలతో విసిగిపోయి ఆత్మహత్య చేసుకుంటుంది. కానీ తన కూతురిని ప్రేమగా హత్తుకున్న మరుక్షణం ఆమె తన మనసు మార్చుకుంటుంది. ఇకపై తన కోసం, తన కూతురి కోసం బతకాలని నిర్ణయించుకుంటుంది. ఇక మరో కథలో భాగంగా.. ఓ భర్త తన భార్యకు ప్రేమతో హీల్స్ తీసుకొస్తాడు. వాటిని ధరించి నడవాలని భార్యను కోరతాడు. అయితే ఆమెకు ఇవి ఇష్టమా? కాదా?, తనకు అనుకూలంగా ఉంటాయా? లేదా? అన్న విషయాలేవీ ఆలోచించు. దీనితో పాదాల్లో నొప్పి పుడుతున్నా వాటిని ధరించే నడుస్తుందామె. ఇలా తన భర్త సంతృప్తి కోసం తన సంతోషాన్ని త్యాగం చేస్తుంది. ఇలా ఒకటి కాదు, రెండు కాదు.. మొత్తంగా 12 కథలతో కూడిన సంపుటి ఇది. వంటగది, పూజగది మొదలు పడకగది దాకా... మహిళలు ఇంట్లో ఎదుర్కొంటున్న హింస/ఇతర సమస్యలను కళ్లకు కడుతుందీ పుస్తకం. బాను దీన్ని కన్నడ భాషలో రాయగా.. కర్ణాటకలోని కొడగుకు చెందిన రచయిత్రి, సాహిత్య అనువాదకురాలు దీపా భష్టి ఇంగ్లీషులోకి అనువదించారు.

**అవే నాకు స్ఫూర్తి!** ప్రపంచ సాహిత్య ప్రియులను ఆకట్టుకున్న 'హార్ట్ ల్యాంప్' తాజాగా ప్రతిష్టాత్మక 'అంతర్జాతీయ ప్రైజ్' గెలుచుకుంది. ఇలా లఘు కథలతో కూడిన పుస్తకానికి బుకర్ ప్రైజ్ దక్కడం ఇదే తొలిసారి. కాగా, బాను రచనల్లో ఆంగ్లంలోకి అనువదించిన తొలి పుస్తకం కూడా ఇదే కావాల్సిన విశేషం! ఇలా ఈ ప్రతిష్టాత్మక సాహిత్య పురస్కారం అందుకున్న రెండో భారతీయ రచయిత్రిగా చరిత్ర సృష్టించారు బాను. 'నా ఈ లఘు కథలన్నీ మహిళల చుట్టూనే అల్లుకున్నాయి. కులమతాలు, రాజకీయాలు, సమాజం.. వాళ్ల నోళ్ల నొక్కేసి వారిపై ఎలా ఆధిపత్యం చెలాయిస్తున్నాయో ఈ కథల గురించి ప్రపంచానికి తెలియజేయాల న్నారు. మీడియాలో వచ్చిన ఘటనలు, నా చుట్టూ జరిగే సంఘటనలే నాకు స్ఫూర్తి! ఈ మహిళల బాధ, నిస్సహాయత నన్ను తీవ్ర భావోద్వేగాలకు గురిచేశాయి. ఈ ఎమోషన్స్‌లో పుట్టిందే హార్ట్ ల్యాంప్.. అంటూ తనకు బుకర్ తెచ్చిపెట్టిన పుస్తకం గురించి చెప్పారు బాను.

**నాన్న ప్రోత్సాహంతో...** కర్ణాటకలోని హాస్సన్ పట్టణంలో 1948లో ఓ ముస్లిం కుటుంబంలో పుట్టారు బాను. మొదట ఉర్దూ మీడియంలో విద్యనభ్యసించినా.. తన ఎనిమిదేళ్ల వయసులో కన్నడ భాష బోధించే పాఠశాలలోకి మారారు. ఏ విషయాన్నైనా సరే.. ఇట్టే గ్రహించే నైపుణ్యాలున్న ఆమె.. కేవలం నెల రోజుల్లోనే కన్నడ భాషపై పూర్తి పట్టు పెంచుకున్నారు. కథలు చదవడం, రాయడంలో చిన్నతనం నుంచే మక్కువ చూపిన బాను ఆమె తండ్రి ఇదే దిశగా ప్రోత్సహించారు. స్కూలింగ్ దశలోనే రచనలపై పట్టు పెంచుకున్న ఆమె.. పెళ్లయ్యాక తన మొదటి లఘు కథను రాశారు. అది అక్కడి ఓ ప్రముఖ పత్రికలో ప్రచురితమైంది. తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. అయినా బాను ఇలా రచనలు చేయడం ఆమె అత్తింటి వారికి నచ్చలేదు. దాంతో ఓ రోజు గొడవ జరిగింది, దాంతో తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఓ సందర్భంలో పంచుకున్నారామె. 'నా ఇష్టానికి వ్యతిరేకంగా, సామాజిక కట్టుబాట్లలో మగ్గిపోవడం నాకు ఇష్టం లేదు. అందుకే ఇంట్లో తరచూ గొడవలు జరిగేవి. అలా ఓ రోజు మా అత్తింటి వారితో పెద్ద గొడవైంది. దాంతో ఆత్మహత్య చేసుకుదామని ఒంటిపై పెట్రోల్ పోసుకున్నా. తృటిలో మా వారొచ్చి ఆపారు. చేతిలో ఉన్న అగ్గిపెట్టె లాక్కొని 'ఎందుకిలా చేస్తున్నావ్?' అనడిగారు. ఆపై నా మనసు తెలుసుకున్న నా భర్త నన్ను



రచనల దిశగా ప్రోత్సహిం చారు.. అంటూ అప్పటి సంఘటనను గుర్తు చేసుకున్నారు బాను.

**కత్తిపోటుకు వెరవక..!** విప్లవ భావాలున్న బాను.. తన ఆలోచనల్ని కథలుగా, పుస్తకాలుగా రాయడం. ఈ నేపథ్యంలో ఎక్కువగా మహిళా అంశాలను స్పృశించిన ఆమె.. తన కథలతో మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారు. అంతేకాదు.. పలు ఉద్యమాలు, ర్యాలీల్లో పాల్గొని నిరసన తెలిపారు. 1980లో కర్ణాటకలో కుల, వర్గ వ్యవస్థల్ని విమర్శిస్తూ సాగిన 'బండయ సాహిత్యం' ఉద్యమంలోనూ పాల్గొని తన నిరసన తెలిపారామె. ఈ విధంగా ఓసారి కత్తి పోటుకు గురై.. దాన్నుంచి క్రమంగా కోలుకున్నారు. ఇప్పటివరకు ఆరు లఘుకథలు పుస్తకాలు, ఓ నవల, పలు వ్యాసాలు, కొన్ని కవితలు రాసిన బాను.. తన రచనలతో ఎంతోమంది స్ఫూర్తి రగిలించారు. ఇందుకు గతంలో 'కర్ణాటక సాహిత్య అకాడమీ', 'దాన 'చింతామణి అత్తిమాబే' వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారు. ఇక ఇప్పుడు బుకర్ ప్రైజ్‌తో అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక వృత్తిరీత్యా లాయర్ అయిన ఆమెకు మహిళల హక్కుల ఉద్యమకారిణిగానూ పేరుంది.

**రైటర్ ట్రాన్స్‌లేటర్ !** బాను కన్నడలో రాసిన 'హార్ట్ ల్యాంప్' పుస్తకాన్ని ఆంగ్లంలోకి అనువదించి అంతర్జాతీయ సాహిత్య ప్రియులకు దీన్ని చేరువ చేశారు. దీనితో అనువాదం ఆమెకు బుకర్ ప్రైజ్ దక్కింది. ఇలా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్న తొలి భారతీయ అనువాదకురాలిగా గుర్తింపు తెచ్చుకున్నారు దీప కర్ణాటకలోని కొడగులో పుట్టి పెరిగిన ఆమె.. రచయిత్రిగా, ట్రాన్స్‌లేటర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఆమె రాసిన వ్యాసాలు, కథనాలు, పలు జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ప్రముఖ కన్నడ రైటర్స్ కోట శివరామ కారంత్, కొడగిన గౌరమ్మ రాసిన నవలలెన్నో ఆంగ్లంలోకి అనువదించారు దీప అవి ఆమెకు అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చాయి. బాను రాసిన 'టహార్ట్ ల్యాంప్' పుస్తకాన్ని అనువదించినందుకు గాను బుకర్ ప్రైజ్ కంటే ముందు "PEN Translates" అవార్డు అందుకున్నారు. ❐

# చర్మం, జుట్టు మృదువుగా..



కొంచెం కాఫీ తాగితే ఎంత హాయిగా ఉంటుందో.. కాఫీ ప్రియులు తరచుగా చెప్పే మాట ఇది. మూడ్‌ని ఉల్లాసంగా మార్చే కాఫీ సౌందర్య పోషణలోనూ ఉపకరిస్తుందంటున్నారు నిపుణులు. కాఫీ పొడి/గింజల వల్లఎన్నో సౌందర్యపరమైన ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు.

**స్క్రబ్‌గా...** కాఫీపొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పని చేస్తుంది. ఇది చర్మంపై ఉన్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. ఫలితంగా నిగనిగలాడే మేని మెరుపు సొంతమవుతుంది. ఇందుకోసం స్నానం చేసే సమయంలో కాఫీఫొడిని నేరుగా చర్మంపై రుద్దుకుంటే సరిపోతుంది. స్క్రబింగ్ కోసంకాఫీ గింజలను సైతం వాడచ్చు.

**ముడతలు పడకుండా....** చర్మం ముడతలు పడకుండా యాంటీ ఏజింగ్ క్రీంలను ఉపయోగించడం సహజం. ఈక్రమంలో కాఫీ మంచి యాంటీ ఏజింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. దీనికోసం రెండు కప్పుల కాఫీ గింజలకు ఒక కప్పు నీటిని, కొన్ని చుక్కలు టీట్రీ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లెండర్‌తో బాగాకలిపి, బ్రష్‌తో ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం చర్మాన్ని బిగుతుగా మార్చడంతో పాటు చర్మం మీద పేరుకున్న మృతకణాలను కూడా తొలగిస్తుంది.

**కళ్ల విషయంలో...** నిద్ర తక్కువ కావడం, ఒత్తిడికి లోనవడం వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు వస్తూ ఉంటాయి. వాటి కోసం సహజమైన ఉత్పత్తులతో పాటు మార్కెట్లో దొరికే వాటిని కూడా వాడుతూ ఉంటాం. ఈ క్రమంలో ఒకసారి కాఫీపొడిని కూడా ప్రయత్నించి చూడచ్చంటున్నారు నిపుణులు. కాఫీలో ఉన్న ఔషధ గుణాలు ఒత్తిడిని తగ్గించడంతో పాటు, నిద్ర లేకపోవడం వల్ల అలసటకు గురైన కళ్లను తిరిగి సాధారణ స్థితిని తీసుకొస్తాయి. అలాగే కళ్ల కింద వచ్చే నల్లటి వలయాలను తగ్గించుకోవడానికి మనం ఉపయోగించే క్రీంలో మెత్తగా ఉండే కాఫీపొడి కొద్ది మొత్తంలో కలిపి రాసుకోవాలి. అయితే ఎప్పుడూ కాఫీ పొడిని నేరుగా మాత్రం కళ్ల కింద రాసుకోకూడదు.

**కురుల ఆరోగ్యాన్ని పెంచేలా...**
జుట్టును సంరక్షించుకోవడానికి మనం అనేక రకాల ఉత్పత్తులను ఉపయోగిస్తుంటాం. మరి కాఫీ వల్ల జుట్టుకి కలిగే ప్రయోజనమేంటి అనుకుంటున్నారా? ఇది మంచి కండిషనర్‌గా పనిచేసి జుట్టును మృదువుగా అయ్యేలా చేస్తుంది. దీని కోసం కాఫీపొడిని నీటిలో వేసి బాగా మరిగించాలి. తర్వాత దీనిని ఒక గిన్నెలోకి వడ పోయాలి.

ఈ నీటిని జుట్టుకు అప్లై చేసి ఇరవై నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. కాఫీపొడి జుట్టుకు కలరింగ్ ఏజెంట్‌లా కూడా పనిచేస్తుంది. ▫

## పెరి మెనోపాజ్ ట్రాకర్

మెనోపాజ్.. స్త్రీ పునరుత్పత్తి వయసు అయిపోయిన తర్వాతి దశ. సాధారణంగా మహిళల్లో 47 నుంచి 55 వయసు మధ్య ఈ దశ ప్రారంభమవుతుంది. కానీ ఈ మెనోపాజ్‌కి 5 నుంచి 7 సంవత్సరాల ముందు నుంచే కొన్ని మార్పులు ప్రారంభమవుతాయి. వీటిని గుర్తించడం చాలా కష్టం. ఈ విషయం తెలియక చాలామంది ఆందోళన చెందుతుంటారు. ఇప్పుడు ఈ సమస్యను 'పెరి మెనోపాజ్' ట్రాకింగ్ డివైజ్‌తో సులభంగా గుర్తించవచ్చు. ఈ చిన్న డివైజ్‌ను నడుము భాగంలో అతికించుకుంటే, వెంటనే పెరిమెనోపాజ్ లక్షణాలను తెలుసుకోవచ్చు. దీనిని మొబైల్ యాప్‌తో అనుసంధానం చేసుకొని వాడుకోవచ్చు. ఎపనపటికప్పుడు మెనోపాజ్ లక్షణాలను ట్రాక్ చేస్తూ సమచయారాన్ని అందిస్తుంది.

## ఊబకాయాన్ని నివారించే యోగర్ట్

అనేక వంటల్లో యోగర్ట్ ఉపయోగిస్తుంటాం. ఇంతకీ యోగర్ట్ రుచికి మాత్రమేనా అంటే కాదు. ఇది మంచి పోషకాహారం. ఇందులో క్యాల్షియం, విటమిన్లు, రైబోఫ్లావిన్, భాస్వరం, మెగ్నీసియం, పొటాషియం విస్తారంగా ఉన్నాయి. ఆరోగ్యనిపుణులు దీన్ని ఇమ్యూనిటీ బూస్టర్ అంటారు. యోగర్ట్‌లో ఎన్ని ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయో చూడండి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా, మృదువుగా ఉంచుతుంది. అరుచి, ఆకలి మందగించడం లాంటి సమస్యలను నివారిస్తుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు ఉబ్బరం, డయేరియా, మలబద్ధకం లాంటి సమస్యలను నివారి స్తుంది. ఊబకాయం రానివ్వదు. ★



## ఎండ నుంచి రక్షగా !

**ఎండలు ఎంతలా మండిపోతున్నా మనం బయటకు వెళ్లి తీరాల్సిందే! అలా వెళ్లేటప్పుడు వాటర్ బాటిల్‌ని తీసుకెళ్తున్నారా? అందులో ఉత్తనీరుని కాకుండా ఇవి కూడా జోడించండి. ఎండ నుంచి ఉపశమనంతో పాటు పోషకాలు కూడా అందుతాయి.**



- నీటిని కొద్దిగ తేనె, నిమ్మరసం, దంచిన అల్లం కలిపితే.. శరీరం నుంచి వ్యర్థాలు బయటకు పోవడంతోపాటు వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలుంటే తొలగిపోతాయి.
- తరిగిన కీరాదోస ముక్కలు, కచ్చాపచ్చాగా దంచిన పుదీనా ఆకులు కలిపిన నీళ్ల తాగితే ఎండ నుంచి ఉపశమనంతోపాటు, శరీరంలోని మలినాలు బయటకు పోతాయి. బరువు తగ్గడంతోపాటు హైబిపి నుంచి ఉపశమనం ఉంటుంది.
- సన్నగా తరిగిన ఫైనాపిల్ ముక్కలు, కొబ్బరి ముక్కలు వీటిని నీటికి జోడించి రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచి తెల్లారి తాగి చూడండి. శరీరానికి మేలు చేసే కొవ్వులు అందడంతోపాటు.. ఎండ నుంచి తక్షణ ఉపశమనం కలిగించే ఎలక్ట్రోలైట్లు అందుతాయి.
- దానిమ్మ గింజలు, దాల్చిన చెక్క వీటిని కలిపి తాగితే బిపి తగ్గి.. వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది.
- సన్నగా చక్రాల్లా తరిగిన ఆరెంజ్ స్లైసులని నీళ్లలో కలిపి తాగితే బరువు తగ్గడంతోపాటు శరీరం ఎక్కువ సేపు తేమగా ఉంటుంది. ★

## విశ్వమే ఒక మాయ

ఈ సువిశాల విశ్వమే ఒక మాయ. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతూ వుంటుంది. అందుకే ఒక్కోచోట ఒక రకంగా వాతావరణం మారుతూ ఉంటుంది. మనకు పగలు అయినప్పుడు, కొన్ని చోట్ల రాత్రి అవుతుంది. మనకు వర్షం పడితే కొన్నిచోట్ల చల్లని గాలులు విస్తూ ఉంటాయి. ప్రకృతి అంతా ఒకే తీరుగా ఉండదు. ఇలా ఒక వాతావరణం అంటూ ఉండదు. ఈ విశ్వ మాయకు మానవుడు అలవాటు పడుతున్నాడు. జీవన శైలి కూడ ఒక్కో చోట ఒక్కొక్క తీరుగా ఉంటుంది. మన ఆచారాలు, సంప్రదాయాలు ఒక రకంగా ఉంటాయి. పరాయి దేశస్తులవి వేరే విధంగా ఉంటాయి. అయితే చాలా దేశాలలో భారత్‌నే ఇష్టపడుతున్నారు. ఆస్తికులు కావొచ్చు నాస్తికులు కావొచ్చు మారుతున్న కాలానికి అబ్బుర పడవలసిందే. ఆస్తికులు అయితే ఇదంతా దైవలీల అంటారు. నాస్తికులు మాత్రం దీనితో ఏకీభవించరు . ఇది దైవలీల ఎలా అవుతుంది, అంటూ పలు రకాలుగా మాట్లాడుతూ, భూగోళంలో మార్పులు జరుగుతూ ఉంటాయి. సైన్స్ అభివృద్ధి చెందింది అంటూ ఘర్షణకు దిగుతారు. విశ్వం ఒక మాయ అంటే, కాదు అంటారు. ఆకాశంలో మార్పులు, నక్షత్రాలు, చంద్రుడు, సూర్యుడు వగైరా అంతా దైవ కృప అంటూ తమ వాదన సాగిస్తారు ఆస్తికులు. దీనికి ఎంత మాత్రం ఒప్పుపోరు నాస్తికులు. వాదనలు, తర్జన భర్జనలు ఎలా ఉన్నా వాస్తవానికి విశ్వంలో మార్పులు సహజం. ఆ మార్పులు వ్యక్తి జీవన విధానానికి తగ్గట్లుగా మానవుడు నడచుకుంటున్నాడు. నిజానికి ఒక్కో దేశంలో ఒక్కో వాతావరణం ఉన్నప్పుడుమనమే ఇదంతా భగవంతుని లీల అంటూ ఉంటాం. ఆ మాటలు విన్న నాస్తికులు మాత్రం ఇది ప్రకృతి మార్పు అంటారే కాని దైవ లీల అని మాత్రం అనరు. వాళ్ళు ఎంత మాత్రం దైవం అనే మాట ఎత్తరు. మానవుని మేధస్సుతోనే ఇలా జరుగుతోంది. దైవనికి ఇక్కడ స్థానమే లేదు అని ఖరా ఖండిగా చెబుతారు. మానవ శక్తి ముందు దైవ శక్తి ఎందుకు కొరగాదు అంటూ మానవునికే ప్రథమ స్థానం ఇస్తారు. ఆ ప్రథమ స్థానం దైవం ఇచ్చిందే అని ఆస్తికుల భావన. మార్క్స్ చెప్పినట్లు చారిత్రక గతి తార్కిక బౌతిక వాదం ఉంది అనేది వీరి ఆలోచన. ఏది ఏమైనా విశ్వం అనేది ఒక మాయ లోకం అది అందరూ భావించ వలసిందే. ఆ మాయ లోకంలో మానవులందరూ పావులు. మాయ లోకానికి అనుగుణంగానే మాన వులు నడచుకుంటారు.

**- కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం

## ఆరోగ్యానికి పండ్ల రసాలు

**ఆరోగ్యకరమైన జీవితానికి పునాది పసితనంలోనే** పడుతుందంటారు. అయితే ఆ పునాదులను నిర్మించే బాధ్యత మాత్రం తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంది. బయట ఎండలు మండుతున్నాయి కొంచెం తాగిస్తే ఏమవుతుందిలే అన్న భావనతో కొంతమంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు కూడా కూల్‌డ్రింక్స్, చక్కెరలు అధికంగా ఉండే పానీయాలు వంటివి ఇస్తుంటారు. కానీ వీటి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. బాల్యంలో చక్కెర పానీయాలు తాగిన పిల్లలు, భవిష్యత్తులో ఊబకాయం బారిన పడే ప్రమాదం ఉందని స్వాన్సీ యూనివర్సిటీ తాజా పరిశోధనలో వెల్లడైంది. అందుకోసైం పరిశోధకులు 14 వేల మంది బ్రిటిసన పిల్లల ఆహారశైలిని పుట్టిన నాటి నుంచి పెద్దయ్యేవరకూ పరిశీలించారు. అందులో సోడా, కూల్‌డ్రింక్‌లు లాంటి పానీయాలు తాగే అలవాటు ఉన్న రెండేళ్లలోపు పిల్లలు 24 ఏళ్లు వచ్చేసరికి ఊబకాయం బారిన పడానడరట. కెలొరీలు, కొవ్వు, ప్రొటీన్, పంచదారలు ఎక్కువగ ఉండడమే అందుకు కారణం. అయితే, తాజా పండ్ల రసాలను తాగిన పిల్లల్లో ఈ సమస్య లేదట. అంతేకాదు, ఇవి తాగిన పిల్లలు పెద్దయ్యాక కూడా చేపలు, పండ్లు, ఆకుకూరలు తినడం లాంటి మంచి ఆహార నియామాలు అలవరచుకుంటే, ఈ డ్రింగ్స్ తాగిన పిల్లలు బర్గర్లు, పిజ్జాలు, ఫ్రెంచ్ ఫ్రైస్, మాంసం, చాక్లెట్లు, స్వీట్లు వంటివి అధికంగా తినడానికి అలవాటు పడ్డారట. అదే క్రమంలో వారిలో అనేక అనారోగ్యాలకు హేతువైన ఊబకాయానికి దారితీసిందట. అందుకే తొలినాళ్లలోనే పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లు నేర్పించాలి. అవే వారి ఆరోగ్యానికి శ్రీరామరక్ష! ★



## అందమైన పంచలోహా పట్టీలు




అందెలు,.. ఆడపిల్లలకు రెట్టింపు అందాన్ని తెచ్చిపెడతాయనడంలో సందేహం ఏముంది? ఇవి అమ్మాయిల మనసు దోచుకోవడమే కాదు.. మగవారి గుండెల్లోనూ అలజడి రేపుతుంటాయట. అందుకే కాలి అందియలు ఘల్లుఘల్లుమన రాజహంసలా రావే..గజ్జె ఘల్లుమన్నాదిరో గుండె జల్లుమన్నాదో అంటే సినీ కవులు పట్టాల ప్రత్యేకతను చెప్పకనే చెప్పారు. పట్టీలు, అందియలు, గజ్జెలు..అంటూ ప్రాంతానికో పేరుతో పిలిచే ఇవంటే మగువలకు ఎంతో మురిపెం ఒకప్పుడు పెద్దా, చిన్నా తేడాలేకుండా ప్రతి మహిళా వీటిని ధరించేవారు. అయితే వీటిల్లో ఎక్కువగా వెండివే కనిపిస్తుంటాయి. ఇవి నాడుల్ని ప్రేరేపితం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయనేది పెద్దల నమ్మకం. బంగారాన్ని ధరించేవారు అరుదుగా ఉన్నా.. ఈ మధ్య కాలంలో అచ్చంగా పసిడిని తలపించేలా





పంచలోహాలతో చేసిన పట్టీలకూ ప్రాధాన్యం పెరిగింది. పంచలోహాలంటే బంగారం, వెండి, రాగి, జింక్, ఇనుము అనే ఐదు లోహాల కలయిక. ఇవి అచ్చంగా పుత్తడిని పోలి ఉండటం, మెరుపై ఎక్కువ కాలంల నిలిచి ఉండటంతోవీటితో చేసిన అందెలకూ ఆదరణ లభిస్తోంది. ★





# 'వృషభ' ఫస్ట్ లుక్

కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ పుట్టిన రోజు సందర్భంగా ఫ్యాన్స్‌కు మంచి ట్రీట్ ఇచ్చారు. మాలీవుడ్‌లోనే కాకుండా ప్యాన్ ఇండియా వైడ్‌గా వస్తున్న క్రేజీ ప్రాజెక్టుల్లో వృషభ చిత్రం ఒకటి. అత్యంత భారీ బడ్జెట్‌తో రాబోతోన్న ఈ చిత్రం నుంచి మోహన్‌లాల్ బర్త్ డే సందర్భంగా అదిరిపోయే పోస్టర్‌ను రిలీజ్ చేశారు. వృషభ నుంచి రిలీజ్ చేసిన ఈ మోషన్ పోస్టర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో మోహన్‌లాల్ కనిపించిన తీరుకు అంతా ఫిదా అవుతున్నారు. మోహన్‌లాల్ ఆహార్యం, కనిపించిన విధానం, ఆ కత్తి పట్టుకున్న తీరు, జుట్టు ఎగురుతున్న స్టైల్



ఇవన్నీచూస్తుంటే ఇందులో ఉత్తమ యోధుడిలా కనిపించబోతోన్నారని పిస్తోంది. నాఅభిమానులకు బర్త్ డే సందర్భంగా ఈ అప్డేట్‌ను అంకితం చేస్తున్నాను. ఇకపై వారి ఎదురు చూపులకు తెరదించినట్టే.. అందరినీ కట్టి పడేసేలా, అందరినీ ఆకట్టుకునే లా వృషభ చిత్రం ఉంటుంది అని మోహన్‌లాల్ పోస్ట్ వేశారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిలిమ్స్ సమర్పణలో నంద కిషోర్ రచన, దర్శకత్వంలో వృషభ రాబోతోంది. యాక్షన్, ఎమోషన్, పౌరాణిక గాథలను అద్భుతంగా మిళితం చేసి ఓ దృశ్య కావ్యంలా సినిమాను రూపొందిస్తున్నారు. మలయాళం, తెలుగులో ఏకకాలంలో చిత్రీకరిస్తున్న ఈ మూవీని అక్టోబర్ 16, 2025న తెలుగు, మలయాళం, హిందీ, తమిళం, కన్నడ అనే ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు.

# 'ఏస్' ప్రిరిలీజ్ ఈవెంట్

వెర్సటైల్ యాక్టర్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా ఏస్ అనే చిత్రం మే 23న ఆడియెన్స్ ముందుకు రానుంది. దర్శక, నిర్మాత అరుముగ కుమార్ ఈ మూవీని 7సిఎస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కించారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతికి జోడిగా రుక్మిణి వసంత్ నటించారు. ఈ చిత్రాన్ని మే 23న రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాను శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి. శివ ప్రసాద్ తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రిరిలీజ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్ సందడి చేసింది. ఈఈవెంట్‌లో శ్రీ పద్మిణి సినిమాస్ అధినేత దర్శక, నిర్మాత బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ, ఏస్ సినిమా ఆల్రెడీ బ్లాక్ బస్టర్ హిట్ అయినట్టు కనిపిస్తోంది. అందరి మొహాల్లో సంతోషం ఉంది. ఈ కథ, కారెక్టర్స్ అన్నీ అద్భుతంగా ఉండబోతున్నాయి. విజయ్ సేతుపతి గారు మళ్లీ అందరినీ ఆకట్టుకోబోతున్నారు. ఆయన చాలా మంచి వ్యక్తి. అన్నీ సెట్ అయితే రొమాంటిక్ డాన్ అనే సినిమాను ఆయనతో త్వరలోనే ప్రకటిస్తాను. ఏస్ సినిమాగానూ అందరికీ ముందుగానే కంగ్రాట్స్. మే 23న ఈ చిత్రం పెద్ద విజయం సాధించబోతోంది అని అన్నారు. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మాట్లాడుతూ, అరుముగ కుమార్ నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. నాకు సినిమాలో మొదటి చాన్స్ ఇచ్చింది కూడా ఆయనే. మళ్లీ ఇప్పుడు ఆయనతో పని చేస్తుండటం ఆనందంగా ఉంది. ఇందులో యాక్షన్, రొమాన్స్ అన్నీ అంశాలు ఉంటాయి. ఈ చిత్రంలో పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ మూవీ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. తెలుగు డబ్బింగ్ చాలా బాగా ఉంది. బి.శివ ప్రసాద్ మల్టీ టాలెంటెడ్. ఆయనకు ఆల్ ది బెస్ట్. మే 23న మా సినిమాను అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. దర్శక, నిర్మాత అరుముగ కుమార్ మాట్లాడుతూ, ఏస్ సినిమాలో అన్ని రకాల అంశాలుంటాయి. యాక్షన్, రొమాన్స్, ఫన్



ఇలా అన్నీ రకాల ఎలిమెంట్స్ ఉంటాయి. ఫుల్ మీల్స్‌లా ఈ చిత్రం ఉంటుంది. అన్ని కమర్షియల్ అంశాలుంటాయి. విజయ్ సేతుపతి ఆల్ రౌండర్. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. మే 23న మా సినిమాను అందరూ చూడండి అని అన్నారు. దివ్యా పిళ్లై మాట్లాడుతూ, ఏస్ చిత్రంలో నటించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడికి థాంక్స్.



# 'థగ్ లైఫ్' నుంచి సెకండ్ సింగిల్ రిలీజ్

యూనివర్సల్ హీరో కమల్ హాసన్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'థగ్‌లైఫ్‌లోని మ్యూజికల్ యూనివర్స్ మరింత స్వీట్ గా మారింది. మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా మూవీ సింగిల్ "షుగర్ బేబీ" రిలీజ్ అయ్యింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ పాట ఆడియన్స్ మనసుల్ని కొల్లగొట్టింది. స్లిజీ చార్మ్‌తో పాటు, అదిరిపోయే వైబ్‌తో ఈ పాట, రిథమ్, అటిట్యూడ్ బ్లెండ్‌తో ఓ బోల్డ్ కాక్‌టెయిల్‌లా ఆకట్టుకుంటోంది. రెహమాన్ సంగీతంమ్యాజికల్‌గా వుంది. సాఫ్ట్, మెలోడిక్ బీట్స్ కట్టిపడేసింది. అలెగ్జాండ్రా జాయ్, శుభ, నకుల్ అభ్యంకర్ వోకల్స్‌తోసాంగ్‌ని మరింత లైవ్లీగా మార్చారు. ఒక్కో సింగర్ వారి స్వంత వాయిస్‌టెక్స్చర్‌తో పాటకు ప్రత్యేకఫ్లేవర్‌ను ఇచ్చారు. అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం అదిరిపోయింది. లిరిక్స్ మనసులో నిలిచిపోయేలా వున్నాయి. త్రిషా కృష్ణన్ మెస్మరైజింగ్ బ్యూటీతో కనువిందు చేసింది. ఆమె లుక్స్, గ్రేస్, అన్నీ కలసి తెరపై మ్యాజిక్‌ని సృష్టించాయి. రవికే చంద్రన్ అందించిన విజువల్ ఎస్తెటిక్ టచ్‌తో ప్రతి ఫ్రేమ్ విజువల్ ట్రీట్‌గా కనిపిస్తోంది. రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, ఈ చిత్రం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# 'కలాం' టైటిల్ పోస్టర్ ఆవిష్కరణ

జాతీయ అవార్డు గ్రహీత, మల్టీ టాలెంటెడ్ ధనుష్ మరోసారి తన నటనా ప్రతిభతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. ఈసారి ధనుష్ భారతదేశ ప్రియతమ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం ఆధారంగా రూపొందుతున్న ఒక భారీ బయోపిక్‌లో నటించనున్నాడు. ఈ సినిమా టైటిల్ పోస్టర్ ప్రతిష్ఠాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆవిష్కరించబడింది. ఈ చిత్రానికి కలాం అనే టైటిల్‌తో పాటు "ది మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అనే ట్యాగ్‌లైన్ ఫిక్స్ చేశారు. ఈ చిత్రాన్ని తానాజీ: ది అన్‌సంగ్ వారియర్, ఆదిపురుష్ లాంటి విజయవంతమైన చిత్రాల దర్శకుడు ఓం రౌత్ రూపొందిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్టను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, మరియు టీసిరీస్ ఫిల్మ్స్ బ్యానర్ల కింద అభిషేక్ అగర్వాల్, అనిల్ సుంకర, భూషణ్ కుమార్, కృషన్ కుమార్, గుల్షన్ కుమార్, తేజ్ నారాయణ్ అగర్వాల్, నిర్మిస్తున్నారు. డాక్టర్ కలాం జీవితం, భారత అంతరిక్ష, రక్షణ కార్యక్రమాలకు ఆయన చేసిన అమూల్యమైన సేవను ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆవిష్కరించిన కలాం సినిమా టైటిల్ పోస్టర్ అందరినీ ఆకర్షించింది. డాక్టర్ కలాం యొక్క సిల్హౌట్‌తో పాటు, ఒక మిస్సైల్ చిత్రం ఆవిష్కరణాత్మకంగా రూపొందించబడింది, ఇది ఆయన భారత మిస్సైల్ టెక్నాలజీకి చేసిన కృషిని సూచిస్తుంది. భారతీయ సినిమాలో మోస్ట్ టాలెంటెడ్ నటులలో ఒకరిగా గుర్తింపు పొందిన ధనుష్, డాక్టర్ కలాం పాత్రను పోషించేందుకు చాలా ఫిజికల్ బాడీ ట్రాన్స్ ఫర్ మిషన్ అయ్యాడు. ప్రస్తుతం ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించినా ఇతర తారాగణం, సాంకేతిక బృందం వివరాలు త్వరలో ప్రకటించబడనున్నాయి. ఈ చిత్రం డాక్టర్ కలాం జీవితాన్ని, ఆయన స్ఫూర్తిదాయకమైన జీవన ప్రయాణాన్ని ప్రపంచానికి చాటి చెప్పే ఒక గొప్ప సినిమాగా రూపొందనుంది.



సాంకేతిక వివరాలు
దర్శకుడు: ఓం రౌత్
నిర్మాతలు: అభిషేక్ అగర్వాల్, అనిల్ సుంకర, భూషణ్ కుమార్, కృషన్ కుమార్,
బ్యానర్లు: అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్
ప్రెజెంటర్లు: గుల్షన్ కుమార్, తేజ్ నారాయణ్ అగర్వాల్, టీసిరీస్ ఫిల్మ్స్,
పీఆర్ఓ: వంశీ శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్‌షో.



రితికా నాయక్ నయా లుక్

# 'వైభవం' ప్రిరిలీజ్ వేడుక

తమకు జన్మనిచ్చి, పెంచి పెద్ద చేసి ప్రయోజకుల్ని చేయడమే కాకుండా, కార్పొరేట్ ఉద్యోగా లను వదిలిపెట్టి, సినిమా రంగంలో తమ ఉనికిని చాటుకోవాలన్న తమ తపనను కూడా ప్రోత్స హించిన తమమాతృమూర్తిని సాదరంగా సత్కరించుకున్నారు దర్శకహీరో ద్వయం సాత్విక్ రుత్విక్ విద్యాధికులైన ఈ సోదరుల్లో.. తమ్ముడు సాత్విక్ దర్శకుడిగా అన్నయ్య రుత్విక్ హీరోగా పరిచయ మవుతూ, తల్లి రమాదేవి నిర్మాతగా రమాదేవి ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ వైభవం ఈ శుక్రవారం (మే 23) ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన వైభవం ప్రిరిలీజ్ వేడుకలో తమ మాతృమూర్తి రమాదేవిని సాదరంగా సత్కరించుకున్నారు హీరో రుత్విక్ డైరెక్టర్ సాత్విక్. అంతేకాదు తమ మాతృమూర్తే ముఖ్య అతిథిగా వేడుకను నిర్వహించుకు న్నారు. చిన్నప్పటి నుంచి చదువులో, ఆట పాటల్లో అన్నిటా ముందుండి, మంచి ఉద్యోగాలు సంపాదించుకుని, తనకు ఎనలేని పుత్రోత్సాహం పంచి.. తమ ప్యాషన్ కోసం ఉద్యోగాలు విడిచి పెట్టి వైభవం చిత్రంతో సినిమా రంగ ప్రవేశం చేస్తున్న తన బిడ్డలు ఈ రంగం లోనూవిజయబావుటా ఎగురవేస్తారనే నమ్మకం తన



కుందనిఅన్నారు. స్వతహా లాయర్ అయిన రమాదేవి తమ మాతృమూర్తి తమ మీద పెట్టుకున్న నమ్మకంవమ్ముకాదని, వైభవం చిత్రం తమకు సినిమా రంగం లోనూ మంచి ఆరంభం ఇస్తుందని హీరోరుత్విక్, దర్శకుడు సాత్విక్ పేర్కొన్నారు.

# ఆకట్టుకుంటోన్న 'కొత్తలవాడి' టీజర్

రాకింగ్ స్టార్ యష్ గురించి ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. ఆయన అమ్మ శ్రీమతి పుష్ప అరుణ్‌కుమార్ ఇప్పుడు నిర్మాతగా మారారు. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ఆమె పిఎ ప్రొడక్షన్స్ పేరుతో ఆమె చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. కన్నడ చిత్ర పరిశ్రమలో సుప్రసిద్ధ నటుడు డా.రాజ్‌కుమార్, ఆయన సతీమణి పార్వతమ్మ రాజ్‌కుమార్‌ల స్ఫూర్తితో కొత్త బ్యానర్‌ను స్థాపించి కొత్తవారికి అవకాశం ఇవ్వటానికి పుష్ప అరుణ్‌కుమార్ నిర్మాతగా మారారు. పుష్ప అరుణ్ కుమార్ నిర్మాతగా రూపొందించిన తొలి చిత్రం కొత్తలవాడి . టాలెంటెడ్ యాక్టర్ పృథ్వీ అంబార్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమా ప్రామిసింగ్ ఫిల్మ్ మేకర్ సిరాజ్ రచన, దర్శకత్వంలో రూపొందుతోంది. గత నెలలో ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చి సినిమాపై అందరిలో ఆసక్తిని రేకెత్తించింది. కొత్తలవాడి సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచుతూ మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే సినిమా పాత్రల్లోని ఇన్‌టెన్సిటీని తెలియజేసేలా ఓ సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేశారు. మాస్ అండ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో టీజర్ ఆకట్టుకుంటోంది. సినిమాటోగ్రాఫర్ కార్తీక్ అందించిన సూపర్బ్ విజువల్స్, అభినందన్ కశ్యప్ కంపోజ్ చేసిన పవర్‌ఫుల్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నాయి. కథానాయకుడు పృథ్వీ అంబర్ రగ్డ్, ఎనర్జిటిక్ లుక్ ప్రేక్షకులను ఎంతో ప్రభావవంతంగా మెప్పిస్తోంది. 90 సెకన్ల పాటు ఉన్న ఈ టీజర్ సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచింది. రూటెడ్, పవర్‌ఫుల్ కథతో 'కొత్తలవాడి' సినిమాను మన ముందుకు డైరెక్టర్ సిరాజ్ తీసుకురాబోతున్నారనే విషయం అర్థమవుతుంది. కొత్తలవాడి అనేది కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలోని గుండ్లుపేట్ తాలూకులో ఉన్న ఒక గ్రామం పేరు,. అందుకనే ఇక్కడ చిత్రం ఎక్కువ భాగాన్ని చిత్రీకరించారు. సినిమా కథకు సంబంధించిన స్థానికత, దాని మూలాలకు నిజమైన రీతిలో ఉండేలా బృందం స్థానిక యాసను కూడా సంభాషణల్లో ఉపయోగించారు.



పృథ్వీ అంబార్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రంలో గోపాల్ దేశ్‌పాండే, రాజేష్ నటరంగ, అవినాష్, కావ్య శైవ, మన్షి సుధీర్, రఘు రమణ కొప్ప, చేతన్ గంధర్వ ఇతర పాత్రల్లో నటించారు. పా ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న కొత్తలవాడి చిత్రం ద్వారా ఇద్దరు కొత్త సంగీత దర్శకులను మేకర్స్ పరిచయం చేస్తున్నారు. వికాష్ వశిష్ట సినిమాలోని పాటలకు సంగీతాన్ని అందిస్తుంటే, అభినందన్ కశ్యప్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందిస్తున్నారు. రఘు నీనందల్లి సినిమాకు మాటలు రాశారు. రామిశెట్టి పవన్ ఎడిటర్‌గా, దినేష్ అశోక్ పోస్టర్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు. రా కంటెంట్‌తో తెరకెక్కుతోన్న 'కొత్తలవాడి' చిత్రంలో భావోద్వేగాలు ప్రధానంగా ఉంటాయి. అలాగే ప్రేక్షకులకు కావాల్సిన కమర్షియల్ ఎలిమెంట్స్ సినిమా రూపొందుతోంది.

# నేడే 'నిశ్శబ్ద ప్రేమ' విడుదల

పలు సూపర్ హిట్ సినిమాలు, వెబ్ సిరీస్‌లతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరో శ్రీరామ్. ఆయన నటించిన కొత్త సినిమా నిశ్శబ్ద ప్రేమ. ఈ చిత్రంలో ప్రియాంక తిమ్మేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను సెలబ్రైట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత కార్తికేయన్.ఎస్ నిర్మించారు. లవ్ అండ్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు రాజ్ దేవ్ రూపొందించారు. నిశ్శబ్ద ప్రేమ సినిమా ఈ నెల 23న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్, సాంగ్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్, నిర్మాత చింతపల్లి రామారావు నిర్మాత రాజేష్ పుత్ర, డిస్ట్రిబ్యూటర్ సుబ్బారెడ్డి తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ ట్రైలర్ లాంచ్ చేయగా, డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ సాంగ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ, నిశ్శబ్ద ప్రేమ చిత్రంతో మా పరిటాల రాంబాబు డిస్ట్రిబ్యూటర్‌గా మారడం సంతోషంగా ఉంది. తమిళంలో ఈ సినిమా పెద్ద సక్సెస్ సాధించింది. 50 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు చేసింది. లవ్ రొమాంటిక్ థ్రిల్లర్‌గా తెలుగు ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకుంటుందని నమ్ముతున్నా. హీరో శ్రీరామ్ మరో మంచి మూవీతో మన ముందుకు రాబోతున్నారు. నిశ్శబ్ద ప్రేమ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, నిశ్శబ్దప్రేమ చాలా మంచి టైటిల్. శ్రీరామ్ మన తెలుగు హీరో. ఆయన రోజాపూలు సినిమా అప్పట్లో సెన్సేషనల్ హిట్ అయ్యింది. వయలెన్స్ కంటే సైలెన్స్‌శక్తి ఉన్నది. నిశ్శబ్ద ప్రేమ సినిమాలో ఒక మంచి మూవీకి కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలి. అలాగే నిర్మాత కార్తికేయన్ ఫారెన్‌లో జాబ్ చేస్తూ సినిమా మీద ఫ్యాషన్‌తో వచ్చి ఈ సినిమా రూపొందించారు. ఆయన మంచి అభిరుచి గల నిర్మాత అని అర్థమవుతుంది. అటువంటి ఆయన త్వరలో తెలుగులో కూడా సినిమా తీయాలని కోరుకుంటున్నాను.



# 'రానా నాయుడు సీజన్2' పోస్టర్ లాంచ్

హైదరాబాద్‌లో ప్రముఖమైన ప్రసాద్ సినిమాస్ దగ్గర అభిమానులు, ప్రేక్షకులు భారీగా హాజరయ్యారు. అందరిలో ఉత్సాహం ఉరకలేస్తుంది. ఈ ప్రత్యేకమైన వేడుకలకు విలక్షణ నటుడు రానా దగ్గుబాటి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. వెర్సటైల్, డైనమిక్ యాక్టర్ అర్జున్ రాంపాల్ కూడా ఈ వేడుకల్లో భాగమయ్యారు. నెట్‌ఫిక్స్‌లో సూపర్ హిట్ అయిన సిరీస్ రానా నాయుడు సీజన్2 కోసం ఈ ఇద్దరు స్టార్స్ తమదైన స్టైల్‌లో ఎంట్రీ ఇచ్చేసి రానా నాయుడు సీజన్2 భారీ పోస్టర్‌ను విడుదల చేశారు. రానా నాయుడు సీజన్2 కోసం ఫ్యాన్స్ ఉత్సాహాన్ని మరింత పెంచుతూ సరికొత్త ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయటం విశేషం. జూన్13 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న రానానాయుడు సీజన్2పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సీజన్ వన్ కంటే సీజన్2 మరింత వైల్డ్‌గా ఉంటుంది అని పేర్కొన్నారు రానా. ఈ సీజన్ మరింత పెద్దదిగా, వ్యక్తిగతంగా ఉంటుంది. రానానాయుడు సీజన్2 కోసం మరోసారి టీమ్‌ను కలవటం చాలా ఆనందంగా ఉంది. పాత్రలు మరింత లోతుగా ఉంటాయి. అవన్నీ గందరగోళంగా అనిపిస్తాయి. అన్నీ విషయాల్లో హద్దులను మరింతగా పెంచాం. మీరు ఇష్టపడిన విషయాలను మరో లెవల్‌కు తీసుకెళ్లాం. మొదటి సీజన్‌కు అభిమానుల నుంచి గొప్ప స్పందన వచ్చింది. ఇప్పుడు సీజన్2కి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అభిమానుల సమక్షంలో ఎక్స్‌క్లూజివ్‌గా విడుదల చేయటం ఆనందంగా ఉంది. నేను నేను రానా నాయుడుగా నటిస్తే, రవుఫ్ పాత్రలో అర్జున్ రాంపాల్ నటించారు. ఇద్దరం ఢీ అంటే ఢీ అనేలా నటించాం. కానీ హైదరాబాద్‌లో నేను హోస్ట్‌గా వ్యవహరిస్తున్నాన్న అని రానా తెలిపారు. అర్జున్ రాంపాల్ మాట్లాడుతూ, రవుఫ్ పాత్రకు జీవం పోయటం చాలా కష్టమైంది. అయితే కరణ్ అన్షుమన్ పట్టుదల, అంకితభావంతో అది సాధ్యమైంది. ఆయన పాత్రల్లో అనేక వేరియేషన్స్ చూపిస్తూ చక్కగా రాశారు. దీని వల్ల నా పాత్రను నేను చేయటం చాలా సులభమైంది. చాలా ఎంజాయ్ చేశాను. ఎలాంటి భయం లేని రానా నాయుడుకి ఈ సీజన్‌లో చాలా కష్టాలుంటాయి. పాత్ర పరంగా నేను చాలా కఠినంగా నటించినప్పటికీ షూటింగ్ సమ యంలో నేను రానాతో చక్కగా కలిసిపోయాను. తను చాలా మంచి కోస్టార్. తనతో వర్క్ చేయటం ఎంతో సంతోషాన్నిచ్చిం ది. ఇక వెంకటేష్ కూడా అలాంటి సరదా వ్యక్తే. సూపర్ టాలెంటెడ్ టీమ్‌తో కలిసి పనిచేశాను. నెట్‌ఫ్లిక్స్‌లో నేను చేసిన మొదటి సిరీస్ కావటంతో చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. ఈ సీజన్ గొప్పగా రావటా నికి మేకర్స్ ఎంతగానో ఇన్‌వాల్వ్ అయ్యారు. మంచి ఔట్‌పుట్ రావటం కోసం దోహదపడ్డారు. కరణ్, సుపర్ణ్, అభయ్.. ఇలా ముగ్గురు దర్శకులతో ఒకేసారి పని చేయటం నాకు కూడా మొదటిసారే. ముగ్గురు వేర్వేరు వ్యక్తులైనప్పటికీ వారి ఆలోచనలు, మేకింగ్ సరిగ్గా ఒకటే అన్నట్లున్నాయి. ఇప్పుడు రానా నాయుడు సీజన్2 ఫస్ట్ లుక్‌తో అభిమానులు సంతోషపడుంటారు. జూన్13కి ఎంతో సమయం లేదు. నెట్‌ఫ్లిక్స్‌ను ట్యూన్ చేసుకోండి అన్నారు. రానా దగ్గుబాటి, వెంకటేష్ దగ్గుబాటి, అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి కర్బందా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినో మోరియా వంటి తారాగణంతో, రానా నాయుడు సీజన్ 2 ప్రేక్షకులు కోరుకునేడ్రామా, సంఘర్షణ, భావోద్వేగాలతో తుఫాను సందడిని సృష్టించటానికి సిద్ధంగా ఉంది. సుందర్ ఆరోన్ మరియు లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించిన ఈ సిరీస్‌ను కరణ్ అన్షుమాన్ క్రియేట్ చేయగా, కరణ్ అన్షుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ, మరియు అభయ్ చోప్రా దర్శకత్వం వహించారు.



23-5pg10.qxd OK:23-5pg10.qxd 1/1/02 6:05 AM Page 1





# చరిత్ర సృష్టించిన యుఎఇ

## బంగ్లాపై టి20 సిరీస్ విజయం

**న్యూఢిల్లీ:** చారిత్రక ఘట్టానికి షార్జా క్రికెట్ స్టేడియం వేదికైంది. పటిష్టమైన బంగ్లాదేశ్ జట్టును మట్టికరిపించి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) క్రికెట్ జట్టు తమ మొట్టమొదటి టీ20 అంతర్జాతీయ సిరీస్‌ను కైవసం చేసుకుంది. 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో గెలుచుకుని, యూఏఈ క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ చారిత్రక విజయం యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆబ్బురపరిచింది. షార్జాలో జరిగిన సిరీస్ నిర్ణయాత్మక మూడో టీ20 మ్యాచ్‌లో యూఏఈ అద్భుతమైన ప్రదర్శనతో బంగ్లాదేశ్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఈ విజయంతో టెస్టు హోదా కలిగిన జట్టుపై ద్వైపాక్షిక టీ20 సిరీస్ గెలిచిన తొలి అసోసియేట్ జట్టుగా యూఏఈ రికార్డు సృష్టించింది. షార్జాలో జరిగిన ఆఖరి మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూఏఈ, బంగ్లాదేశ్‌ను కట్టడి చేసింది. యువ ఎడమచేతి వాటం స్పిన్నర్ హైదర్ అలీ (3/7) అద్భుత బౌలింగ్‌తో బంగ్లా టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. తంజిద్ హాసన్ (40), జాకర్ అలీ (41) రాణించినప్పటికీ, బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 162 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక లక్ష్య ఛేదనలో యూఏఈ ఆత్మవిశ్వాసంతో ఆడింది. కెప్టెన్ ముహమ్మద్ వసీమ్ (ప్లేయర్ ఆఫ్ ది సిరీస్-145 పరుగులు) త్వరగానే ఔటైనా, యువ ఆటగాడు అలీషన్ షరాఫు (68 పరుగులు, 47 బంతుల్లో; 5 ఫోర్లు, 3 సిక్సర్లు) అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. అతనికి ఆసిఫ్ ఖాన్ (41 పరుగులు) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరూ కలిసి అజేయంగా 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో యూఏఈ 19.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. అలీషన్ షరాఫుకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కాగా ఈ సిరీస్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. తొలి టీ20లో బంగ్లాదేశ్ 27 పరుగుల తేడాతో గెలుపొంది సిరీస్‌లో బోణీ కొట్టింది. అయితే, రెండో టీ20లో యూఏఈ సంచలన ప్రదర్శన చేసింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 206 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఇది టీ20ల్లో యూఏఈకి అత్యధిక పరుగుల ఛేదన కావడం విశేషం. దీంతో సిరీస్ 1-1తో సమం అయింది.




# జోకోవిచ్ తొలి విజయం

**న్యూఢిల్లీ:** ఎటిపి 250 జెనీవా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో సెర్బియా ప్లేయర్ నోవాక్ జోకోవిచ్ తొలి విజయాన్ని సాధించాడు. ఎటిపి ర్యాంకిగ్స్‌లో 6వ స్థానంలో ఉన్న జోకోవిచ్ ప్రపంచ 134 ర్యాంకర్ పుక్సోవిక్స్‌పై ఆధిపత్య విజయంలో ఒక్క బ్రేక్ పాయింట్ కూడా ఎదుర్కోలేదు. గురువారంతో 38 ఏళ్లు నిండిన జనోకోవిచ్ 24 సార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ నిలిచాడు. జెనీవాలోని క్లే కోర్ట్ సీజన్‌లో గురువారం జరిగిన టోర్నమెంట్‌లో రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో జోకోవిచ్ హంగేరీ ఆటగాడు మార్టన్ పుక్సోవిక్స్‌ను ఖంగుతినిపించాడు. పుక్సోవిక్స్‌పై 6-2, 6-3 తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు.

ఇక గత నెలలో జరిగిన మాడ్రిడ్ మాస్టర్స్‌లో తన తొలి మ్యాచ్‌లో ఇటాలియన్ అర్నాల్డి జోకోవిచ్‌ను బయటకు పంపాడు. మోంటేకార్లోలో జరిగిన తన తొలి మ్యాచ్‌లో అలెజాండ్రో టాబిలో చేతిలో సెర్బియన్ ఓటమి చెందాడు. కాగా అమెరికన్ టాప్ సీడ్ టేలర్ ఫ్రిట్జ్ కూడా చివరి ఎనిమిది స్థానాన్ని బుక్ చేసుకున్నాడు. ఫ్రెంచ్ ఆటగాడు క్వెంటిన్ హాలీస్‌ను 6-4, 7-6 (7/5) తేడాతో ఓడించాడు.

### మలేసియా మాస్టర్స్‌లో..

# క్వార్టర్ ఫైనల్స్‌కు శ్రీకాంత్

## ఆయుష్, కరుణాకరన్ నిష్క్రమణ

## మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా-ధ్రువ్ విజయం



**న్యూఢిల్లీ:** మలేషియా మాస్టర్స్- 2025 టోర్నీలో భారత్ ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ దూసుకుపోతున్నాడు. ఈ టోర్నమెంట్‌లో శ్రీకాంత్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు. అయితే ఇదే సమయంలో మరో భారత్ ప్లేయర్లు ఆయుష్ శెట్టి, సతీష్ కరుణాకరన్ టోర్నీ నుండి నిష్క్రమించారు. కౌలాలంపూర్‌లో గురువారం జరిగిన తన రెండో రౌండ్ మ్యాచ్‌లో ఐర్లాండ్‌కు చెందిన నాట్‌న్గుయెన్‌ను భారత్ సీజన్డ్ షట్లర్ ఓడించాడు. ప్రపంచ 33వ ర్యాంక్‌తో 59 నిముషాల పోరాటంలో శ్రీకాంత్ 23-21, 21-17 తేడాతో విజయం సాధించాడు. చాలా కాలంగా ఫామ్‌లో వెనుకబడి ఉండటం వల్ల ప్రస్తుతం ప్రపంచ ర్యాంక్‌లో 65వ స్థానంలో ఉన్న శ్రీకాంత్, చివరి ఎనిమిదవ దశలో ఫ్రాన్స్‌కు చెందిన తోమా జూనియర్ పోపోవ్‌తో తలపడనున్నాడు. కాగా పోపోవ్ మరో భారత్ ఆటగాడు ఆయుష్ శెట్టిని 21-13, 21-17 తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. అలాగే భారత్‌కు చెందిన మరో ప్లేయర్ సతీస్ కరుణాకరన్ కూడా డబుల్స్ భాగస్వామి క్రిస్టో పోపోవ్ చేతిలో 14-21, 16-21 తేడాతో ఓడి టోర్నమెంట్ నుండి నిష్క్రమించాడు.

ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల ద్వయం 21-17, 18-21, 21-15 తేడాతో ఫ్రాన్స్‌కు చెందిన లియా పలెర్మో-జూలియన్ మైయోపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. తదపరి ఈ భరత్ ద్వయం చైనా జంట జియాంగ్ జెన్ బ్యాంగ్-వీయా జిన్‌తో తలపడనున్నారు.

# ఈ స్టార్స్‌కు ఇదే లాస్ట్ ఐపిఎల్

## ఈ సీజన్ తర్వాత రిటైర్మెంట్



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ( ఐపీఎల్)-2025, సీజను 18 జూన్ 3న ముగుస్తుంది. ఇలాంటి పరిస్థితిలో చాలా మంది స్టార్ ఆటగాళ్ళు టోర్నమెంట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉందని ఊహాగానాలు వస్తున్నాయి. ఈ సంవత్సరం ఐపీఎల్ లీగ్ నుంచి ఏడుగురు క్రికెటర్లు రిటైర్ కావొచ్చని తెలుస్తోంది. ఈ ఏడుగురు క్రికెటర్ల ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. దీంతో వచ్చే సీజన్‌కు ముందు ఫ్యాన్స్‌కు బిగ్ షాక్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఈ సీజన్ ఎంఎస్ ధోనికి భారీ పరాజయమే మిగిలింది. ధోని బ్యాటింగ్‌లో బాగా రాణించలేకపోయాడు. అలాగే, కెప్టెన్సీలో ప్రత్యేకంగా ఏమీ చూపించలేకపోయాడు. ధోని జట్టు ఐపీఎల్ 2025 నుంచి నిష్క్రమించింది. ఇటువంటి పరిస్థితిలో, ఈ సీజన్ ఎంఎస్ ధోనికి చివరి సీజన్ అని, అతను రిటైర్ కావచ్చునని చెబుతున్నారు. అలాగే ఈ సీజన్ కర్ణ్ శర్మకు చాలా చెడ్డది. బౌలింగ్‌లో అతను పెద్దగా మ్యాజిక్ చూపించలేకపోయాడు. కర్ణ్ వయసు 37 సంవత్సరాలు. దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, ఈ సంవత్సరం తర్వాత రిటైర్మెంట్ ప్రకటించే ఛాన్స్ ఉంది. అలాగే డు ప్లెసిస్ ఈ ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్నాడు. అయితే ఢిల్లీకి ఈ ఆటగాడు పూర్తిగా పరాజయం పాలయ్యాడు. డు ప్లెసిస్ అనేక ఐపీఎల్ జట్ల తరపున ఆడాడు. కానీ ఈ సంవత్సరం అతనికి ఏమాత్రం కలసిరాలేదు. ఇక ఐపీఎల్ 2025 సీజన్ ఇషాంత్ శర్మకు అంత ప్రత్యేకమైనది కాదు. అతనికి అవకాశం వచ్చిన మ్యాచ్‌లలో దారుణంగా విఫలమయ్యాడు. ఇషాంత్‌ను టీం ఇండియా నుంచి కూడా తొలగించారు. ఇటువంటి పరిస్థితిలో, అతను ఇప్పుడు పదవీ విరమణ చేయవచ్చు అని తెలుస్తోంది. మోయిన్ అలీ మోయిన్ అలీ కేకేఆర్ తరపున ఆడాడు. కానీ, అతను విఫలమయ్యాడు. అలీ ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. ఆడిన మ్యాచ్‌ల్లో ఈ ఇంగ్లాండ్ స్పిన్నర్ అద్భుతాలు చేస్తాడని భావించారు, కానీ అది జరగలేదు. ఇది అలీకి చివరి సీజన్ కావొచ్చని అంతా భావిస్తున్నారు. ఆర్ అశ్విన్ పదవీ విరమణ చేసిన సంగతి తెలిసిందే. అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ సంవత్సరం అశ్విన్ చెన్నై జట్టులో చోటు దక్కించుకున్నాడు. కానీ, అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఎక్కువ మ్యాచ్‌లు ఆడే అవకాశం కూడా రాలేదు. ఇటువంటి పరిస్థితిలో, అశ్విన్ ఇప్పుడు ఐపీఎల్ నుంచి రిటైర్ కావొచ్చు. అజింక్య రహానే కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. రహానే కెప్టెన్సీ, బ్యాటింగ్‌లో బాగా రాణించాడు. కానీ అతని జట్టు ఎలిమినేట్ అయింది. కోల్‌కతా నైట్ రైడర్స్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇటువంటి పరిస్థితిలో, రహానే టీం ఇండియాకు తిరిగి రావడం కష్టమే. కానీ, అతను ఐపీఎల్ నుంచి కూడా నిష్క్రమించవచ్చని కూడా చెబుతున్నారు.

# ఇంగ్లండ్ టూర్‌కు భారత్ జట్టు కన్ఫర్మ్

## కెప్టెన్‌గా ఆయుష్, డిప్యూటీగా అభిజ్ఞాన్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే అండర్-19 భారత్ జట్టు ఖరారైంది. జూన్ 24 నుండి జూలై 23 వరకూ సుదీర్ఘ కాలం పాటు భారత్ జట్టు ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి 16 మందితో కూడిన జట్టును భారత్ క్రికెట్ నియంత్రణ మండలికి చెందిన జూనియర్ సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. 5 వన్డేలు, 2 మల్టీ డే మ్యాచ్‌లు ఆడేందుకు సెలక్టర్లు 16 మందితో కూడిన జట్టును ఎంపిక చేశారు. ఇందులో భాగంగా తొలుత 50 ఓవర్ల ఫార్మాట్లో వార్మప్ మ్యాచ్ జరగనుంది. అనంతరం ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. తదుపరి ఇరు జట్ల మధ్య రెండు మల్టీ డే మ్యాచ్‌లు జరుగుతాయి.

కాగా ఇంగ్లండ్‌లో పర్యటించే భారత్ జట్టుకు ముంబై ఆటగాడు, చెన్నై సూపర్ కింగ్స్ యువ సంచలనం ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అతడికి డిప్యూటీగా అభిజ్ఞాన్ కుందును సెలక్ట్ చేశారు. అలాగే ప్రస్తుత ఐపీఎల్‌లో దుమ్ము రేపిన రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీకి ఈ జట్టులో చోటు దక్కింది. భారత్ జట్టులో ఆయుష్ మాత్రే (కెప్టెన్), అభిజ్ఞాన్ కుందు (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), హర్వన్ష్ సింగ్ (వికెట్ కీపర్), విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, వైభవ్ సూర్యవంశీ, ఆర్ఎస్ అంబరీష్, కనిష్క్ చౌహాన్, జలాన్ పటేల్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మొహ్మద్ ఇనాన్, ఆదిత్య రానా, అన్మోల్‌జిత్ సింగ్, స్టాండ్ బై ప్లేయర్లుగా నమన్ పుష్కక్, దీపేశ్, వేదాంత్ త్రివేది, విక్సల్ తివారి, అలంకృత్ రాపోలే (వికెట్ కీపర్) ఉన్నారు.



# జానీ ఐవ్ 'ఐఒ'ను ఓపెన్ ఎఐ కొనుగోలు!

**వాషింగ్టన్, మే 22:** చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్ఏఐ (ఓపెన్ ఎఐ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) హార్డ్‌వేర్‌లను రూపొందించేందుకు సిద్ధమవుతోంది. అందులో భాగంగానే ఆపిల్ సంస్థ మాజీ డిజైనర్ జానీ ఐవ్ స్థాపించిన ఏఐ డివైజ్ స్టార్టప్ ఐఒను కొనుగోలు చేసింది. దీనికోసం 6.5 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. ఈ కొనుగోలు ద్వారా చాట్‌జీ పీటీ సాంకేతికతను ఉపయోగించి వినూత్న హార్డ్‌వేర్ ఉత్పత్తులను రూపొందించనుంది. ఐఫోన్, ఐప్యాడ్, మ్యాక్‌బుక్ వంటి ఆపిల్ ఉత్పత్తుల డిజైన్‌లో జానీ ఐవ్ కీలకపాత్ర పోషించారు. ఆయన స్థాపించిన స్టార్టప్‌యే ఐఒ. ఇది ఏఐ ఆధారిత హార్డ్‌వేర్ ఉత్పత్తుల అభివృద్ధిపై పనిచేస్తోంది. ఈసంస్థ కొనుగోలుతో ఓపెన్ ఏఐ హార్డ్‌వేర్ రంగంలో బలమైన పోటీదారుగా నిలవనుంది. అయితే ఎలాంటి హార్డ్‌వేర్‌ను రూపొందించబోతున్నారనే విషయంపై కంపెనీ స్పష్టత ఇవ్వలేదు. తాజా కొనుగోలుపై ఓపెన్ఏఐ సీఈఓ శామ్‌ఆల్ట్‌మన్ స్పందించారు. ఇప్పటివరకు కంపెనీ చేసిన అతిపెద్ద చర్యగా అభివర్ణించారు. దీంతో ఓపెన్ఏఐ విలువ లక్ష కోట్ల డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఐఒ విభాగానికి ఓపెన్ఏఐ ఎగ్జిక్యూటివ్ పీటర్ వెలిండర్ నాయకత్వం వహించనున్నారు. ఈ కొనుగోలు కోసం ఓపెన్ ఏఐ 5 బిలియన్ డాలర్లను ఈక్విటీ రూపంలో చెల్లిస్తోంది. గతంలో ఐఒలో ఓపెన్ఏఐ 23 శాతం వాటా కలిగిఉండగా, తాజా నిర్ణయంతో కంపెనీ పూర్తి యాజమాన్యాన్ని సొంతం చేసుకుంది.



# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. వరుస నష్టాల తర్వాత బుధవారం లాభాలు చవిచూసినసూచీలు.. గురువారం మరోసారి నష్టాల బాట పట్టాయి. రిలయన్స్, ఐటీసీ, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1100 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,500 పాయింట్ల దిగువకు చేరింది. ట్రేడింగ్ చివర్లో కొన్ని రంగాల్లో కొనుగోళ్ల మద్దతు సూచీలను కొంత మేర కోలుకున్నట్టు చేసింది. అయితే ఇండస్‌ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్ మాత్రమే పాజిటివ్ ముగిసిన షేర్లుగా నిలిచాయి. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు కోలుకోవడం ఊరటనిచ్చే అంశం. దిగుమతి ఆధారిత కంపెనీలపై ఇది ప్రతికూల ప్రభావం చూపవచ్చని నిపుణులు భావిస్తున్నారు. సెన్సెక్స్ ఉదయం 81,323.05 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లో కదలాడిన సూచి ఇంట్రాడేలో 80,489.92 వద్ద కనిష్ఠాన్ని తాకింది.



చివరికి 644.64 పాయింట్ల నష్టంతో 80,951.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 203.75 పాయింట్ల నష్టంతో 24,609.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 42 పైసలు క్షీణించి 86.01గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63.99 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3305 డాలర్ల వద్ద కొనసాగింది. కానీ, మూలధన మద్దతు ఉన్న రంగాల్లో నెమ్మదిగా రికవరీ ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, ఐటీ రంగాలు కీలకం.

# త్వరలోనే ఎన్ఎస్ఇ ఐపిఒ!

**ముంబై, మే 22:** ఇన్వెస్టర్లు చాలా కాలంగా ఎదురుచూస్తున్న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ ఐపిఒ) పబ్లిక్ ఇష్యూకి మార్గం సుగమం కానున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ నియంత్రణ సంస్థ నుంచి త్వరలోనే గ్రీన్ సిగ్నల్ పొందే అవకాశం ఉందని సెబి ఛైర్మన్ తుహిన్ కాంత పాండే స్వయంగా తెలిపారు. ఎన్ఎస్ఈ ఐపీఓకు సంబంధించిన అన్ని పెండింగ్ సమస్యలు త్వరలోనే తొలగనున్నాయన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సెబి చీఫ్ ఎన్ఎస్ఈ ఐపీఓ గురించి ప్రస్తావించారు. త్వరలోనే అన్ని అవాంతరాలు దాటుకొని ఎన్ఎస్ఈ ఐపీఓకు వస్తుందని తెలిపారు. అయితే ఎప్పటిలోగా ఈ సమస్యలు పరిష్కారమవుతాయనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. రెగ్యులేటరీ ఆందోళన నేపథ్యంలో ఎన్ఎస్ఈ ఐపీఓ ప్రతిపాదన గత ఎనిమిదేళ్లకు పైగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి వద్దనే పెండింగ్‌లో ఉంది. సిబ్బందికి ఇచ్చే పరిహారం, క్లియరింగ్ కార్పొరేషన్‌లో యాజమాన్యం, టెక్నాలజీ వంటి అనేక అంశాలపై సెబి పలు ప్రశ్నలు సంధించింది. దీని కారణంగా ఐపీఓ రాక ఆలస్యం అవుతూనే వస్తోంది. అయితే తాజాగా ఎన్ఎస్ఈ తన లిస్టింగ్ ప్రక్రియను పునఃప్రారంభించింది. సెబి వద్ద నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసి) కోసం దరఖాస్తు చేసింది. ఎన్ఎస్ఈ 2016 నుంచి ఐపీఓకు రావాలని చూస్తోంది. రెగ్యులేటరీ ఆందోళనల కారణంగా ఈ ప్రక్రియ ఆలస్యం అవుతూ వస్తోంది. 2019లో ఒకసారి, 2020లో రెండు సార్లు, 2024 ఆగస్టులో కూడా ఐపీఓ కోసం అభ్యర్థనలు చేసింది. ఇలా ఐపీఓ ప్రతిపాదన సెబి వద్ద ఎనిమిది సంవత్సరాలకు పైగా నిలిచిపోయింది. ఇదిలా ఉండగా, 2024 బుర్గండీ ప్రైవేట్ హురూన్ ఇండియా 500 జాబితా ప్రకారం, ఎన్ఎస్ఈ విలువ సుమారు రూ.4.7 లక్షల కోట్లుగా ఉంది. దీంతో భారత్‌లోనే 10వ అత్యంత విలువైన ప్రైవేటు కంపెనీగా నిలిచింది. ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీలు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలు తరచుగా కాంట్రాక్ట్‌ల గడువును మార్చుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఎన్ఎస్ఈ ప్రస్తుతం ఉన్న గురువారంగా ఉన్న కాంట్రాక్ట్ ఎక్స్‌పైరీని




మంగళవారానికి మార్చాలని సెబీని కోరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ కాంట్రాక్ట్ ఎక్స్‌పైరీలపై ఈ నెలలోపు సెబి మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ వార్తల నేపథ్యంలో గురువారం మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ షేర్లు 3 శాతం మేర నష్టపోయాయి.

# తయారీ రంగంలో భారత్ ముందడుగు

**న్యూఢిల్లీ, మే 22:** తయారీ రంగంలో భారత్ ఎంతో పురోగతి సాధించిందని, అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు ఎంతో ఆకర్షణీయంగా మార్చిందని ఎస్అండ్‌పి గ్లోబల్ పేర్కొంది. అంతర్జాతీయ వాణిజ్యంలో ప్రస్తుతం జరుగుతున్న మార్పులు దీర్ఘకాలంలో భారత్‌కు ప్రయోజనం కలిగిస్తాయని అభిప్రాయపడింది. అభివృద్ధి చెందుతున్న పరిణామాలు, వాణిజ్య సవాళ్లకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థలు మారుతున్నందున ఈ అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకుని తన తయారీ వృద్ధిని వేగవంతం చేసుకోగలదని, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థతో మరింత బలంగా అనుసంధానం కాగలదని ఈ నివేదిక అంచనా వేసింది. స్థానికంగానే విడిభాగాల సమీకరణ, తుది మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా ఉండడం, ప్రాంతీయ అనుసంధానత పెంచుకోవడం ద్వారా భారత్ తయారీ రంగం మరిన్ని అదనపు పెట్టుబడులను ఆకర్షించొచ్చని సూచించింది. భారత్ అత్యాధునిక టెక్నాలజీ సామర్థ్యాలు, తయారీ పోటీతత్వాన్ని పెంచుకోవడం ద్వారా తయారీలో అదనపు ఉపాధి అవకాశాలను కల్పించొచ్చని పేర్కొంది. సరఫరా వ్యవస్థ వైవిధ్యంలో భాగంగా మధ్యకాలం నుంచి దీర్ఘ కాలంలో భారత్‌కు ప్రయోజనం లభిస్తుందని వివరించింది. 2024-25లో భారత జిడిపి వృద్ధి నిదానించినప్పటికీ ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉన్నట్లు గుర్తు చేసింది. భారత వృద్ధిలో ఎగుమతులపై ఆధారపడడం మోస్తరుగానే ఉన్నట్లు తెలిపింది. ఈ సానుకూలత వల్లే అంతర్జాతీయ వాణిజ్యం, టారిఫ్ విధానాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న మార్పుల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండబోదని పేర్కొంది. భారత స్థూల జిడిపిలో తయారీ విలువ 17.2 శాతంగా ఉన్నట్లు తెలిపింది. ఇటీవలి తయారీ పిఎంఐ గణాంకాలు పటిష్టంగా ఉండడాన్ని ప్రస్తావించింది.



## వాణిజ్యం

# చమురుకు పెరిగిన డిమాండ్

**న్యూఢిల్లీ, మే 22:** దేశీయంగా చమురు వినియోగం వచ్చే దశాబ్ద కాలం పాటు గణనీయంగా పెరగనుంది. వార్షికంగా 4శాతం చొప్పున వృద్ధి చెందనుంది. ఎస్అండ్‌పి గ్లోబల్‌లో కమోడిటీ ఇన్‌సైట్స్ ఈ మేరకు అంచనాలు వెలువరించింది. దీని ప్రకారం 2025లో ఇప్పటి వరకు ఆయిల్ వినియోగం రోజుకు 4.8మిలియన్ బ్యారెల్లుగా ఉంది. గతేడాది ఇదే వ్యవధితో పోలిస్తే 4.3శాతం పెరిగింది. చమురు ఎగుమతి దేశాల నుంచి సరఫరా పెరగడం, అంతర్జాతీయంగా డిమాండ్ కాస్త మందగించడం వంటి అంశాల కారణంగా ఈ యేడాది చమురు రేట్లు కొంత నెమ్మదించినట్లు సంస్థ హెచ్ ఆఫ్ ఇండియా కంటెంట్ (క్రాస్ కమోడిటీస్) పులకిత్




అగర్వాల్ తెలిపారు. మెరుగైన ఆర్థిక వృద్ధి వంటి సానుకూలాంశాలతో భారత్‌లో ఆయిల్‌కు డిమాండ్ పెరుగుతోందన్నారు. అంతర్జాతీయంగా భారత్‌కి మరింత ప్రాధాన్యం లభిస్తోందని వివరించారు. రష్యా నుంచి వరుసగా నాలుగో యేడాది కూడా నిరాటంకంగా సరఫరా కొనసాగుతున్న నేపథ్యంలో ముడి చమురు కొనుగోళ్లకు మనకు మరిన్ని వనరులు అందుబాటులో ఉంటున్నాయని పేర్కొన్నారు. పర్యావరణహిత ఇంధనాల వ్యయాలు ఎంత తక్కువగా ఉంటే అంత వేగంగా వాటి వైపు మళ్లడం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరి జోహార్ చెప్పారు. ఈ విషయంలో వివిధ టెక్నాలజీలను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వ విధానాలు, నియంత్రణ సంస్థల నిబంధనలు, కార్పొరేట్ల చొరవ మొదలైన అంశాలన్నీ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అయితే హరిత ఇంధనాల వైపు మళ్లినంత మాత్రాన పాత ఇంధనాల వినియోగం పూర్తిగా నిలిచిపోతుందనడానికి లేదని తెలిపారు. బొగ్గు నుంచి చమురుకు మారినప్పటికీ ప్రపంచంలో బొగ్గు వినియోగం ఆగిపోలేదన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.